ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 70 పేజీలు: 12 వెల: 6.50

అమెరికాపై చైనా 125% సుంకాలు

అన్నాడిఎంకెతో బిజెపి పొత్తు

9లో



శుక్రవారం ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణంలో భక్తులకు మాంగల్యం చూపుతున్న పురోహితుడు

## వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

### పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు దంపతులు



పట్టు వస్త్రాలు తీసుకు వెళుతున్న సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు


**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కల్యాణ వైభోగమే..శ్రీ సీతారాముల కల్యాణ వైభోగమే అన్నట్లు ఒం టి మిట్టలో కోదండరాముని కల్యాణం

>>2

## అందరికి అందుబాటులోకి 'కృత్రిమ మేధ'

### ప్రతి ఇంటిలో ఎఐ ప్రొఫెషనల్ ఉండాలి

### ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రోత్సాహం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్11 ప్రభాతవార్తప్రతినిధి:** పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలో సాంకేతికతకు ప్రజాభ్యున్నతిని కాంక్షించే ప్రాధాన్యతను ఇస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సామాజిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నింటిని గమనించాల్సిన అవసరం ఉందని ఇందుకు అనుగుణంగా సాంకేతికంశాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను వినియోగించుకోవాలన్నారు.దీనిని అతి కీలకంశంగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(కృతిమ మేధో) ప్రొఫెషనల్ ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని ప్రతి కుంటుంబంలోనూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను విరివిగా ఉపయోగించుకునేలా ఏఐని రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయన నేడు ఉండవల్లి కార్యాలయంలో మహాత్మాజ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. రాష్ట్రంలో సామాన్యులు సైతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నది తమ ప్రభుత్వ ఆశయమన్నారు.ముఖ్యంగా జ్యోతిరావు పూలే ఆశయాలకనుగుణంగా పేద వర్గాలకు విద్యను,ఉన్నత విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విదేశాల్లో చదువుకునే వారికి రూ.15 లక్షలు సాయం చేస్తున్నామని అన్నారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసే వారికి అండగా ఉన్నామని తెలిపారు. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, బ్యాచ్‌కు 500 చొప్పున కోచింగ్ ఇస్తామని వెల్లడించారు. ఆదరణ3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తామని పేర్కొన్నారు. బీసీలకు అండగా ఉంటామన్నారు. వారి సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతామన్నారు.నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.ఉన్నత విద్యసాంకేతిక రంగాల్లో బీసీలకు అండగా ఉంటామన్నారు. ఒకప్పుడు ఐటీని మనం సొంతం చేసుకున్నామని, ఇప్పుడు ఏఐని పెద్ద ఎత్తున ఉపయోగించుకుంటే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చున్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరిరోజు అని హెచ్చరించారు. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటానని, వైఎస్సార్సీపీ హయాంలో రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వంలో టెక్నాలజీని ఉపయోగించుకోవడం వల్ల పనితీరు మెరుగవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని, సత్ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయి, ఎక్కడైనా లోపాలున్నాయా.ఉంటే ఎందు కున్నాయి, దానికి పరిష్కార మార్గాలేమిటి అనేవి

>>2

## నేడే ఇంటర్ ఫలితాలు

### వాట్సాప్‌లోనూ లభ్యం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల12వ తేదీన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల కానున్నాయి. శనివారం ఉదయం 11గంటలకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు వెల్లడిస్తామని మంత్రి నారా లోకేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఇంటర్మీయట్ పరీక్షలు అయిన తరువాత నుంచి వీలైనంత వేగంగా ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేశారు. ఏప్రిల్ 6నాటికే మూల్యాంకనం పూర్తైనట్లు తెలుస్తోంది. ఆ తర్వాత కంప్యూట రీకరణ వర్క్ పూర్తిచేశారు. దీనికి ఐదారు రోజులు సమయం పట్టింది. ఈ సారి

>>2

### చంద్రబాబు నివాసంపై దాడికేసులో

## సిఐడి విచారణకు జోగి రమేష్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేశ్ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నివాసంపై దాడి కేసులో సిఐడి విచారణకు హాజరయ్యారు. ఆయనతో సహా ఐదుగురు నిందితులు కూడా హాజరయ్యారు. శుక్రవారం ఉదయం విజయవాడ రీజనల్ సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ప్రస్తుతం అధికారులు వారిని విచారిస్తున్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయిన రమేష్ భారీ కాన్వాయ్‌తో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంపైకి దూసుకుని వెళ్లడం,తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ కేసు దర్యాప్తును సీఐడీకి అప్పగించింది. విజయవాడలోని తమ కార్యాలయంలో హాజరు కావాలని రమేశ్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా అప్పటి ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు ఇంటికి

>>2

## వారం పాటు వర్షం

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు మండుతున్న నేపథ్యంలో వాతావరణశాఖ రాగల రోజుల్లో వాతావరణం చల్లబడే అవకాశాలున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాజస్థాన్-కోస్తాంధ్ర మధ్య ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. హిమాలయ ప్రాంతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు మరో ద్రోణి విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో రాగల వారం రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వాతావరణ హెచ్చరికలకు తగినట్లుగానే కృష్ణా,ఎన్టీఆర్, గుంటూరు, ఉమ్మడి గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా సాయంత్రం సమయంలో సాధారణ వర్షాలు కురుస్తున్నాయి.శుక్రవారం కుడా అనేక జిల్లల్లో వాతావరణ పరిస్థితులు చల్లబడ్డాయి.

## ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

### రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు

### మంగళగిరిలో 'మన ఇల్లు-మన లోకేష్'లో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చులేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లుమన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగోరోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేదకుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ 2019లో నేను తీసుకున్న నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. 2019లో మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా. నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. ఆ విధంగానే చేశా అన్నారు.ఈ నెల



మంగళగిరిలో ఇంటిపట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్

13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటుచేస్తాం.

**రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్:** తాడేపల్లిలో హెల్త్ క్లినిక్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆరోగ్యంగా ఉండాలంటే అందరం నడవాలి. గంట సేపు వ్యాయామం చేయాలి. నడవాలంటే పార్క్ లు కావాలని ఆనాడు అడిగారు. కొన్ని వార్డుల్లో పార్క్ లు నిర్మిస్తున్నాం. ఇటీవల మంగళగిరిలో ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మరో 6 పార్క్ లు సిద్ధమవుతున్నాయి. 31 కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఆనాడు కోరారు. అందులో 17 భవనాలకు భూములను కూడా గుర్తించాం. రెండుభవనాల పనులు కూడా పూర్తికాబోతున్నాయి. వాటిని త్వరలోనే ప్రారంభించబోతున్నాం.

>>2



శుక్రవారం వారణాసి పర్యటనలో ప్రధాని మోడీకి జ్ఞాపికను బహూకరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్

## సొంతకుటుంబాల వృద్ధి కోసమే అధికారం

2లో

### విపక్షాలపై వారణాసిలో ప్రధాని మోడీ ధ్వజం

## విజయవాడ మెట్రో రైలుకు భూసేకరణ

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకు భూసేకరణ పనిలో అధికారులు సమయాత్తమయ్యారు.ప్రాజెక్టు రూపకల్పనకు గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అవసరమైన భూసేకరణకు సర్వే ప్రారంభించారు.ఇందుకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారుల చర్యలు చేపట్టారు. గన్నవరం కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారుతలో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ, రంగారావు పర్యటించారు. బస్టాండ్ హెచ్‌సీ ఎస్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో నిర్మించనున్న మెట్రో స్టేషన్‌లకు

>>2

## పిపిపి విధానంలో వైద్య కళాశాలల నిర్మాణానికి కమిటీ

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం చేపట్టాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.ఈ క్రమంలో వైద్యకళాశాల నిర్మాణానికి ముందుకు వచ్చేవారితో రాయితీ ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. పీపీపీ విధానంలో ఆస్పత్రుల నిర్మాణంపై కేపీఎంజీ కన్సల్టెన్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై కమిటీ అధ్యయనం చేయనుంది. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాలు చేస్తూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో ఏపీఎంఎస్ఐడీసీ, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు, వైద్యవిద్యా డైరెక్టర్ ఉంటారు.

## బిసి సంక్షేమానికి రూ.48వేల కోట్లు

### ఆదరణ-3కు వేయి కోట్లు, త్వరలో బిసి రక్షణ కమిటీ: సిఎం చంద్రబాబు

**ఆగిరిపల్లి, ఏప్రిల్11,ప్రభాతవార్త :** దేశంలో వెనుకబడిన వర్గాలకు సంక్షేమం,విద్యా,ఉపాధి అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వమే గత నాలుగు దశాబ్దాలుగా రికార్డు స్థాయిలో సేవలు అందించిందని ఏటా 48వేల కోట్లతో బీసిలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. నూజివీడు డివిజన్ ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామంలో శుక్రవారం ప్రజావేదిక నుండి ఆయన మాట్లాడారు. సుపరిపాలనకు నాంది పలుకుతూ అన్నీ వర్గాలకు న్యాయం చేస్తున్నామన్నారు.జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభలో ముఖ్యమంత్రి స్ఫూర్తిదాయక నేతలను గుర్తిచేసుకున్నారు.రాబోయే ఆదరణ-3కు వేయి కోట్లు మంజూరుచేయడం జరిగిందన్నారు. చేనేత రంగానికి 896 కోట్లు సబ్సిడీగా ఇవ్వడం జరిగిందన్నారు.బీసి వర్గాలు ఇల్లు నిర్మించుకుంటే అదనంగా 50వేలు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. అప్పులు అవినీతి వల్ల సమాజం మనుగఢ సాగించదని పిల్లలకు నేరాలు రౌఢీయిజం నేర్పవద్దని హితవు చెప్పారు.మహిళల విష యంలో తప్పు చేసిన వారిపట్ల ఛండశాసనుడిగా ఉంటా నన్నారు.నేరాస్తులకు అడ్డాగా సోషల్ మీడియా



శుక్రవారం వడ్లమాను గ్రామంలో ట్రాక్టర్ నడిపుతున్న సిఎం చంద్రబాబు

మారిందని రాజకీయాలు పూర్తిగా దిగజారి పోయాయని ఆవేదన వ్యక్తం చేసారు.తెలుగుదేశం పార్టీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముకని పునరుద్ఘాటించారు.140 వెనుక బడిన వర్గాలకు 55 కార్పోరేషన్లు పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు.పూలే చేసిన త్యా గాలను గుర్తిచేస్తూ మహిళ విద్యకు,బడుగులకు ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయక మన్నారు. అదేవిధంగా మహిళా విద్యకు ప్రాధా న్యత ఇస్తూ ఎన్‌టిఆర్ మహిళా యూనివర్సిటీ నెలకొల్పారని బీసిలకు ఎన్‌టిఆర్ వచ్చిన తర్వాతే తగిన న్యాయం జరగిందన్నారు.బీసి విద్యార్థుల విదేశి విద్యకు రూ.15లక్షలు సబ్సిడీగా ఇస్తూ న్నా మన్నారు. లక్షమంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడానికి కృషి జరుగుతుందన్నారు. డిఎస్సీలో బీసి విద్యార్థులు 5,720 మందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.పి-4 మార్గదర్శి బంగారు కుటుంబం పథకం ద్వారా పేద కుటుంబాలను గుర్తించి వారికి అన్నీ విదాలు సహకారం ఇస్తూ ఉపాధి విద్యా రంగాలలో ఆ కుటుంబాలను పైకి తేవాలని జీరో ప్రావర్టీ పథకాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు.ముస్లిం మహిళ,వితంతు మహిళా కుటుంబాలను సభకువివరిస్తూ ఇటువంటి కుటుంబాలను పైకితేవడమే పి-4లక్ష్యం అన్నారు. సంపద కల్గినపదిశాతం మంది మిగతా 90 శాతం మందిని ఆదుకున్నప్పుడే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. ఏలూరు

>>2



## రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపిన 2008 నాటి ముంబాయి మారణకాండకు సూత్రధారి పాక్-కెనేడియన్ తహవూర్ రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్ కేటాయించారు. 18 రోజులపాటు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) కస్టడీలో వున్న రాణా కోసం తీహార్‌జైల్లో 14అడుగుల పొడవు అంతే వెడల్పు కలిగిన ప్రత్యేక సెల్‌ను కేటాయించారు. గురువారం మధ్యాహ్నం రాణాను అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో ఎన్ఐఎ అధికారులు ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. గురువారంరాత్రి ఇతన్ని

>>2

12-4pg2exHMNWJQE.qxd:12-4pg2exHMNWJQE.qxd 01/01/01 10:03 AM Page 1





శుక్రవారం ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న పురోహితులు

## వైభవంగా ఒంటిమిట్ట సీతారాముల కల్యాణం

>> అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం రాత్రి పౌర్ణమి వెలుగులో సీతారాముల కళ్యాణ మహోత్సవం చరిత్రలో నిలిచి పోయేలా టిటిడి అట్టహాసంగా నిర్వహించింది. ఉదయమే స్నపన తిరుమంజన సేవతో సీతారామ లక్ష్మణ మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆరోరోజు కోదండ రాముడు శివదనుర్బాలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఎదుర్కోలు కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణానికి విచ్చేసిన సీఎంకు వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామికి సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన కళ్యాణ వేదిక వద్దకు చేరుకొని కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. వేద మంత్రాల సాక్షిగా టిటిడి వేద పండితులు సీతా రాముల కళ్యాణ క్రతువు నిర్వహించారు. గణపతి పూజతో కల్యాణోత్సవం ప్రారంభమైంది. పుణ్యాహవచనం కార్యక్రమం జరిగింది. అనంతరం రక్షాబంధనం జరిగింది. సీతమ్మ తల్లి కి వేద పండితులు శ్రీరాముని తరపున రక్షాబంధన చేశారు. అనంతరం శ్రీరాముడికి యజ్ఞోపవీతం సమర్పించారు. సంకల్పం అనంతరం స్వామికి మధు సంపర్కం సమర్పించారు. శుభ లగ్నే అంటూ కన్యాదానం చేశారు. ఆ తర్వాత మహా మాంగల్య పూజ నిర్వహించారు. చివరగా అర్చక స్వాములు వారు శ్రీరాముని స్వహస్తాలు తాకించి మాంగల్య ధారణ చేశారు. అనంతరం సాంప్రదాయ బద్ధంగా తలంబ్రాల వేడుక నిర్వహించారు. కళ్యాణానికి విచ్చేసిన సీఎంకు సీతారాముల చిత్ర పటాన్ని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, మంత్రి రామనారాయణ రెడ్డి, సీఎం వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామ నారాయణ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అనకాపల్లి బిజెపి ఎంపి సీఎం రమేష్, టీడీపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, టీడీపి పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసులు రెడ్డి, ఎంఎల్ఏ లు ఆర్.మాధవి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా చైతన్య రెడ్డి, వరద రాజుల రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపిస్తాం

### పుణ్యక్షేత్రంగా ఒంటిమిట్ట అభివృద్ధి: సిఎం చంద్రబాబు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో రామరాజ్యం స్థాపించి ప్రతి ఒక్కరికి మేలు చేయాలని తన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులను ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ రామరాజ్య స్థాపనే తన ముఖ్య లక్ష్మన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మేలు జరగడమే తన ఆకాంక్ష అన్నారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు. శ్రీరాముడు అంటే మంచి పరిపాలన దక్షుడిని అన్నారు. శ్రీరామ స్ఫూర్తిగా రాష్ట్రంలో పరిపాలన సాగిస్తామన్నారు. రాష్ట్రానికి వారసత్వ సంపద ప్రధాన సంపదన్నారు. ఒంటిమిట్ట పుణ్యక్షేత్రంలో అన్నదానం కూడా ప్రారంభిస్తామన్నారు.

## ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

>> మిగతా భవనాలు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. రూ.300 కోట్ల వ్యయంతో రీటైయినింగ్ వాల్ నిర్మించబోతున్నాం. కట్టించి అందజేసే బాధ్యత మేం తీసుకుంటాం.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు**

2019లో ఓడిపోయినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. బాధ కలిగింది. ఇంత మెజార్టీ గెలిపించడంతో నా పరువును కాపాడారు. శాసనసభలో నా గౌరవం పెంచారు. కేబినెట్ లో మంగళగిరి ప్రజలకు ఏదైనా చేయాలంటే చర్చ అవసరం లేకుండానే మంజూరు చేస్తున్నారు. మా పైన బాధ్యత పెరిగింది. దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని కోరారు. మూడు, నాలుగు దశల్లో ఇంటి పట్టాలు అందిస్తామని ఆనాడు చెప్పా. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. పద్ధతి ప్రకారం హామీలు నిలబెట్టుకుంటున్నామన్నారు. వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్‌రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కువచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. మంగళగిరిని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతున్నాం. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. స్వచ్ఛతలో మీ సహకారం కావాలి. మీరు నన్ను పెద్దఎత్తున గౌరవించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు.

### గచ్చిబౌలి భూముల్లో గోల్‌మాల్

## రూ.10వేల కోట్ల కుంభకోణం

### ఒక బిజెపి ఎంపి సపోర్ట్‌తో కుంభకోణానికి తెరతీసిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి: కెటిఆర్ సంచలన ఆరోపణలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్11:** కంచ గచ్చిబౌలి భూ కుంభకోణం కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా రేవంత్ రెడ్డినే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక రూ.10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందని, రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్‌తో రేవంత్ రెడ్డి.. హెచ్‌సీయూ భూముల కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమనే త్రీడీ విధానంతో పేదల బతుకులను కాంగ్రెస్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. అటవీ భూమిని అమ్మాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందన్నారు. నామమాత్రపు జీవోతో అమ్మకానికి పేపర్లు రాసిచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఆ భూమి విలువ రూ.5,239 కోట్లు అని చెప్పుకొచ్చారు. ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని ప్రభుత్వం చెబుతోందని.. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని వ్యాఖ్యలు చేశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్యలు చేశారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుంది అని కెటిఆర్ ప్రశ్నించారు. స్కామ్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. స్కామ్‌లో రేవంత్ రెడ్డికి సహకరిస్తుంది బీజేపీనే అని ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక క్విడ్ ప్రోకో ఉందన్నారు. సదరు బీజేపీకి రేవంత్ రెడ్డి కొన్ని లాభాలు చేయబోతున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటికేషన్ ల్యాండ్‌కు ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 15 16 నెలల్లో డిసెప్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ అనే 3డీ మంత్రతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి బతుకుల్ని నాశనం చేస్తోంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. హెచ్‌సీయూ పక్కన ఉన్న అటవీ భూములను అడ్డం పెట్టుకుని ఒక అతిపెద్ద ఆర్థిక మోసానికి రేవంత్ ప్రభుత్వం పాల్పడింది. ఇదొక నేరపూరిత కుట్ర. తెలంగాణ ప్రజల పట్ల విశ్వాసఘాతుకం. రాత్రికి రాత్రి బుల్డోజర్లను పెట్టి వందల ఎకరాల్లో చెట్లను కూల్చివేసి మూగ జీవాలకు నిలువ నీడ లేకుండా చేసిన రేవంత్ ప్రభుత్వ ఆరాటం వెనుక పదివేల కోట్ల రూపాయల స్కాం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం ఆ 400 ఎకరాలు ముమ్మాటికి అటవీ భూమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోడీ ఆరోపించారు కానీ ఇప్పటిదాకా దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమృత్ స్కాంలో రేవంత్ రెడ్డి బావమరిదికి రూ.1137 కోట్ల రూపాయలు దారి మళ్లించాడని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ఇప్పటిదాకా ఎలాంటి చర్య తీసుకోలేదు. రెవెన్యూ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈడీ దాడులు జరిగితే ఇప్పటిదాకా అధికార ప్రకటన రాలేదు. ఈ వ్యవహారాన్ని ఈ ఆర్థిక మోసాన్ని కూడా అదే కోవలో కలిపేసి కాంగ్రెస్ బీజేపీ ఒకరినొకరు కాపాడుకుంటారో.. లేదంటే నిజంగానే సమగ్ర విచారణకు ఆదేశించి మేము నిజాయితీగా ఉన్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఈ దోపిడీని ఉపేక్షించమని చెప్పి కేంద్రం తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

# బనకచర్లను అడ్డుకోవాలి

### శ్రీశైలం కుడికాలువ లైనింగ్ పనులు నిలిపివేయాలి

### కెఆర్ఎంబికి ఇఎన్‌సి జి.అనిల్‌కుమార్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్ళకుండా గోదావరి నది యాజమాన్య బోర్డు అడ్డకోవాలని అదే విధంగా శ్రీశైలం కుడికాలువ లైనింగ్ పనులు చేయకుండా కృష్ణా నది యాజమాన్య బోర్డు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఇఎన్‌సి జి.అనీల్‌కుమార్ లేఖలు రాశారు. గోదావరి నది యాజమాన్య బోర్డు సోమవారం నాటి 17వ సమావేశంలో బనకచర్ల డిపిఆర్ సభ్య రాష్ట్రంకు సమర్పించలేదని అదేవిధంగా జలశక్తి మంత్రి, ఆర్థిక మంత్రి లేఖలు సభ్య రాష్ట్రంకు తెలుపకుండా గోప్యంగా పెడుతున్నారని దానిని నిలిపివేయాలని కోరామని జిఆర్ఎంబి ఏ చర్యలు చేపట్టకుండా ఉందని ఆయన లేఖలో ఆవేదన వ్యక్తంచేశారు. బనకచర్ల ప్రతిపాదనలు మాత్రమే అంటూ కొట్టిపడేసిన జిఆర్ఎంబి సమావేశంలో కొట్టిపడేసిన ఆంధ్రప్రదేశ్ మరోవైపు జలహరతి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందిని ఇఎన్‌సి అనిల్‌కుమార్‌తెలిపారు. రూ.80112 కోట్ల తో నిర్మించే పోలవరం బనకచర్ల ప్రాజెక్టు కారణంగా తెలంగాణ ప్రయోజనాలకు ఇబ్బంది కలుగుతోందని పెన్నా బేసిన్ వరకు తరలించడం వల్ల గోదావరి బెసిన్ అవసరాలు తీరడం కష్టమని ఆయన లేఖలో పేర్కొన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఉత్తర్వులను ఉల్లఘించి శ్రీశైలం కుడి ప్రధాన కాలువకు లైనింగ్ పనులతో ముందుకు పోతుంనది పలు పరాయయలు కెఆర్ఎంబికి లేఖలు రాసినా అడ్డుకోవడంలేదని కెఆర్ఎంబికి లేఖలో వివరించారు. 2020 అక్టోబర్ 2న అపెక్స్‌కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్ళామని 1973 కెడబ్ల్యుడిటి-1 అవార్డు ప్రకారం బేసిన్‌లో భవిష్యత్‌లో నిర్మించబోయే ప్రాజెక్టులకు ముందు ప్రాధాన్యతతో నీటి కేటాయింపులు జరిపాకనే బేసిన్ బయటకు నీటిని తరలించాలని ఇతర బేసిన్‌కు వెళేందుకు నీటినికేటాయించకూడదని తెలిపారని పేర్కొన్నారు. శ్రీశైలం కేవలం జలవిద్యుత్ కేంద్రమని 1976-77 చెన్నైకి 15వందల క్యూసెక్కుల నీటి సామర్థ్యంతో కాలువను ఏర్పాటు చేశారని వివరించారు. కెడబ్ల్యుడిటి -1అవార్డుకు భిన్నంగా సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతితో శ్రీశైలం కుడికాలువ నుంచి నీటిని తరలిస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలోని కృష్ణాబేసిన్‌లోని అనేక గ్రామాలు, జనవాసాలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నాయని సిడబ్ల్యుసి, ట్రిబ్యునల్‌లో వాజ్యం కూడా ఉందని పేర్కొన్నారు. సిడబ్ల్యుఎస్ఎస్, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్, శ్రీశైలనం కుడికాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వంటివి నిర్మించి 1980 నుంచి నీటిని అక్రమంగా తరలించడం మొదలు పెట్టిందని ఆరోపణలతో లేఖను రాశారు. పోతిరెడ్డిపాడు 44,600క్యూసెక్కులు, శ్రీశైలం కుడికాలువ 19150క్యూసెక్కులులు, బనచకర్ల 48525క్యూసెకులు తరలిస్తున్నారని ఇక లైనింగ్ చేసేనత 1,56,100 క్యూసెక్కుల నీటిని తరలించుకొని పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎస్ఆర్ఎంసి శ్రీశైలం రైట్‌మెన్ కెనాల్ 81975క్యూసెక్కుల సామర్థ్యంకుపెరుగుతుందని పేర్కొన్నారు. శ్రీశైలం లైనింగ్‌పై ఏ చర్య తీసుకోవడంలేదని అనిల్ పేర్కొన్నారు. బనకచర్లను అడ్డుకోవాలని పోలవరం నిర్మాణం పూర్తైన వెంటనే తాడిపూడి ప్రాజెక్టు వదిలిపెట్టాలని ట్విన్‌టన్నెల్ పరిమాణం పెంచకుండాచూడాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## రూ. 150 కోట్ల నయీం ఆస్తులు జప్తు

### ఇడి విచారణ వేగవంతం

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** తొమ్మిదిదేళ్ల క్రితం పోలీసు ఎన్‌కౌంటర్‌లో హతమైన గ్యాంగ్‌స్టర్ నయీంకు సంబంధించిన కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సం స్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ వేగవంతం చేసింది. నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని కుటుంబీకుల పేరిట వున్న 150 కోట్ల రూపాయల విలువచేసే 35 ఆస్తులకు సంబంధించి వివాదాలు నెలకొనడంతో దీనిపై వివరాలు ఇవ్వాలని ఈడీ అధికారులు సంబంధిత వ్యక్తులను పలుమార్లు కోరినా స్పందించక పోవడంతో వీటిని జప్తు చే సేందుకు నిర్ణయించింది. గ్యాంగ్‌స్టర్‌గా వున్న కాలంలో నయీం వందల కోట్ల రూపాయల ఆస్తులను కూడా బెట్టడం తెలిసిందే. ఇందులో అనేక ఆస్తులను తన కుటుం బీకుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించడం విదితమే. 2016 ఆగస్టులో షాద్‌నగర్ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో నయీం చనిపోయిన తరువాత అతని అనుచరులు, కుటుం బీకుల్లో చాలా మంది పోలీసులకు లొంగిపోయి సాధారణ జీవితం గడుపుతుండగా కొందరు మాత్రం నేర జీవితం వైపు మళ్లీ జైలు పాలయ్యారు. కాగా నయీం సంపాదించిన వందల కోట్ల రూపాయల ఆస్తుల్లో చాలా వరకు ప్రభుత్వం అప్పట్లోనే జప్తు చేసింది. ఇందులో కొన్ని తమ నుంచి బలవంతంగా లాక్కున్నట్లు ఆయా గ్రాం తాల రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ సాగుతోంది. మరోవైపు నయీం బినామీ ఆస్తులపై వివరాలు సేకరించేందుకు 2022 మార్చి నెలలో ఈడీ అధికారులు రంగంలో దిగి మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. నయీం వందల కోట్ల రూపాయల ఆస్తులను ఎలా సంపాదించాడు...? ఐటి ఎందుకు చెల్లించలేదు...? అనే కోణంలో ఈడీ అధికారులు విచారించారు. ఈడీ నమోదు చేసిన కేసులో నయీం భార్య హసీనా బేగం పేరును చేర్చారు. నయీం బినామీ ఆస్తు ల్లో అతని కుటుంబ సభ్యులె తహీరా బేగం, సలీమా బేగం, అబ్దుల సలీం, అహేలా బేగం, సయ్యద్ నిలోఫర్, ఫిర్దోస్ అంజుం, మహమ్మద్ ఆరిఫ్, హసీనా కౌసర్‌ల పేరిట ఎక్కువగా వున్నట్లు ఈడీ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు పలుమార్లు వీరికి నోటీసులు ఇచ్చినా సమాధానం లభించలేదు. దీంతో వీరి పేరిట వున్న 35 ఆస్తులను జప్తు చేయాలని ఈడీ నిర్ణయించినట్లు తెలిసింది. కాగా నయీం ఎన్‌కౌంటర్ తరువాత అతని అక్రమాలపై విచారిం చేందుకు సిట్‌ను ఏర్పాటు చేయగా 250కి పైగా కేసులు నమోదయ్యాయి. నయీం27కు పైగా హత్యలు, పదుల సంఖ్యలో కిడ్నాపులు, అత్యాచారాలు, దాడులకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలినా ఈ కేసుల విచారణ నేటికీ పూర్తి కాలేదు.

## రాణాకు తీహార్ జైల్లో ప్రత్యేక సెల్

>> ఎన్ఐఎ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అనంతరం రాణాను 2008 ముంబాయి మారణకాండపై లోతుగా విచా రించేందుకు కస్టడీకి ఇవ్వాలని ఎన్ఐఎ అధికారులు కోర్టును కోరగా అందుకు న్యాయమూర్తి సమ్మతించి 18 రోజుల కస్టడీకి ఇచ్చారు. రాణా కోసం ఈ సెల్‌లో ఎసి సౌ కర్యం కల్పించారు. ఇందులో ఒక మంచం, అటాచ్ టాయ్‌లెట్ వుంది. అయితే రాణాకు టివి, పుస్తకాల సౌకర్యం కల్పించలేదు. భోజనంతో పాటు మంచి నీరు, వైద్య సదుపాయాలు జైలు అధికారులే ఏర్పాటు చేశారు. కాగా రాణా వున్న సెల్‌లో వెళ్లేందుకు ఎన్ఐకు చెందిన సీనియర్ అధికారులు 12 మందికి మాత్రమే అనుమతినిచా ్చరు. రాణా తరపున వాదిస్తున్న న్యాయవాదికి కోర్టు నిబంధనల మేరకు అతన్ని కలిసేందుకు అనుమతి ఇచ్చారు. రాణాను వుంచిన సెల్‌పై 24 గంటలు సిసి టివిలతో నిఘా వుంచారు. గది బయట ఐదుగురు సిఆర్‌పిఎఫ్ కమాండో లతో పాటు ఢిల్లీ పోలీసుల పహారా ఏర్పాటు చేశారు. రాణాను భారత్‌కు తీసుకువచ్చిన తరువాత ఢిల్లీలో ఎన్ఐఎ కార్యాలయం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు,

## విజయవాడ మెట్రో రైలుకు భూసేకరణ

>> అవసరమైన భూసేకరణపై సమాలోచనలు చేశారు. ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలో మీటర్లు మేర మెట్రో నిర్మాణాన్ని ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్ పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఉంటుంది. ఎట్టి పరిస్థితుల్లో రెండు ,మూడు నెలల లోపలే భూసేకరణ పూర్తి చేసి, ప్రాజెక్టు నిర్మాణాన్ని మొదలు పెట్టాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశలో మెట్రో రైలు ప్రాజెక్టు అధికారులతో ప్రభుత్వ ఉన్నత అధికార వర్గం ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటుంది.

## నేడే ఇంటర్ ఫలితాలు

>> వాట్సప్‌లోనే ఫలితాలు విడుదల చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థి మార్కులను పీడీఎఫ్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇవే విద్యార్థులకు షార్ట్ మెమోలుగానూ ఉపయోగపడనున్నాయి. గతంలో ముందుగా ఫలితాలు ఇచ్చి, ఆ తర్వాత షార్ట్ మెమోలను ఆన్‌లైన్‌లో ఉంచేవారు. అయితే ఈసారి వాట్సప్‌లో ఫలితాలు ఇస్తున్నందున పీడీఎఫ్ రూపంలో మార్కులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులను ప్రైవేటు కాలేజీలకు దీటుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తోంది. ఎన్నడూ లేని విధంగా ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈనెల 1 నుంచే తరగతులు ప్రారంభించారు. ఇంటర్ ఫలితాలను లో చూడవచ్చు. లేదంటే ఎంతో సింపుల్‌గా వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్ చేసి ఫలితాలు తెలుసుకోవచ్చు. తద్వారా ఫోన్ లోనే రెండే రెండు నిమిషాల్లో రిజల్ట్స్ చూసుకోవచ్చు. ముందుగా మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ మెసేజ్ చేయాలి. తరువాత మనకు సేవను ఎంచుకోండి అనే ఆప్షన్ వస్తుంది. అందులో మనకు కావలసిన విద్య సేవలు అనే ఆప్షన్ ఎంచుకోవాలి. అందులో ఇంటర్మీడియట్ ఫలితాలు అనే కాలమ్ ఉంటుంది. దానిని సెలక్ట్ చేసుకుని, నిర్ధారించండి అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అనంతరం హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఫలితాలు వస్తాయి.

## సిఐడి విచారణకు జోగి రమేష్

>> జోగి రమేష్ తన అనుచరులతో వచ్చి ఆందోళన చేసారు. దీనిపై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసు నమోదయింది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సీఐడీ అధికారులు విచారణకు రావాల్సిందిగా జోగి రమేష్‌ను పిలిచారు. దీంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయయారు. చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించిన వ్యవహారంలో కూటమి ప్రభుత్వం 20 మందికి పైగా కేసులు నమోదు చేసింది. వీరిలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, మాజీ మంత్రి జోగి రమేష్ ఉన్నారు. అయితే చంద్రబాబు ఇంటిపై దాడి చేసే నాటికి జోగి రమేష్ కేవలం ఎమ్మెల్యేగానే ఉన్నారు. ఈ కేసులో వారిని ఇప్పటికే పోలీసులు పలుమార్లు విచారించారు. అయితే ఈ కేసులో తమను అరెస్టు చేయకుండా సుప్రీం కోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. అయితే దేశం విడిచి వెళ్లొద్దని, పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని కోర్టు ఆంక్షలు విధించింది.

## 'కృత్రిమ మేధ'

>> రియల్ టైమ్‌లో విశ్లేషించాలన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల డాటాను అనుసంధానం చేసే ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నట్లు సేకరించిన డేటా ఆధారంగా ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంలోని 40 శాఖలకు సంబంధించి వివిధ శాఖాధిపతులు, విభాగాధిపతుల వద్ద ఉన్న డేటాను సేకరించి అనుసందిస్థామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డేటాలో లేకుండా ఉన్న పౌరుల డేటాకు కూడా కొత్తగా సేకరించామని తెలిపారు. ఆధార్ నమోదు చేసుకోని పౌరులను గుర్తించి వారిని వివరాలు కూడా సేకరించామన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 5 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మార్గదర్శి బంగారు కుటుంబాలఖి నమోదు చేపడుతున్నట్టు సమీక్షలో అధికారులు సీఎంకు వివరించారు. ఇందుకోసం మిలాప్, డొనేట్‌కార్ట్, రంగ్‌దే సంస్థలు ప్లేయర్లుగా పీ4లో భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. దాతలు కుటుంబాలను, మండలాలను, గ్రామాలను కూడా దత్తత తీసుకోవడంతో పాటు, నిధులు సమకూర్చేలా పీ4 రూపకల్పన చేశామన్నారు. దాతలు తాము ఎవరికి ఆర్థికంగా సాయం చేయాలి అనుకుంటున్నారో ఆన్ లైన్ ద్వారా కూడా వారికి సాయం అందించే అవకాశాన్ని కల్పించామన్నారు. దాతలు ముందుగా పీ4ప్లాట్ ఫామ్ ద్వారా లాగిన్ అవ్వడంతో ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఇప్పటికే ఈ పథకంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులు తమ కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. ఆగస్టు నాటికి ఈ నమోదు ప్రక్రియ పూర్తి చేసి కార్యరూపం దాల్చేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికల్లా పీ4 కార్యక్రమం ద్వారా ఏడాది కాలంలో ఏం సాధించామనే దానిపై వార్షిక ప్రగతి నివేదిక విడుదల చేయాలని స్పష్టం చేశారు.



శుక్రవారం మేకల పెంపకాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి పార్థసారథి

## బిసి సంక్షేమానికి రూ.48వేల కోట్లు

>> జిల్లాలో ఆగిరిపల్లి తలసరి ఆదాయం తక్కువగా ఉందని అందువల్ల ఈ గ్రామంలో 206 కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎంత సంపద ఉన్నా బంగారం తినలేమని, బంగారం మంచం మీద పడుకోలేమని అందువల్ల మన మనస్సుకు సంతృప్తి కల్గించే మంచి పనిని ఎంచుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్స్ అధినేత ప్రభాకరరావు, సిద్దార్థ, గౌతమ్, నితిన్ కృష్ణ, పిన్న మనేని ధనప్రకాశ్ తదితరులు తమ ద్వారా అందే సహకారాన్ని అందుకు తగిన ప్రణాళికలను సభలోముఖ్యమంత్రికి ముఖాముఖిగా వివరిం చారు. ప్రభాకర్ మాట్లా డుతూ ఆగిరిపల్లితో పాటు పి-4క్రింది తమ స్వగ్రామమైన తుక్కులూరును కూడా అభివృద్ధి చేస్తా మన్నారు.

**మంత్రి పార్థసారథికి కితాబు:** రాష్ట్ర సమాచార శాఖా మంత్రి నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థ సారథిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. నూజివీడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయనకు అండగా తాను ఉంటానన్నారు. నీటిసమస్య రాకుండా చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తిచేస్తామన్నారు. జనాభా పెరుగుదల అవసరమని ప్రజలే రాష్ట్రానికి ఆస్థి అన్నారు. తొలిత ముఖ్యమంత్రికి రాష్ట్రమంత్రులు పార్థసారధి, సబిత, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వీ, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యేలు బడేటి రాధా కృష్ణయ్య, పత్సమట్ల ధర్మరాజు, కామానేని శ్రీనివాస్, సొంగా రోషన్‌కుమార్, ఏలూరు రేంజ్ ఐజి కిషోర్ కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ కిషోర్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కాపు కార్పోరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏలూరు మేయర్ నూర్జహాన్ తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

# సొంతకుటుంబాల వృద్ధి కోసమే అధికారం

**వారణాసి, ఏప్రిల్ 11:** అధికారాన్ని కోరుకునేవారు తమ సొంత కుటుంబాల వృద్ధిపైనే దృష్టి పెడతారని, తమ ప్రభుత్వం మాత్రం సమ్మిళిత అభివృద్ధి కోసమే పని చేస్తోందని విపక్షాలను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గమైన వారణాసిలో పర్యటించిన ప్రధాని, అక్కడ రూ.3,880కోట్ల విలువైన 44 గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ ప్రతిపక్ష పార్టీలపై ఈ మేరకు విమర్శలు చేశారు. దేశానికి సేవ చేయడంలో మా ప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మంత్రంతో ముందుకు సాగుతోంది. కానీ అధికారం దాహం కోసం ఆరాటపడే వారు రాత్రి, పగలు రాజకీయ ఆటలు ఆడుతున్నారు. జాతీ ప్రయోజనాలకు కాకుండా కుటుంబాల అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నారు. ప్రతిపక్షాలు పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్ అనే మంత్రంతోనే వ్యవహరిస్తున్నారు. ఈ రోజున భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో కలిసి ముందుకు సాగుతోంది. అందుకు కాశీనే ఒక ఉదాహరణగా మారుతోంది. ఇక ఆయుష్మాన్ భారత్‌తో పేదలు అప్పులు చేయకుండా మెరుగైన వైద్యం లభిస్తోంది. మరోవైపు యువతకు క్రీడా రంగంలో వృద్ధి అవకాశాలను అందించడానికి మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి మేము మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము. కానీ ఒలింపిక్స్‌లో మెరవాలంటే, యువత ఈరోజే నుంచే శిక్షణ ప్రారంభించాలిఖి అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 130 తాగునీరు, 100 అంగన్వాడీ కేంద్రాలు, 356 లైబ్రరీలు, పాలిటెక్నిక్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రోడ్లు, హాస్టళ్ల ఉన్నట్లు వారణాసి డివిజనల్ కమిషనల్ కౌశల్ రాజ్ శర్మ తెలిపారు. అంతేకాకుండా ముగ్గురు వృద్ధులకు ఆయుష్మాన్ కార్డులు, పాడిరైతులకు బోనస్‌లు అందజేశారు. అంతకుముందు వారణాసిలో ల్యాండ్ అవగానే అక్కడ 19 ఏళ్ల యువతిపై జరిగిన సామూహిక అత్యాచారం ఘటనపై పోలీసు కమిషనర్, డివిజనల్ కమిషనర్‌తో పాటు జిల్లా మెజిస్ట్రేటుతో ఆరా తీశారు. నిందితులపై సాధ్యమైనంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారికి ప్రధాని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 12-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి పూర్తి
హస్త సా.6.08
వర్జ్యం రా.3.09 - తె.4.58
దు.తె.5.55 - ఉ.7.33
శుభసమయం : ఉ.6.16-6.55
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తులాభం.

**వృషభం:** సంఘంలో మీ మాటకు విలువ పెలుగుతుంది. వస్తు వస్త్రాలు కొణాలగోలు చేస్తారు. దైవదర్శనాలు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శుభకార్యలలో పాల్గొంటారు.

**సింహం:** ఋణ యత్నాలు ముమ్మరం చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. స్వల్ప ధనలాభం.

**కన్య :** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత ఊరట చెందుతారు. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**తుల :** ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్త అవసరం. సోదరుల కలయిక.

**వృశ్చికం:** విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. శ్రమాధికం.

**ధనుస్సు:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి.

**మకరం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ప్రయోగాలలో ఆటంకాలు ఎదురువుతాయి.

**మీనం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పంటల సాగు విస్తీర్ణం మేరకు ఉత్పాదకత పెంపు

## - చిత్తూరు మామిడికి బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం

## - రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ కె.శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో మామిడి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని, ఈ మేరకు మామిడి ఉత్పాదకతను సైతం పెంచాల్సిన అవసరం వుందని రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. చిత్తూరులో ఎన్‌పిసి పెవిలియన్‌లో శుక్రవారం మామిడి రైతులు, కొనుగోలుదార్లు నిర్వహించిన ఉద్యాన పంటల సదస్సుకు రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ సుమిత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలిరిరి మురళీమోహన్, మేయర్ అముద, చుడా ఛైర్పస్‌న్ కఠారి హేమలత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక హెక్టర్ విస్తీర్ణంలో 12 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుందని, అదే గుజరాత్‌లో ఒక హెక్టర్ విస్తీర్ణంలో 15 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పాదకత వుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మన దేశంలో ఒక హెక్టార్‌కు 9 మెట్రిక్ టన్నులు వుండగా బ్రెజిల్ లాంటి దేశాల్లో ఒక హెక్టారుకు 20 నుండి 25 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత వుందన్నారు. మామిడి పంటతో పాటు ఇతర ఉద్యాన పంటల ఉత్పాదకత, మార్కెటింగ్, ప్రాసెసింగ్, గిట్టుబాటు ధరలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గత ఏడు నెలల్లో లక్ష హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు చేయడం జరిగిందని, దేశ స్థాయిలో గత ఏడాది కాలంలో 1.12 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ అమలు చేసి రాష్ట్రం దేశ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అలాగే ఉత్పాదకత లేని మామిడి తోటలను తిరిగి పునరుజ్జీవం చేసేలా, పంట తెలుగు నివారణపై శాస్త్రజ్ఞులతో పరిశోధనలు చేస్తున్నామని, బయో లిక్విడ్ వాడకం ద్వారా భూసారం పెంచగలిగితే ఉత్పాదకత పెరిగే పరిస్థితి వుంటుందన్నారు. ఈ విధంగా చేస్తే గతంలో 5 వేల రూపాయలు ఆదాయం చూసిన రైతు 30 వేల రూపాయల ఆదాయం చూడవచ్చునన్నారు. రాష్ట్రంలో మొదటి సారిగా మామిడి పంటకు ఇన్సురెన్స్ చేయడం జరిగిందని, 20 వేల రైతులు ఇన్సురెన్స్ చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చిత్తూరు మామిడికి చాలా ప్రాధాన్యత వుందని, రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతుకు అండగా నిలుస్తోందన్నారు. జిల్లాలో 75 వేల మంది రైతులు మామిడి పంటపై ఆధారపడి జీవిస్తున్నారని, జిల్లాలో 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు వుండగా అందులో 70 వేల హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి పంట వుందన్నారు. గత పదేళ్ళుగా చెరకు, వేరుసెనగ రైతులు మామిడి పంటపై అధిక దృష్టి సారించడంతో మామిడి సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. ప్రతి ఏడాది 10 నుండి 15 శాతం మామిడి పంట సాగు విస్తీర్ణం పెరగడం గుర్తించామన్నారు. జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు అధికంగా మామిడి పంటపై ఆధారపడ్డారని, మామిడి, ఇతర పంటలను మార్కెటింగ్ చేయడానికి తగిన సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే మామిడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పోషకాహారం

**విజయవాడ ఏప్రిల్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషక ఆహారం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ దిశలో ఇప్పటికే చర్యలు చేపట్టింది. పోషకాహారాన్ని రుచికరమైనది అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఆహారంలో ఎక్కువ పోషకాలుంటే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారనే ప్రభుత్వం అభిప్రాయం, అందుకే డైటిషియన్స్, న్యూట్రిషన్‌తో చర్చించి కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3-6 వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేయనుంది. వారంలో ఉడికించిన శనగలు అందించనుంది. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగించనుంది. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి మార్పులు చేసింది. బాలామృతంలో పోషకాలు పెంచేందుకు చేయాల్సిన మార్పులపై యునిసెఫ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ టాటా ట్రస్ట్ మంగళగిరి ఎయిమ్స్ ప్రతినిధుల బృందంతో కమిటీని వేసి మహిళా శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ అధికారులు పలు దఫాలు చర్చించారు. వారిసూచనలు సలహాల ఆధారంగా

## - బాలామృతంలోను కొన్ని మార్పులు

చక్కెర స్థాయిని తగ్గించి పోషకాలు పెంచేందుకు పెసరపప్పు గోధుమపిండి వేయించిన వేరుశనగ పొడి, శనగ పొడిని కలిపి పైలట్ ప్రాజెక్టుగా అమలు చేశారు. చక్కెర లేకపోవడంపై పిల్లల తల్లిదండ్రుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమేర చక్కెర లేదా బెల్లం కలపాలని పలువురు సూచించారు. శ్రీకాకుళం జిల్లా గార ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని తల్లిదండ్రులు బాలామృతంలో వేరుశనగ కలపడం వల్ల వాసన వస్తోందని జీలకర్ర కలిపితే అది తగ్గుతుందని అభిప్రయాపడ్డారు. చిత్తూరు గ్రామీణ ఐసీడీఎస్ పరిధిలో చక్కెర కలపొద్దని సూచించారు. ఇప్పటివరకు 6 నెలల నుంచి 3 ఏళ్ల వయసు పిల్లలకు నెలకు రెండున్నర కిలోల బాలామృతం అందిస్తుండగా ఇకపై దాన్ని 2 విభాగాలుగా చేయనున్నారు. 7 నుంచి 12 నెలల చిన్నారులను జూనియర్‌గా 13 నుంచి 3 ఏళ్ల పిల్లలను సీనియర్‌గా పరిగణించనున్నారు. అందించాల్సిన పోషకాలతో బాలామృతంలో మార్పులు చేయనున్నారు. ఈ బాధ్యతను అక్షయపాత్రకు అప్పగించారు. తొలుత దీన్ని అధికారులు పైలట్ ప్రాజెక్టు కింద విశాఖ, ఏలూరు, ఒంగోలు, కర్నూలు జోన్ల పరిధిలోని ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో నెలపాటు అమలు చేశారు. మార్పులపై అక్కడి తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వాటి ఆధారంగా మరిన్ని మార్పులు చేసి, మరో పది రోజుల్లో 26 జిల్లాల్లోని ఒక్కో అంగన్‌వాడీ కేంద్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు. నెల తరువాత ఆయా కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రులు, పిల్లల అభిప్రాయాల నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, తదుపరి అమల్లోకి తీసుకువచ్చేలా చేశారు.

# పిల్లల అల్లరిని భరించలేకున్నాం..

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం!

### - తల్లిదండ్రులకు ఆమిద్యాల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జి.వి.నాగమంజుల లేఖ

**ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మీ పిల్లల అల్లరిని భరించలేకున్నామని ఇప్పుడెలాగో విద్యార్థులను ఉపాధ్యాయులు దండించే పరిస్థితి లేదు..తల్లిదండ్రులుగా మీరు వారిని కట్టడి చేయలేకపోతే వారిపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాల్సి వస్తుందని ఉరవకొండ మండలం ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు లేఖ రాశారు. ఈనెల 10వ తేదీన లేఖను రాసి పాఠశాలకు చెందిన 9వ తరగతి బి సెక్షన్ విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు. ఈ లేఖ తీవ్ర కలకలంరేపి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గత నెలలో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విద్యార్థులకు సాష్టాంగ నమస్కారంచేసి మేము కొట్టలేం..తిట్టలేం ఏమీ చేయలేం, మీ ఎదుట చేతగానివారిలా చేతులు కట్టుకొని ఉండాల్సి వచ్చింది. క్రమశిక్షణ తప్పితే మిమ్మల్ని శిక్షించబోం. మాకు మేమే శిక్ష అనుభవిస్తాం అంటూ వారి ఎదుటే గుంజీలు తీసిన ఘటన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అదే తరహాలోనే ఇప్పుడు ఆమిద్యాల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లేక సంచలనంగా మారుతోంది. వివరాల్లోకి వెళితే... 9వ తరగతి విద్యార్థులు కొందరు చేస్తున్న అల్లరిని, పాఠశాలలో చేస్తున్న విధ్వంసాన్ని భరించకలేక ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.నాగమంజుల తీవ్ర ఆవేదనతో ఈ లేఖను తల్లిదండ్రులకు రాసినట్లు తెలుస్తోంది. హెచ్ఎం రాసిన లేఖ పూర్తి సారాంశంలోకి వెళితే...పాఠశాలలో ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని పరీక్షల మధ్యలో నీళ్ల కోసం బయటకు వెళుతున్నారని అలాగే ఇంటికి వెళ్లిపోతున్నారు. 9వ తరగతి విద్యార్థులు కొంతమంది అల్లరి గ్యాంగ్‌గా తయారవుతున్నారు. ఎన్నిసార్లు వాళ్లకు మంచిగా



విద్యార్థుల చేతిలో ధ్వంసమైన సీలింగ్ ఫ్యాన్

చెప్పినా వినడంలేదు. స్కూల్ టైంలో ఏదైనా జరిగితే అందుకు అందరూ బాధపడాల్సి వస్తుంది. కనుక మీ పిల్లల విషయంలో మీరు కొంత శ్రద్ధ తీసుకోవాలి. అంతేకాక అల్లరి గ్యాంగ్ పనులు చూసి మిగిలిన తరగతుల విద్యార్థులు అలాగే తయారవుతున్నాయన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దండించలేని పరిస్థితి. ఇప్పుడు 10వ తరగతి పరీక్షలు వ్రాసి వెళ్లిన విద్యార్థులు బెంచీల పలకలు, స్క్రూలు తీసివేసి విరగొట్టడం, ఇంటికి తీసుకొని వెళ్లడం, కాంపౌండ్ గోడకు ఉన్న బండలు విరగ్గొట్టడం, స్విచ్ బోర్డులు విరగొట్టడం వంటి పనులు చేసినారు. అదేవిధంగా ఇప్పుడు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా ఫ్యాన్‌లు వంచడం, స్విచ్ బోర్డులు పీకడం, ఆండ్రాయిడ్ బాక్సులు, స్టాండ్లు పగులగొట్టడం వంటి పనులు చేశారు. మళ్లీ ఇలాగే జరిగితే విద్యార్థుల మీద పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వాల్సి ఉంటుంది. దయచేసి అర్థం చేసుకొని మీ పిల్లల ప్రవర్తన గమనించి సరిచేయవలసినదిగా కోరుచున్నాను. అంటూ లేఖలో పేర్కొన్నారు. గతంలో ఉరవకొండలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలోనూ ఇదే పరిస్థితి ఏర్పడగా విద్యార్థులు కొందరు ఎదురుతిరిగి హెచ్ఎం, ఉపాధ్యాయులు తమను మందలిస్తున్నారని ఏకంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారిపై పిర్యాదు చేసిన ఘటన అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ తరువాత హెచ్ఎం విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారి చేష్టలను వారికి తెలియజేసి ఇలాంటివి మరోమారు జరుగకుండా పూర్తి బాధ్యతను తాము తీసుకుంటామని పూచికత్తు లేఖలు రాయించుకున్న విషయం తెలిసిందే.

# టిడ్కో కాలనీల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లతో మహిళలకు జీవనోపాధి: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు ఏపీ మున్సిపల్ శాఖ వేగంగా అడుగులు ముందుకు వేస్తుంది...ఈ ఏడాది రాష్ట్రంలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు..పట్టణ ప్రాంతాల్లో 30 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను రూపొందించాలనేది ఉద్దేశం గా పెట్టుకున్నారు. జదీనికోసం ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కొంతకాలంగా వివిధ రాష్ట్రాల్లోని కీలక నగరాల్లో మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలో పర్యటించి అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోను ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్ లో మంత్రి నారాయణ బృందం పర్యటించింది..రాష్ట్రంలోని టిడ్కో గృహాల్లో నివసించే మహిళల ద్వారా ఎంఎస్ ఎంఈ యూనిట్లు నెలకొల్పి వారికి జీవన భృతి కల్పించాలని నిర్ణయించింది. టిడ్కో నివాస సముదాయాల్లో ఖాళీ స్థలాలున్న 163 ప్రాంతాల్లో పట్టణ పేదరిక సంస్థ ద్వారా లైవ్ లీ హుడ్ సెంటర్లను ఏర్పాటుచేస్తున్నారు... ఈ జీవనోపాధి కేంద్రాల్లో(లైవ్ లీ హుడ్ సెంటర్ లు) మహిళలకు వివిధ నైపుణ్యాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారితో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేయిస్తారు...అయితే ఎలాంటి యూనిట్లు ఏర్పాటుచేయాలి..ఏయే యూనిట్ల ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుంది, ఎలాంటి సాంకేతిక ఉపయోగించాలనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా హైదరాబాద్ లోని ప్రగతినగర్ లో మహిళా పారిశ్రామిక వేత్తలఅసోసియేషన్(ఎలీప్) ఆధ్వర్యంలోని ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ను సందర్శించింది మంత్రి నారాయణ బృందం.. ఈ పర్యటనలో మంత్రి సందర్శించారు.



# 'స్వర్ణ' రథంపై 'శేషాద్రివాసుడు'

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడు శుక్రవారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. ఏడుకొండలస్వామికి వేసవితాపం నుండి ఉపశమనానికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు శుక్రవారం ఉదయం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి బంగారురథంపై భక్తులను కటాక్షించడం ఆనవాయితీ. ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత బంగారుదేవుడు ఉభయదేవేరులతో కలసి బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. స్వర్ణరథోత్సం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమయమైన రథం ఆలయం వద్ద నుండి బయలుదేరింది. దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. భగవంతుడు శైల్య, సుగ్రీవ, మేఘ, పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయనసారధి. ఈ రథంమీద పయమినస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. ఈవాహనసేవలో టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతులనెహ్రూ, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్ర, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



జ్యోతిరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విజయానంద్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా జ్యోతి బా పూలే 199 వ జయంతి పురస్కరించుకుని శుక్రవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సిఎం కార్యదర్శి ఎవి రాజమౌళి,,ఐటి శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితర అధికారులు పాల్గొని జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన సేవలు ఎనలేనివని మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనా పరుడు మరియు సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. అదే విధంగా భారతదేశంలో సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన జయంతి రోజైన నేడు దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలైన సామాజిక సంస్కర్త గురించి ప్రతి ఒక్కరూ తెల్సుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతేగాక జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం విశేష కృషి చేశారని చెప్పారు. పూలే సమాజానికి చేసిన సేవలను గుర్తుంచుకుని సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరియు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సిఎస్ అన్నారు. 1873లో కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ ("సత్యశోధక్ సమాజ్") అనే సంస్కరణ సంఘాన్ని పూలే స్థాపించారని సిఎస్ విజయానంద్ ఈసందర్భంగా గుర్తు చేశారు. పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించడం తోపాటు వితంతు పునర్వివాహం చేసుకునే హక్కును సమర్థించారని సిఎస్ విజయానంద్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## మలయప్ప ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా వసంతోత్సవం



**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వేసవితాపం నుండి ఉపశమనం కోసం రెండవరోజు శుక్రవారం మధ్యాహ్నం విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. మూడురోజుల వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఆలయ అర్చకులు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, గంధంతో ఆగమోక్తంగా అభిషేకించారు. ఉత్సవర్ల అభిషేకసమయంలో తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతిమంత్రాలు, దివ్యప్రబంధంలోని అనుసంధానం పాశురాలను జీయంగార్లు పఠించారు. సాయంత్రం వసంతమండపం నుండి బయలుదేరి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## - శ్రీవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు

**తిరుమల,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా వుండాలని, ప్రజలు అన్ని విధాలా ఆర్థికంగా అభివృద్ధిచెందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు తెలిపారు. తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, దర్శనాలు మార్పు రావడంతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పనులు చేస్తోందన్నారు. పి4 విధానంతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రం, చిత్రపటం బహుకరించారు.

# ప్రపంచ భాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీతను రూపొందించడమే లక్ష్యం: డాక్టర్ గజల్ శ్రీనివాస్

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ బాషలలో సంపూర్ణ శ్రీమద్భగవద్గీత ఆడియో ను రూపొందించడమే తన లక్ష్యమని ప్రఖ్యాత గజల్‌గాయకుడు, దేవాలయాల పరిక్షణ సమితి నేత మ్యాస్ట్రో డాక్టర్ కేశిరాజు శ్రీనివాస్ వెల్లడించారు. ఇప్పటికే 25 భాషల్లో రికార్డింగ్ పూర్తి అయ్యిందన్నారు. శ్రీమద్భగవద్గీత యూట్యూబ్ , ఇతర మాధ్యమాల ద్వారా ఉచితంగా వినవచ్చునని, పల్లె పల్లె కు, గుండె గుండె కు , ఖండఖండాతరాలకు గీతను చేర్చాలన్నదే నా ఆశయమని శ్రీమద్భగవద్గీత తెలుగు ఆడియో లోకార్పణ సభలో డా.గజల్ శ్రీనివాస్ అన్నారు. తన స్వస్థలమైన పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గీత ఆవిష్కరణ సభలో డా గజల్ శ్రీనివాస్ తండ్రి కేశిరాజు నరసింహారావు (93) చేతుల మీదుగా డా.గజల్ శ్రీనివాస్ స్వరపరిచి, గానం చేసిన శ్రీమద్భగవద్గీత ఆవిష్కరణ జరిగింది.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)
15/PROC/MAU61-OPOMOCOMM/14/2025-JDC, Dt:11.04.2025
E-Procurement Short Tender Notice
Name of the Work: Procurement of SONY ILCE-7RM5 Camera, SONY SEL24-70MM GMASTER II-LENS, SONY 70-200MM GM II-LENS and related Accessories for Communication Department.
The bids can be downloaded on AP e-procurement portal from 12.04.2025 to 15.04.2025 up to 14:00 Hrs. Due date for submission of Bid 15.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 15.04.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
PUB/0388
ఇ-వేలం నోటీస్ నం. BZA-01-2025, తేది: 09/04/2025
విజయవాడ డివిజన్‌లో ఇతర NFR కాంట్రాక్టుల యొక్క అవార్డింగ్ కొరకు IREPS www.ireps.gov.in యొక్క 'E- వేలం లీజింగ్' నమూనా ద్వారా ఇ-వేలం కొరకు కంపెనీలు/సంస్థలు మరియు పద్దెనిమిది సంవత్సరాలు యొక్క వయస్సు పైన ఉన్న భారతీయ పౌరులను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారు భారత రాష్ట్రపతి తరపున ఆహ్వానిస్తున్నారు. ఇ-వేలం షెడ్యూల్ ఈ క్రింది విధంగా వివరించబడుతోంది.

| కాంట్రాక్ట్ యొక్క రకం | వేలంలో ఆఫర్ చేయబడిన లాట్స్ యొక్క నం. | వేలం షెడ్యూల్ తేదీ మరియు తెరచు సమయం |
|---|---|---|
| పార్కింగ్ | పార్సిల్ కార్యాలయంలో రాజమండ్రి జనరల్ టూ వీలర్ కోసం పార్కింగ్; గుడివాడ జనరల్ టూ వీలర్; తాడేపల్లిగూడెం; జనరల్ టూ వీలర్స్; రాజమండ్రి - జనరల్ టూ వీలర్స్ కమ్ ప్రీమియం టూ వీలర్స్ మరియు జనరల్ ఫోర్ వీలర్స్; పాలకొల్లు - జనరల్ కమ్ ప్రీమియం ద్విచక్ర వాహనాలు మరియు సాధారణ నాలుగు చక్రాల వాహనాలు; మరియు విజయవాడ ప్రీమియం కమ్ జనరల్ టూ వీలర్స్ మరియు జనరల్ ఫోర్ వీలర్స్ తారాపేట సమీపంలో ఉన్నాయి. | 17/04/2025 11.00 గం.లు |
| Misc-Static-సర్వీసెస్-వాటర్ వెండింగ్ మెషీన్‌లు | ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, కాకినాడ టౌన్, కాకినాడ పోర్ట్, సామర్లకోట, అన్నవరం, తుని మరియు అనకాపల్లి రైల్వే స్టేషన్లలో క్లస్టర్ స్టేషన్ల యొక్క ప్లాట్‌ఫారంలపై వాటర్ వెండింగ్ మెషీన్‌ల యొక్క స్థాపన, ఆపరేషన్ మరియు నిర్వహణ. | 17/04/2025 15.00 గం.లు |
| | గూడూర్, నెల్లూరు, కావలి, సింగరాయకొండ, ఒంగోలు, చీరాల, బాపట్ల మరియు తెనాలి రైల్వే స్టేషన్లలో క్లస్టర్ స్టేషన్ల యొక్క ప్లాట్‌ఫారంపై వాటర్ వెండింగ్ మెషీన్‌ల యొక్క స్థాపన ఆపరేషన్ మరియు నిర్వహణ. | 17/04/2025 15.00 గం.లు |
| చెల్లింపు మరియు వినియోగించే టాయిలెట్‌లు | 1) కాకినాడు, 2) కాకినాడ టౌన్, 3) గుడివాడ, 4) రాజమండ్రి, 5) విజయవాడ-తూర్పు సర్క్యులేటింగ్ ఏరియా మరియు 6) విజయవాడ పార్సిల్ ఆఫీసు దగ్గర. | 23/04/2025 11.00 గం.లు |
| క్లాక్ రూమ్ | 1) సామర్లకోట | 23/04/2025 11.00 గం.లు |
| ముందు చెల్లించిన AC వెయిటింగ్ హాల్ | 1) విజయవాడ | 23/04/2025 11.00 గం.లు |

IREPS అప్లికేషన్ (www.ireps.gov.in)లోని E-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో పైన పేర్కొన్న E-వేలం తేదీల సమయ స్లాట్‌లు అందుబాటులో ఉన్నాయి. దయచేసి గమనించండి మరియు తదనుగుణంగా వేలంలో పాల్గొనండి.
A0490 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
PUB/0370
ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)
భారత రాష్ట్రపతి తరపున CE/C/Plg & Sy/SC నిర్మాణ సంస్థ, SC రైల్వే, సికింద్రాబాద్ వారు ఈ క్రింది పనుల నిమిత్తం ఇ-టెండర్ కోరుతున్నారు. క్ర.సం.: 1 నిట్ నం: 07-CAO-C-SC-2025, తేది: 09.04.2025, పని యొక్క పేరు: SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- నిజామాబాద్ స్టేషన్ వద్ద అదనపు ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయడం మరియు అదనపు లూప్‌లైన్ ఏర్పాటు కొరకు, యార్డ్ ఏర్పాట్ల రీమోడలింగ్ నిమిత్తం ప్రస్తుతం ఉన్న బ్రిడ్జ్‌లు, అప్రోచ్ రోడ్లు వగైరా విస్తరణ, ప్లాట్‌ఫారం యొక్క నిర్మాణం, రైల్స్ యొక్క వెల్డింగ్, ట్రాక్ లింకింగ్ మరియు వేయుట, మట్టి పని రూపొందించడం పనులు. వివరాలు: అంచనా ధర: రూ.34,19,43,602.41, బయానా: రూ.18,59,700.00. పూర్తి చేయు కాలం: 18 (పద్దెనిమిది) నెలలు. తెరచు తేది: 01.05.2025 15.00 గం.లు)
i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్‌సైట్ https://ireps.gov.inకు దయచేసి లాగిన్ అవ్వండి.
ii) టెండర్‌దారులు వారి ఆఫర్‌లు ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు కాలంలో టెండర్ ముగింపుకు ముందు పీరియడ్ పదిహేను రోజులలో దాఖలు చేయవలెను.
iii) టెండర్ దాఖలు పీరియడ్ యొక్క ఆరంభం యొక్క తేదీ వరకు ఏవైనా సవరణలు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ అయినవి) టెండర్‌దారులు పరిశీలించుకొనవలెను.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/ నిర్మాణం/సికింద్రాబాద్

బహిరంగ టెండర్ ప్రకటన నం. B-E29-TRD-TNDR-01-2025-26 తేది: 09.04.2025 PUB/0375
IREPSలో దిగువ సంతకందారునిచే క్రింది పనుల నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి.
టెండర్ నం. B-E29-TRD-TNDR-01-2025-26. పని పేరు: విజయవాడ డివిజన్-GDR-BZA సెక్షన్‌లో భద్రతకు సంబంధించిన OHE స్ట్రక్చర్‌ల రీస్పానింగ్. సుమారు విలువ (రూ): రూ.2,50,84,705.50. పూర్తి చేయు కాలం: 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ: (బయానా) రూ: 2,75,400/-. ముగింపు తేది: 30.04.2025 15.00 గం. వద్ద. క్ర.సం.1-టెండర్ ఫారం ధర (రూ): నిల్.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ

టెండర్ నం. GTL-EM-02-2025-26 తేది: 09.04.2025 PUB/0376
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనుల నిమిత్తం ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం. GTL-EM-02-2025-26. పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-3 సంవత్సరాల కాలానికి గుంతకల్, OCC బిల్డింగ్‌లో AC ప్లాంట్స్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ: రూ.28,44,619.00/-.
ముగింపు తేదీ మరియు సమయం: 30.04.2025 15.00 గం. వద్ద.
టెండర్ బిడ్డింగ్‌కు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క ఏవైనా సవరణ ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడుతుంది. టెండర్ డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి టెండర్‌దారులు ఉచితంగా డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును. గమనిక: ఈ ఇ-టెండర్‌లో బిడ్/పాల్గొనటానికి టెండర్‌దారునికి చెల్లుబాటు కలిగిన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) తప్పక కలిగి ఉండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./ టెండర్ ప్రకటన/01/2025-26 PUB/0377
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనుల నిమిత్తం ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం. GTL-TRD-29-eTN-01-2025-26. పని పేరు: DMM-PAK సెక్షన్‌లో 120 TKM (DMM (మినహాయింపు)-MCU (కలుపుకొని) యొక్క గుంతకల్ డివిజన్ అవుట్ సోర్సింగ్. సుమారు విలువ: రూ.1,09,39,114.20/-. బయానా: రూ.2,04,700/-.
ముగింపు తేదీ మరియు సమయం: 02.05.2025 15.00 గం. వద్ద
గమనిక:
1. టెండర్‌దారులు ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్ కొరకు మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. సవరణ ఏవైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడుతుంది.
A0469 సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.

వార్త

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.

-తిరుక్కురళ్

# పౌష్టికాహార లేమి!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైశాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో చెబుతున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లోదాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టినా ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈభూమ్మీద పుట్టినవారికి ఎవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వకపోవడం కూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందకే వస్తుంది. అందుకోసం కొత్తగా పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు ఉన్నపథకాలను ఏ మేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారో పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలువెలుగులోకి వస్తాయి. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నో సార్లు వెలుగు చూసినా పటిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతుందనే చెప్పొచ్చు. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషక ఆహార సమస్య అధికంగాఉంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతుభారత్‌లో ఉన్నారనే విషయం అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈలోపాన్ని అధిగమించేందుకు పాలకులు ఏమీచేయడంలేదని చెప్పడంలేదు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఉద్యోగులు, స్వచ్ఛంద సేవాసంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయి. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు,తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధిపథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారాఎన్నో కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. పోషకాహార లక్ష్యంగా పని చేయాలని అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిస్థాయిలోఆ దిశగా అడుగులు వేయాలని తెలంగాణ పంచాయతీరాజ్,మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క గురువారం జరిగిన ఉన్నతాధికారుల సమీక్షాసమావేశంలో ఆదేశాలిచ్చారు. రాబోయే రోజుల్లో అంగన్‌వాడీ సెంటర్లకు గ్రేడింగ్ ఇస్తామని మంచి ఫలితాలు సాధించిన సెంటర్లకు సిబ్బందికి,అధికారులకు అవార్డులు ఇస్తామని కూడా ప్రకటించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరఅయ్యే సరుకుల్లో నాణ్యతలోపిస్తే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని మంత్రి హెచ్చరించారు. ఒక్క తెలంగాణనే కాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఆమాటకొస్తే అనేక రాష్ట్రాల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయినా భారత్‌లో ఈసమస్య ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022ప్రపంచ ఆకలి సూచీలో 121 దేశాల్లో భారత్ 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహార లోపంకారణంగానే ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలు,చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపుముప్పైశాతానికి పైగా వయసుకు తగినఎత్తుకు పెరగడంలేదు. మరో పంతొమ్మిదిశాతం ఎత్తుకు తగినబరువు ఉండడంలేదు. ముప్పైరెండుశాతం పిల్లల ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, అసోం, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఈపౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికలనుండి యాభైఏళ్లలోపుఉన్న మహి ళలల్లో దాదాపు యాభైఏడుశాతం రక్తహీనతతో బాధపడు తున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా పోషకాలుకలిగినబియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తామని ప్రధాని ప్రకటించారు. 2030నాటికే పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహారాన్ని నియంత్రించేందుకు మూడువేల కోట్ల రూపాయలకుపైగా వ్యయంతో ప్రత్యేక పథకాన్ని ఒడిశా ప్రభుత్వం తీసుకువచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మొన్న ఉగాది నుంచి సామాన్యుల నుంచి నిరుపేదలు ఇష్టపడే సన్నబియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం పట్ల సన్నజనం ఎంతోసంతోషం వ్యక్తంచేస్తున్నది. గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారావస్తున్న దొడ్డుబియ్యాన్ని తినలేక ఐదు, పదిరూపాయలకు కిలో అమ్ముకునేవారు. దళారులకు ఇది ఒకవరంగా మారిపోయి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారు. పథకాలు,ఉద్దేశాలు అన్నిసక్రమంగా ఉన్నా సంతృప్తి కల్పించేవిధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలావరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా చూసినా గతదశాబ్దకాలంగా భారత్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరతలేదు. రికార్డుస్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ఈపరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాలను సవరించి పర్యవేక్షణను మరింత పటిష్టం చేస్తే కొంతవరకైనా లక్ష్యాన్ని చేరుకుంటాం.

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



ఎలియట్

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్

# ప్రజావాక్కు



### సమాఖ్య స్ఫూర్తికి పట్టం కట్టిన సుప్రీంతీర్పు

**తమిళనాడు** గవర్నర్ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాల్ని చట్టవ్యతిరేకమంటూ సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు చారిత్రాత్మకం. ఆయన తొక్కిపెట్టిన పదిబిల్లులను ఆమోదించినట్టుగానే భావిస్తూ తీర్పునివ్వడం సరైనచర్య. ముందు ముందు అలా తొక్కిపెట్టే అవకాశాల్ని తగ్గిస్తూ గవర్నర్ విధులకు అవసరమైన పరిమితుల్ని విధించడం కూడామంచిదే. గవర్నర్ స్థానానికి పెద్దరికం కట్టబెడుతూ,రాజ్యాంగం అస్పష్టంగా వదిలివేసిన లక్ష్మణ రేఖల్ని నేడు న్యాయస్థానం దిద్ది బాగా కనబడేట్టు చేయాల్సిరావడం రాజకీయాల పుణ్యమే. మన దేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్యవ్యవస్థ. ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారా సాగే ప్రజాపాలన. వారి అభీష్టం మేరకు, వారు చేసే చట్టాలు అమల్లోకిరావాలి. ఇక్కడ రాష్ట్రపతి, గవర్నర్లది కేవలం నామమాత్రపుపాత్ర. అయితే దానికి రాజకీయవాసనల్నిఅంటగట్టేప్రయత్నాలతోనేచిక్కులొస్తున్నాయి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### మామిడి రైతులను ఆదుకోవాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ఆకాలంలో పడుతున్న వర్షాలు, గాలి వానకు మామిడి కాయలు రాలుతున్నాయి. దీంతో మామిడి రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పండించిన మామిడి కాయలు నేలపాలు కావడంతో పెట్టిన పెట్టుబడులు రాకా అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మామిడి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### అనాథ విద్యార్థులు

**తెలంగాణ** రాష్ట్రంలో వివిధ కారణాల చేత తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్థుల విద్యాభివృద్ధికిగాను ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి కల్పించాలి. ఫీజులను ప్రభుత్వం మినహాయించాలి. మరికొన్ని అనాథ సంక్షేమ హాస్టళ్లనుప్రారంభించాలి. 18సంవత్సరాలు లోపు ఉన్న విద్యార్థులకు ప్రత్యేకమైన అనాథ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. తల్లిగాని తండ్రిగాని ఇద్దరిలో ఒకరు సంరక్షకులుగా ఉన్నవారిని కూడా గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం ప్రత్యేక బోధన వసతి ఏర్పాటు చేయాలి. విద్యతోపాటుగా బట్టలు పుస్తకాలు నోట్స్ సరఫరా చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### కేంద్రం చర్యలు తీసుకోవాలి

**తమిళనాడు** ప్రభుత్వం ఆమోదించిన పది ముఖ్యమైన బిల్లులను ఆరాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి గారు తన దగ్గర కొంత కాలం ఉంచుకొని వాటిని సుప్రీం కోర్టుకు పంపడం బహుశ మన ప్రజాస్వామ్య చరిత్రలో ఇదే మొదటిసారికావచ్చు. ఒక పక్క ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. మరోపక్క రాజ్యాంగ విధులను కాపాడే గవర్నరు ఇలాఏవో కారణాలతో పరస్పర విరుద్ధంగా ప్రవర్తించడం వలన పరిపాలన కుంటుబడడం, ప్రజలు ఇబ్బంది పడడం జరుగుతుంది. గతంలో కూడా ఈ గవర్నరు ఉభయ సభలను ఉద్దేశించి ప్రభుత్వం రాసిన పత్రాలను వక్రీకరించి చదవడం, సభ నుండి వాకౌట్ చేయడం కూడా జరిగింది. రాష్ట్రప్రభుత్వం రెండవసారి పరిశీలించి పంపిన బిల్లులమీద గవర్నరం ఆమోదముద్ర వేయాలని రాజ్యాంగం చెబుతోంది. సుప్రీంకోర్టు తీర్పుగవర్నరు పదవికిచెంప పెట్టులాంటిది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా పనిచేయకూడదు. రాజ్యాంగ పరిరక్షణే గవర్నర్ల విధి అని పదేపదే చెప్పనక్కరలేదు.

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### వయోపరిమితి పెంచాలి

**ఏడు** సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడంతో ఎంతో మంది అభ్యర్థులు నిర్ణీత వయసుమీరి డిఎస్సి రాసేందుకు దూరమవుతున్నారు. కొత్త ప్రభుత్వం ప్రకటించనున్న డిఎస్సిలో అభ్యర్థులందరికీ న్యాయం జరిగేలా జనరల్ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిని యాభై యేళ్లకు, మిగతా వెనుకబడిన కులాల వారికి యాభై ఐదేళ్ల వరకు పొడిగించాలి. వయో పరిమితి పెంచితే నిరుద్యోగ సమస్యనుకూడా కొంతవరకు తగ్గించవచ్చు. రాష్ట్రంలో నిరుద్యోగులసంఖ్య పెరుగుతున్నది. నిరు ద్యోగ సమస్యకు అడ్డుకట్ట వేయాలంటే కొంత వరకు వయోపరిమితిని సడలించాలి. వయో పరిమితి సడలింపు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి.

-టి. రమణారావు, అక్కరాపల్లి

### యువ నేతకు అవకాశం ఇవ్వాలి

**నిత్యం** పని వత్తిడిలో ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిద్యా శాఖా మంత్రిగా ఉండడం సమంజసం కాదు. విద్యా శాఖ మీదే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది. విద్యా శాఖను ఉన్నత విద్యావంతుడైన యువనేతకు అప్పగించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రజాచైతన్యమే పరిష్కారం

**సినిమా యాక్టర్‌లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలో ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను, ప్రజలకు వారు అందిస్తున్న వినోద విజ్ఞానాన్ని విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలచి వలనా పార్టీకి ఓటువేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. రాజకీయరంగం రానురాను కలుషితమైపోతున్నది. ప్రజాసేవ, నీతి నిజాయితీ నిస్వార్థం, నిష్పక్షికత లాంటివి దూరంమైపోతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు కన్పించడంలేదు..**

దామెర్ల సాయిబాబ

పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారనే చాణక్యనీతిని విస్మరించలేం. ప్రజాసంక్షేమంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆనాడే చాణక్యుడు హెచ్చరించారు. అప్పట్లో రాజులు కూడా వ్యాపారంగంలో ప్రవేశిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ప్రతిపాదనను చాణక్యుడు పూర్తిగా వ్యతిరేకిస్తూ అదే జరిగితే అందులో అక్రమాలకు, అవకతవకలకు ఎవరు అడ్డుపడతారు? ఎవరు నియంత్రిస్తారు? అంటూ అభ్యంతరం వ్యక్తంచేశారు. అదే జరిగితే ప్రజలు బికారులు అవుతారని చాణక్యుడు స్పష్టంచేశారు. అది అప్పటికీ,ఇప్పటికీ అక్షరసత్యం. రాజులు పోయారు. రాజరికాలు అంతరించాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయ్యారు. ప్రజారక్షణతోపాటు సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ప్రవేశపెట్టి ప్రజా అవసరాలను తీర్చేందుకు, పర్యవేక్షించేందుకు నిబంధనలను, చట్టాలను రూపొందించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలా కాలం పాటు రాజకీయ నేతలు వ్యాపారాల్లో భాగస్వాములు అయ్యేవారు కాదు. కాంట్రాక్టులు ముఖ్యంగా మద్యం వంటి వ్యాపారాలకు దూరంగా ఉండేవారు. వ్యాపారాల్లో కల్తీ, అవినీతి, అవకతవకలు జరిగితే అవి చుట్టుముట్టి తమ రాజకీయ జీవితానికి పరిసమాప్తం పలుకుతాయనే భయం ఉండేది. చట్టపరంగా కూడా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలను మన రాజ్యాంగ నిర్మాతలు విధించారు. కానీ పరిస్థితులు మారిపోయాయి. లాభసాటిగా ఉన్న వ్యాపారాల్లో పరోక్షంగానో, పత్యక్షంగానో కొందరు రాజకీయ నాయకులు భాగస్వామ్యులౌతున్నారు. అసలు రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే రాజకీయ నాయకులు కనుమరుగైపోయారు. ఎన్నికల వ్యయం కూడా అంచనాలకు అందకుండా పెరిగిపోయింది. పెట్టుబడి, తిరిగి సంపాదన, మళ్లీపెట్టుబడి సంపాదన అన్నట్టుగా రాజకీయాలు ఒక విషవలయంగా మారిపోయాయి. తెలుగురాష్ట్రాల్లో కానీ, దేశంలోకానీ పెరుగుతున్న అవినీతికి ప్రధానంగా కారణాల్లో ఇదికూడా ఒకటి. ఏ కుంభకోణాన్ని అయినా తీసుకోండి పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏదో ఒక రాజకీయ నాయకుడికి సంబంధం ఉంటున్నది. అందులో కొన్ని మాత్రమే బయటకు వస్తున్నాయి. వెలుగు చూసిన ఆ కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టినట్లు బయటపడినా బాధ్యులైన నేతలను జైళ్లకు పంపినా దోచుకున్న డబ్బులు తిరిగి రాబట్టు కోలేకపోతున్నారు. ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న కల్తీ భూతం గురించి అందరికి తెలిసిందే. పెట్రోల్‌నే తీసుకుందాం. ఎంత పెద్దఎత్తున కల్తీ జరుగుతున్నదో జగమెరిగిన సత్యం. పెట్రోలులో కల్తీ వల్ల వినియోగదారుడికి జరుగుతున్న నష్టం గురించి అటుంచితే కాలుష్యం ఎంతగా వెదజల్లుతున్నదో, ఎన్నో కోట్ల మంది ప్రజల ఆరోగ్యాన్ని బలితీసుకుంటున్నదో అంచనాలకే అందదనే విషయం వైద్యనిపుణులే అంగీకరిస్తున్నారు. ఆ పెట్రోల్ బంక్‌లు ఎవరివి? ఎవరు పేరుమీద నడుస్తున్నాయి? వెనుక ఉన్న పెద్దలు ఎవరు? ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియని విషయాలు ఏమీ కావు. అంతా బహిరంగ రహస్యమే. ఇక కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పథకాల పనుల్లో కాంట్రాక్టర్లు ఎవరు? ఏ రాజకీయ నాయకుడికి ఏయే కాంట్రాక్టులు ఉన్నాయో తెలియని విషయాలు ఏమీ కావు. లాభసాటిగా ఉన్న గోదాముల కేటాయింపులనే తీసుకోండి ఎవరి పేరు మీద ఉన్నాయో జగమెరిగిన సత్యమే. ఢిల్లీ లిక్కర్ స్కామ్ భాగోతంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలే కాదు కేసులు కూడా నమోదయ్యాయి. కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మరొకపక్క చీప్‌లిక్కర్ ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యంగా ఈ ప్రభావం విద్యారంగంపై పడడం కూడా ఆందోళనకరం. ఇది ఇప్పటికిప్పుడు మొదలైందని చెప్పడం లేదు. ఏనాడో మొదలై రానురాను విస్తరిస్తుండడం ఆందోళనకరం. తమ వ్యాపారాల కోసం కొందరు నేతలు నైతిక విలువలకు తిలోదకాలిస్తూ రాత్రికిరాత్రే పార్టీలు మారుస్తున్నారు. నిబంధనలు గాలికి వదిలి కప్పదాట్లకు పాల్పడుతున్నారు. వారికి కావల్సింది వారి వ్యాపారాభివృద్ధి, ఆస్తుల పరిరక్షణే ధ్యేయం. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. పేర్లు రాసి వారిని ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ పార్టీ అధికారం కోల్పోగానే క్షణం ఆలోచించకుండా అధికారంలో ఉన్న పార్టీలోకి దూకే పెద్దలెందరినో చూస్తున్నాం. ఇలాంటి ఫిరాయింపుదారులను, నియోరిచ్ కుబేరులను వ్యాపారులను పార్టీలు కూడా రెడ్‌కార్పెట్ పరిచి ఆహ్వానించి అందలమెక్కిస్తున్నాయి. ఆ పార్టీ ఈపార్టీ అని కాదు దాదాపు అన్ని పార్టీలదీ ఇదే పరిస్థితి. వారి కుటుంబ సభ్యులను కూడా తమ వారసులుగా రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీలోనే ఉండి ఏళ్లతరబడి పార్టీ జెండామోస్తున్న కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతామని అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల కొన్ని రాజకీయ పార్టీల నేతలవైఖరి. శిక్షణా తరగతులు అంటారు. రాస్తారోకోలు అంటారు. ఛలో కార్యక్రమాలు అంటారు. సమావేశాలకు, సభలకు జనాన్ని తరలించుకురావాలంటారు. తీరా ఎన్నికల్లో లేక ఏదైనా పదవుల ఎంపిక సమయంలో ఈ ఫిరాయింపుదారులు నియోరిచ్ కుబేరులు ప్రత్యక్షమై తన్నుకుపోతున్నారు. పైకి ఏమన లేకపోయినా జీతభత్యం లేని సేవలు ఎన్నాళ్లనే వారిసంఖ్య పెరిగిపోతున్నది. అందుకే కొన్ని పార్టీల్లో దిగువస్థాయి కార్యకర్తలు, రెండూ, మూడు స్థాయి నాయకులు తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలు గుర్తించకపోతారా? ఏదో ఒక పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూ ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. దీనికితోడు ఇటీవల కాలంలో సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. గతంలో లేదనికాదు, రానురాను పెరిగిపోతుండడం కొందరు నాయకులుసైతం అయోమయంలో పడుతున్నారు. పొరుగునున్న తమిళనాడులో చూస్తున్నాం. తమిళ రాజకీయాలన్నీ సినిమా రంగం చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నాయి. కేంద్ర పెద్దలు కూడా వారిని ఎలా ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో మునిగితేలుతున్నారు. తెలుగురాష్ట్రాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న వ్యతిరేకతతో తన సినీ గ్లామర్‌ను కలగలిపి ప్రజాభిమానం సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు ఎన్టీరామారావు. అంతకుముందు కానీ, ఆతర్వాత కానీ ఎంతోమంది సినిమా రంగానికి సంబంధించిన వారు రాజకీయాల్లోకి వచ్చినా తమ పరిధిలో వ్యవహరించేవారు. తమ వారసుల భారంప్రజలపై మోపలేదు. ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీనటుడు కొంగర జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినీ గ్లామర్‌ను ఉపయోగించుకొని రాజకీయాల్లోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి'ని ఆయన పద్య రూపంలో అనువదించారు. సాహితీ రంగంలో ఆయన ప్రావీణ్యతను, విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నేత కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యం చేసుకొని టిక్కెట్టు కేటాయించారు. జగ్గయ్య రాజకీయరంగ ప్రవేశం ఆనాడు ఎలాంటి హంగామా జరగలేదు. అలాగే పదవీకాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తమ వారసులుగా తమ కుటుంబ సభ్యులను ఎవరినీ ఆ ప్రాంత ప్రజల నెత్తిపై పెట్టేందుకు ప్రయత్నించలేదు. తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌ను రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అగ్రనటులు అటుంచి ప్రజల్లో కొద్దోగొప్పో పేరున్న చిన్నాచితక నటులను కూడా ప్రజలను ఆకర్షించడంలో ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయ పార్టీలు పోటీపడుతుండడం దురదృష్టకరం. సినిమా యాక్టర్‌లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలో ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను, ప్రజలకు వారు అందిస్తున్న వినోద విజ్ఞానాన్ని విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలచి వలనా పార్టీకి ఓటువేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. రాజకీయరంగం రానురాను కలుషితమైపోతున్నది. ప్రజాసేవ, నీతి, నిజాయితీ, నిస్వార్థం, నిష్పక్షికత లాంటివి దూరంమైపోతున్నాయి. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు కన్పించడంలేదు. ●

# ఒక్క మాట

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

బుగ్గన మధుసూదనరెడ్డి,

అసలే ఈ మధ్యకాలంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడంతో తీవ్ర ఇక్కట్ల పాలు అవుతున్న పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాలపై గ్యాస్ సిలిండర్ ధర మోత, వడ్డన రూపంలో మరో గుది బండను మోపారు కేంద్ర ప్రభుత్వం వారు. గ్యాస్ సిలిండర్ ధరను తప్పనిసరి పరిస్థితుల్లో ఏ 5 రూపాయలో, 10 రూపాయలో పెంచితే పర్వాలేదు. కానీ ఏకంగా 50 రూపాయలు పెంచడంతో 860 రూపాయలు వున్న గ్యాస్‌సిలిండర్ ధర 910 రూపాయలు చేరుకోవడమే కాదు డోర్ డెలివరీతో 960 రూపాయలకు చేరుకోవడంతో ఒక్కసారిగా పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజల గుండెల్లో గుణపాలు దిగినట్లయింది. దీంతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది గ్యాస్ కనెక్షన్ వున్న వారి తలపై పెనుభారం పడనుంది. ఇదివరకు సైతం కేంద్రప్రభుత్వం వారు ఇలాగే గ్యాస్ సిలిండర్ ధరను పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల జీవితాలతో ఆటలాడుకున్న వైనం మనందరికీ తెలిసిన విషయమే. అయితే ఏ మాత్రం జాలి, దయ, కరుణ చూపించకుండా మరో మారు 50 రూపాయల మేర కేంద్రప్రభుత్వం వారు గ్యాస్ సిలిండర్ ధరను పెంచి పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారిని కొంత మేర దెబ్బతీశారు అనే మాట సత్యదూరం కాదు. దీనికి తోడు కేంద్రప్రభుత్వం వారు సిలిండర్ పై కేవలం రూ.44.62 మాత్రమే సబ్సిడీ ఇస్తుండటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఎందుకంటే కూలి పనులకు వెళ్లే కుటుంబాలు సైతం గ్యాస్‌ను వినియోగిస్తూ వంటలు తయారు చేసుకుంటున్న నేపథ్యంలో ఈ గ్యాస్ సిలిండర్ ధర బాదుడుతో వారిపై మరింతగా పెనుభారం




పడనుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏదిఏమైనా కేంద్రప్రభుత్వం వారు కంకణం కట్టుకొని మరీ ఇలా గ్యాస్ సిలిండర్ ధరను దశల వారీగా పెంచుకుంటూపోతే అల్ప ఆదాయం మాత్రమే గల పేద,సామాన్య, మధ్యతరగతి వర్గాలు ఒక్కసారిగా కూదేలు అయ్యే ప్రమాదం పొంచి వుంది. అసలే నిత్యావసర వస్తువుల ధరలు అడ్డు, అదుపు లేకుండా పెరగడం మూలాన పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారు అయితే మూడు పూటలా తిండి తినాలంటేనే బెంబేలు పడిపోయే దయనీయ స్థితి ఉత్పన్నమవుతున్నది అనే మాట సత్య దూరం కాదు. ఏమైనా ఇప్పటికయినా కేంద్రప్రభుత్వం వారు నిద్రాణావస్థ నుండి మేల్కొని మానవతా దృక్పథంతో ఆలోచించి పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరను తక్షణమే యుద్ధప్రాతిపదికన తగ్గించి పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల వారికి కాస్తంతా వెసులుబాటు కల్పించాల్సిన గురుతర బాధ్యత ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం వారిదే. ఎందుకంటే గరీబ్ హటావో దేశ్ బచావో అనే నీతి సూత్రానికి కేంద్రప్రభుత్వం వారు కట్టుబడి,ఒక మెట్టు క్రిందకు దిగి వచ్చి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించకపోతే మాత్రం పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను అత్యంత బలవంతంగా, అజమాయిషీతో నామ రూపాల్లేకుండా చేసిన ఘనతను కేంద్రప్రభుత్వం వారు తమ సొంతంచేసుకోవడం తథ్యం. పెంచినగ్యాస్ సిలిండర్ ధరను తక్షణమే కేంద్రప్రభుత్వం వారు తగ్గించి పేద, సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలనుఆదుకోవాలి. లేకపోతే వారి విలువైన జీవితాలు అధోగతి పాలే. ఒక వైపుఏమో నిత్యావసర వస్తువుల ధరలు అదుపు తప్పడం మరోవైపు గ్యాస్ సిలిండర్ ధర తన విశ్వరూపం చూపడం వెరసివారి ఎంతో అమూల్యమైన జీవితాలు ఇక నరకప్రాయమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ●

# గ్రూప్1 పోరాటం రావణ కాష్టం

సంపతి రమేష్

రాష్ట్రంలో ఉన్నతమైన పరిపాలన ఉద్యోగంగా గ్రూప్ 1ను భావిస్తారు. మెజార్టీ నిరుద్యోగులు ఆ సర్వీస్ సాధించాలని కృషి చేస్తుంటారు. ఈ క్రమంలో మూడేళ్ల కింద వేసిన గ్రూప్ 1 నోటిఫికేషన్ అనేక అవాంతరాలను ఎదుర్కొంటూ గత ఏడాది మెయిన్స్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ సెలక్షన్‌లో సామాజిక న్యాయానికి విరుద్ధంగా జీవో 29ను తీసుకురావడం జరిగింది. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం జరిగింది. కోర్టులో కేసులు కూడా వేయడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకెళ్లి మెయిన్స్ పరీక్ష నిర్వహించింది. ఇప్పుడు మెయిన్స్ పరీక్ష అనంతరం తుది ఫలితాలు విడుదల చేసింది. ఇక్కడ కూడా గందరగోళ పరిస్థితులను నెలకొన్నాయి. పరీక్ష ఫలితాల్లో దాదాపు 80 నుంచి 90 శాతం వరకు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అధిక మార్కులు రావడం జరిగింది. వారికే సర్వీస్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తెలుగు మీడియం విద్యార్థులలో కేవలం 10 నుంచి 20 శాతం వరకే సర్వీస్ వచ్చే విధంగా మార్కులు వచ్చాయి. అంటే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో భారీ లోటుపాట్లు జరిగాయని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు హైకోర్టులో కేసులు కూడావేశారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీస్తుంది. అంతేకాకుండా భారీ స్కాం కూడా జరిగిందని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరి దీనంతటినిచూస్తే అసలు గ్రూప్ 1 నియామకంలో పారదర్శకత ఏ మేరకుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు గ్రూప్ 1మెయిన్స్ రాసిన వేలాది మంది విద్యార్థులు నైరాశ్యంలోకి వెళ్లారు. దీని ప్రభావం తెలుగు మీడియం విద్యార్థులపై చాలాఉంది. ప్రతిష్టాత్మకంగా భావించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలో విద్యార్థులకు పెద్ద ఎదురు దెబ్బతగిలింది. ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ సెలక్షన్లో జీవో 29 తీసుకురావడమే దీనికి కారణం. ముఖ్యంగా జీవో 29తీసుకువచ్చి సామాజిక రిజర్వేషన్లకు తూట్లు పొడిచారు. దీని ద్వారా ముఖ్యంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగింది. వీరికి అదనంగా ఎలాంటి లాభం జరగలేదు. జీవో 29 ప్రభావం చివరకు మెయిన్స్ నుంచి తుది ఫలితాలపై కూడా పడింది. ఇక్కడ సామాజిక వర్గాల వారీగా సెలక్షన్స్ తగ్గిపోయాయి. ఓపెన్ అభ్యర్థులకు ఎక్కువ అవకాశాలు ఏర్పడ్డాయి. టాప్ 100లో ఎస్సీ ఎస్టీ సెలక్షన్స్ వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. బీసీలలో కూడా అంతగా లేరు. నాన్‌లోకల్ వారికి అవకాశాలు పెరిగాయి. ఇంత ప్రభావాన్ని చూపిన జీవో 29పై అటు ప్రభుత్వం, ఇటు కోర్టులలో చర్చకురాకపోవడం విస్మయంకలిగిస్తుంది. చట్టాలు, శాసనాల రాజ్యాంగ బద్ధతను ప్రశ్నించే కోర్టులు జీవో



29పై చర్చించకపోవడం అభ్యర్థుల్లో కోర్టులపై నమ్మకం సన్నగిల్లుతుంది. ఇప్పటికే జీవో 29రద్దు చేయాలని ఢిల్లీలో గత కొన్నిరోజులుగా విద్యార్థులు ధర్నా చేస్తున్నారు. కావున ఎన్నో రోజులుగా పోరాటం చేస్తున్న జీవో 29ను రద్దుచేసి పాత జీవో అయిన జీవో55 ప్రకారం మెయిన్ సెలక్షన్ లిస్ట్ తీయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే సామాజికన్యాయం చేకూరుతుంది. తెలంగాణప్రాంతంలో తెలుగు అధికారికభాషగా ఉంది. దాదాపు 40శాతంమంది విద్యార్థులు గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు తెలుగులో రాశారు. కానీ చివరికి ఫైనల్ సెలక్షన్ వచ్చేసరికి కేవలం 10నుంచి 20శాతం మాత్రమే తెలుగు మీడియం విద్యార్థులు ఎంపికయ్యే అవకాశం ఉండడం ఆందోళన కలిగిస్తుంది. మెజార్టీ ఇంగ్లీష్‌మీడియం విద్యార్థులు ఎంపిక కావడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ముఖ్యంగా ఇక్కడ మూల్యాంకనం సరిగ్గాజరిగిందా? జరగలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం మూడు నెలల సమయంలోనే 21వేలమంది విద్యార్థుల పేపర్లు ఎలా దిద్దారు అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కొందరు పక్కపక్కన ఉన్న విద్యార్థులకు ఒకేరకమైన మార్కులు రావడం, కొన్ని ఎగ్జామ్స్ సెంటర్లోనే అత్యధిక మార్కులు రావడం వంటి సంఘటన పలు అనుమానాలకు దారితీయడం జరుగుతుంది. వాస్తవ ఫలితాలను చూస్తే అదే కనబడుతుంది. నామమాత్రం రాసిన సగటు ఇంగ్లీష్ మీడియం అభ్యర్థికి వచ్చిన మార్కుల కన్నా ఎంతో విశ్లేషణాత్మకంగా రాసిన తెలుగుమీడియం అభ్యర్థులకు రాకపోవడం విస్మయం కలిగిస్తుంది. అంతేకాకుండా ఉర్దూమీడియంలో రాసిన 13మంది విద్యార్థుల్లో దాదాపు 6 నుంచి 7గురు విద్యార్థులకు సర్వీస్ వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. అసలు కొన్ని సబ్జెక్టులలో తెలుగు మీడియంలో మెటీరియల్ లభించడమేగగనంగా మారింది. ముఖ్యంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నెన్స్, పర్యావరణంలో సరైన మెటీరియల్ తెలుగులో ఇప్పటికీ లేదు. అలాంటిది ఉర్దూమీడియం వాళ్లకు ఎలాలభించింది? యూపిఎస్‌సి సివిల్ సర్వీస్ మెయిన్స్‌లో 50శాతం మార్కులు దాటడమే కష్టం. అలాంటిది టీజీపీఎస్సీ మూల్యాంకనంలో 60శాతం మార్కులు దాటడం లోపభూయిష్టమైన మూల్యాంకనానికి నిదర్శనం. మెయిన్స్ పరీక్ష అనేది అభ్యర్థుల జీవితాలను తీర్చిదిద్దే. అలాంటిది ఇష్టారీతిన జరిగిన మూల్యాంకనం వల్ల మెజార్టీ అభ్యర్థులు నష్టపోయారు. ముఖ్యంగా తెలుగు మీడియం వాళ్లకు తీవ్రనష్టం జరిగింది. భవిష్యత్తులో తెలుగులో గ్రూప్1 రాయాలంటే భయపడుతున్నారు. కావున ప్రస్తుతం విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఎందుకంటే ఒక 12 సంవత్సరాల తర్వాత గ్రూప్ 1 నోటిఫికేషన్ పడింది. మంచి పోస్టులతో వేసిన ఈ నోటిఫికేషన్‌లో ఉదారమైన మార్కులతో నాణ్యత లేని విద్యార్థులకు సర్వీసు అప్పచెపితే తీవ్ర నష్టం జరుగుతుంది. గ్రూప్ 1వంటి పరీక్షకు విలువ తగ్గిపోతుంది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుద్యోగుల పక్షాన నిలబడాలి. మంచి ప్రమాణాలతో మూల్యాంకన వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ●

# విద్యతోనే మహిళలు అభివృద్ధి సాధ్యం

**-బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్**

**బాపట్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:** విద్యతోనే మహిళలు అభివృద్ధి సాధిస్తారని గుర్తించిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు



తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం శుక్రవారం స్థానిక పట్టణంలోని చీలురోడ్డు సెంటర్ నందు జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశ నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు పలువురు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలు మరువలేనివని అన్నారు. మహిళలకు విద్య అవసరం లేదని చిన్నచూపు చూసే బ్రిటీష్ పరిపాలనలో మహిళల కొరకు పూలే పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు చెప్పి ఆమె ద్వారా తన ఇంటి నుంచి ఉద్యమాన్ని ప్రారంభించన్నారు. మహారాష్ట్రలోని తన ఇంట్లో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించిందని తెలిపారు. అక్షరాస్యతతోనే మహిళా అభ్యున్నతి సాధించగలరని గుర్తించి అనేక పాఠశాలలను ప్రారంభించారన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ మహిళల సాధికారత కొరకు 150 సంవత్సరాల క్రితమే మహాత్మా జ్యోతిరావు పూలే భారత్ లో ఉద్యమాలు ప్రారంభించిన తొలి యోధుడని అన్నారు. టీచర్ ఆరాధ్య దైవంగా మహాత్మా పూలే జ్యోతిరావుపూలే చరిత్రలో నిలిచిపోయారని ప్రశంసించారు. భర్త చనిపోగానే చితిలోనే మహిళలను కాల్చివేయడం వంటి సాంఘిక దురాచారాలను నిషేధించిన గొప్ప నాయకుడని అభివందించారు. బాల్య వివాహాలు, అంటరానితనం, మహిళలకు విద్య, రిజర్వేషన్లపై పోరాటాలు చేసిన గొప్ప యోధుడన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి స్ఫూర్తిదాయకుడని బాపట్ల శాసన సభ్యులు వేగేశ నరేంద్ర వర్మ, స్త్రీకి సమానత్వం రావాలని పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త పూలే నిలిచారన్నారు. మహాత్ముల పుణ్యఫలమే వెనకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, ఆర్డీవో పి గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిణి రాజా దెబోరా, బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు మోహన్ గౌడ్, చారువాక, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన నగర కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చెత్త డంపింగ్ పాయింట్ లు లేకుండా మెరుగైన పారిశుధ్య పనులు జరిగేలా ప్రజారోగ్య



కార్యదర్శులు, అధికారులు భాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ కంకరగుంట, బ్రాడీపేట, కోబాల్ట్ పేట, గోరంట్ల, అన్నపూర్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చుని, అందుకు పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాడీపేటలో డంపింగ్ పాయింట్ గమనించి, సదరు ప్రాంతంలో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్గించాలని, కమర్షియల్ సంస్థలు వేస్తె అపరాధ రుసుం విధించాలన్నారు. అలాగే డంపింగ్ పాయింట్స్ దగ్గర చెత్త పడకుండా కొన్ని రోజులు కార్మికులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రీన్ మ్యాట్ లేదా బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. అలాగే కంకర గుంట ఆర్యుబి దగ్గర విస్తరిస్తున్న రోడ్ పనులను పరిశీలించి పనులను వేగంగా చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా రాత్రి సమయంలో పనులు జరిగేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలి

**- ఇంచార్జి కమిషనర్ చంద్రశేఖర్**

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణ కోసం ఫ్రైడే డ్రైడే నిర్వహణతో ప్రజలకు అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆయన ఆదేశాల మేరకు శుక్రవారం రామకృష్ణాపురం,30వ వార్డు,బుడమేరు కాలవ ప్రాంతాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా




అక్కడ నివసిస్తున్న ప్రజలు వారి ఇళ్ళల్లో నీటి నిల్వలను శుభ్రం చేస్తూ ప్రతి ఫ్రైడే డ్రైడేగా నిర్వహించాలని, వారికి అవగాహన కల్పిస్తూ దోమలు పెరగకుండా యాంటీ లార్వా ఆపరేషన్లను నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం వల్ల ప్రజలు దోమ కాటు వల్ల అనారోగ్యం పాలవ్వకుండా ఉండవచ్చుని సిబ్బంది ప్రజలతో అవగాహన కల్పించారు. అంతేకాకుండా సైడ్ డ్రైన్‌లలో పూడికలు తీయడం,ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేయడం,కాలవ గట్ల వద్ద ఫాగింగ్ చేయడం వంటి యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించి దోమలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**తిరువూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సంఘ సంస్కర్త కులవివక్షపై పోరాడిన యోధుడు




మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా చదువులో రాణించాలని కృషి చేసిన పూలే సమ సమాజ స్థాపన కోసం అంటరానితనం నిర్మూలన కోసం పోరాడిన వ్యక్తిఅని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేసి సన్నచిన్నకారు రైతులను ఆదుకోవాలి

**ఎ కొండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎ కొండూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే రబీ సీజన్‌లోని ప్రతిధాన్యం గింజను కొనుగోలు చేసి సన్న చిన్నకారు రైతులను ఆదుకోవాలని ఎపి కౌలు రైతుల సం0 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ఎన్‌టిఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్,



జిల్లా నాయకులు ఎం వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందం శుక్రవారం కంభంపాడు, గొల్లమండల, కోడూరు తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటించారు. ధాన్యం పండించిన రైతులు, కౌలు రైతులతో ఈ బృందం మాట్లాడి ధాన్యం అమ్మకాల్లో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు అందచేశారు.

# కోట పుల్లారావు ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ వైసిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కోట పుల్లారావు మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షతను అన్యాయాన్ని రూపుమాపడానికి ఆయన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వారిఆశయాలను ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడవాలని వైసిపి ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు అన్నారు. ఈ సందర్భంగా కోట పుల్లారావు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అమరావతి వార్త

# రాష్ట్ర గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్,ఎస్పీ

**బాపట్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను శుక్రవారం చీరాల ఓడరేవు ఐటిసి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు జిల్లా ఎస్పీ తుషార్ డూడిలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. వ్యక్తిగత పర్యట మీద చీరాల ఓడరేవుకు విచ్చేసిన ఆయనను కలిసి జిల్లా అభివృద్ధి గురించి వివరించారు. అదే విధంగా జిల్లా ఎస్పీ శాంతిభద్రతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవం

**గుంటూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతోత్సవంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ,ఎమ్మెల్యే చంద్రగిరి ఏసురత్నం,ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి,నసీర్‌అహ్మద్,బూర్ల రామాంజనేయులు,జిఎంసి ఇన్‌చార్జి మేయర్ సజీలా,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు,ఆర్డిఓ ఎన్‌ఎస్‌కె ఖాజావలి,బిసి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.మయూరితో కలసి పాల్గొన్నారు.మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముఖ్యఅతిథి పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ అనాటి సమాజంలో సాంఘీక దురాచారాలు రూపుమాపడానికి మహిళా విద్యకు మహాత్మా జ్యోతిభా పూలే ఎనలేని కృషి చేశారన్నారు.హిందూ కళాశాల కూడలిలో మహాత్మా జ్యోతిభా పూలే,సావిత్ర బాయి పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసేలా రానున్న కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ అనాటి సమాజంలో ఉన్న బాల్యవివాహాలు,సతీసహగమనం,అంటరానితనం వంటి దురాచారాలను రూపుమాపడానికి కృషిచేసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిభా పూలే అన్నారు.తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అహ్మద్ మాటాల్డుతూ నవ సమాజ స్థాపన కోసం అనాటి సమాజంలో సంఘ సంస్కరణలకు,అసమానతలు తొలగించడానికి మహాత్మా జ్యోతిభా పూలే నిర ంతరం కృషిచేశారన్నారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిభా పూలే స్ఫూర్తితో సమాజంలో కుల సంకుచిత భావం రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు.జాతికి మార్గం చూపిన మహాత్మ జ్యోతిభా పూలే వంటి వారి జీవిత చరిత్రలు తెలుసుకొని వారి నుంచి స్ఫూర్తిని పొంది ఆయన ఆశయాలను ఆచరించడం ద్వారానే బడుగు,బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా బిసి భవన్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలన్నారు.దీనికోసం తనవంతుగా రూ.50వేలు విరాళంగా అందిస్తామని ప్రకటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు మంచి విజన్ ఉందని ప్రభుత్వం సహకారంతో మంచి బిసీ భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభా పూలే నాటి సమాజంలో సాంఘీక దురాచారాలు,అసమానతలు తొలగించడానికి,మహిళా విద్యకు కృషిచేసిన మహనీయుడు అన్నారు. మహాత్మ జ్యోతిభా పూలే దంపతులు విగ్రహాలు హిందూ కళాశాల సెంటరులో సముచిత ప్రాంతంలో వచ్చే ఏడాది పూలే జయంతి నాటికి ఖచ్చితంగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిఎంసీ ఇన్‌చార్జ్ మేయర్ సజీలా మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి సాధ్యం అవుతుందని వారిని విద్యావంతులు కావడానికి కృషిచేశారన్నారు.గౌడ కార్పొరేషన్ డైరెక్టర్



శైలజ,నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాగ గంగాధరరావు,వాల్మీకి,బోయ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన వేంకటేశ్వరరావు,.ఏపి మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీషా,మాదిగ కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సురేష్,ఏపి టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరీ,సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ బోర్డు సభ్యులు అంగిరేకుల వరప్రసాద్,బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు,బిసి మహాజన సమితి రాష్ట్ర కన్వీనర్ వై.కోటేశ్వరరావు,నాయి బ్రాహ్మణ జేఏసి అధ్యక్షులు తాడికొండ నరసింహారావు,శాలివాహన సంఘం అధ్యక్షులు బసవేశ్వరరావు,బిసి సంఘాల నాయులు,విద్యార్థులు,తదతరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చేందుకే చలివేంద్రాలు : ఇంచార్జి మేయర్ సజిలా

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** వేసవిలో ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చేందుకు గుంటూరు నగరంలో 35 చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుంటూరు నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా తెలిపారు. శుక్రవారం హిందూ కాలేజీ



జంక్షన్ లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్, ఎమ్మెల్యే గల్లా మాధవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ షేక్ సజిలా మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా నగరానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన సెంటర్లు, బస్ స్టాండ్ ల ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి, అందులో త్రాగునీటిని అందించడానికి ఒకరు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే 35 ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని, అవసరమైతే మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ గుంటూరు నగరానికి ప్రతి రోజు వేల సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి వివిధ పనుల కోసం వస్తుంటారని, ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాన సెంటర్లలో జిఎంసి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వారికి దాహం తీర్చుకోవడానికి వీలు కల్గుతుందన్నారు. కార్యక్రమంలో డిఈఈ మధుసూదన్, ఏఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వమే పూలే మార్గం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** వర్సిటీలో మహాత్మా జ్యోతిరావు పూలే అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మా పూలే కాంస్య విగ్రహానికి



పూలమాలలు వేసి అధ్యాయన కేంద్రం సంచాలకులు,విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘ నాయకులు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. సభాధ్యక్షులు ఆచార్య త్రిమూర్తిరావు మాటాల్డుతూ అణగారిన వరా గ్అభివృద్ధికోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ముఖ్యఅతిధిగా ఉస్మానియ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బాలబోయిన సుదర్శన్ మాట్లాడుతూ ఈ దేశంలో మనుషుల మధ్య సమానత్వం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మా పూలే. కుల వివక్ష,స్త్రీ మరియు,మానవహక్కులు,ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. మరో ముఖ్యఅతిధి షేక్ ఫరీన్ బేగం (ఐపిఎస్) మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలను సాంఘీక దురాచారాలను రూపుమాపడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే తన జీవితాన్ని ధారపోశారన్నారు. ఆచార్య రత్న షీలామణి మాట్లాడుతూ స్త్రీవిద్యను ప్రోత్సహించడానికి సావిత్రిబాయి ఫూలేను మొదటి ఉపాధ్యాయినిగా నియమించి స్త్రీ విద్యకు కృషిచేశారని గుర్తుచేశారు. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలం,ఈసీ మెంబర్ ఆచార్య కె.సుమంత్ కుమార్,ఆచార్య ఎం.జగదీష్ నాయక్,తదితర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,మహాత్మా జ్యోతిరావుపూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ కోటియాదవ్,ఉద్యోగ సంఘ నాయకులు,పరిశోధక విద్యార్థులు,శివరామ్, నరసింహా రావు, నాగేశ్వరరావు, శివబ్రహ్మం,గుప్త, అభిషేక్, రాజేష్,విద్యార్థిని విద్యార్థులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమజంట ఆత్మహత్యా యత్నం

**-ఇరువురికీ తీవ్ర గాయాలు - మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలింపు**

**బాపట్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:** క్షణకావేశంలో ప్రేమజంట ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన బాపట్లలో శుక్రవారం చోటుచేసుకుంది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తులాబందుల లక్ష్మి నారాయణ పదవివిరమణ చేసిన తరువాత బాపట్ల రైల్వేస్టేషన్ ఎదురు ఐఆర్‌సిటిసి సెంటర్ నిర్వహిస్తున్నారు. ఇతను పట్టణానికి చెందిన నల్లమోతు మాధవితో గత కొన్నేళ్ళుగా అక్రమ సంబంధం కొనసాగి



స్తున్నారు. ఇదిలా ఉండగా లక్ష్మినారాయణ భార్య అరుణాదేవి కళ్ళకు ఆపరేషన్ చేయించే నిమిత్తం శుక్రవారం రాత్రికి బాపట్ల నుంచి లక్ష్మినారాయణ భార్యతో కలిసి హైదరబాద్ వెళ్ళాల్సి ఉంది. మీరు వెళ్ళటానికి వీల్లేదు. మీ భార్యను మీ కటుంబ సభ్యులతో కలిసి పంపించండి అంటూ ప్రియురాలు మాధవి లక్ష్మినారాయణు హెచ్చరించింది. దీనికి ఆయన అంగీకరించకపోవడంతో శుక్రవారం ఉదయం తన వెంట తెచ్చుకున్న పెట్రోలు బాటిల్‌లోని పెట్రోలు ముందు తనపై పోసుకొని తర్వాత లక్ష్మినారాయణపై పోసి నిప్పటించింది. దీంతో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఐఆర్‌సిటిసి బుకింగ్ కౌంటర్ నుంచి పొగలు రావడంతో స్థానికులు అప్రమత్తమై మంటలు నిలుపుదల చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మాధవి 85శాతం. లక్ష్మినారాయణ 65శాతంపైగా కాలిపోయారు. వెంటనే స్థానికులు అప్రమత్తమై ఇరువురిని చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి పరామర్శించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఇరువురిని గుంటూరు తరలించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పూలేకు నివాళులర్పించిన అదనపు ఎస్పీ సంతోష్

**నరసరావుపేట క్రైం ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావుపూలేకు పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నివాళులర్పించారు. అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, ఏఆర్ ఎస్పీ వి.సత్తిబాబు పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలన కొరకు వారి చేసిన కృషి చిరస్మరణీయ మైందన్నారు. మహిళ విద్య కోసం పూలే సతీమణి సావిత్రిబాయి చేసిన పోరాటం గొప్పదన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే వ్యవసాయచట్టం వచ్చిందన్నారు. 1888లో ఆయనకు మహాత్మా అనే బిరుదును ప్రధానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, ఆర్.ఐ. ఎం.రాజా, ఎల్.గోపినాథ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పల్లె నిద్ర : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని శాసన సభ్యులుడాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని పాలపాడు గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్ర




మంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు తమ సమస్యలను తెలిపి అర్జీలను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మంచి ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు ఉండాలన్నారు. అదే విధంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని పేదలకు ఇంటి పై కప్పు పట్టలను, వంట సామాగ్రిని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు పంపిణి చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు, పులిమి రామిరెడ్డి, న్యాయవాది చిన్నం రెడ్డి ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

**క్రైస్తవ సమాధుల తోటను పరిశీలించిన ఎమ్మెల్యే :** పట్టణంలోని క్రైస్తవ సమాధుల తోటను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం పరిశీలించారు. పార్టీ నాయకులతో కలిసితోటలో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా అక్కడ నిర్వహించే కార్యక్రమాల వివరాలను తీసుకున్నారు. క్రైస్తవ సోదరులు తమ పెద్దలకు నివాళి తెలిపేందుకు, ప్రత్యేక ప్రార్ధనలకు అవసరమైన ఏర్పాటు ఉండాలని, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మునిసిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా చెన్నకేశవుని పరిణయం

**పొన్నూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కమనీయం....కళ్యాణం....శ్రీ చెన్నకేశవుని పరిణయం చూతము రారండి అంటూ మండల పరిధిలోని



ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయానికి బారులు తీరారు. ములుకుదురు పరిసర ప్రాంతాల ప్రజలు దేవాలయంలో జరిగే కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పెద్దసంఖ్యలో హాజర య్యారు. శ్రీభూనీలా రాజ్యలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి పంచాహ్నిక బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి కళ్యాణోత్సవం జరిగింది. ఉదయం శ్రీ చెన్నకేశవస్వామివారికి విశేష అర్చనలు, హోమాలు, అభిషేకాలు, పెండ్లికుమారిని చేయడం తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. అనంతరం రాత్రికి స్వామివారు గజవాహనంపై రాజలాంఛనాలతో పెండ్లికుమారునిగా ఎదురుకోలోత్సవం నిర్వహించారు. అటుగా శ్రీభూనీలా రాజ్యలక్ష్మి అమ్మవార్లు పల్లకీలో ఎదురు రాగా విశేష అర్చనలు ఎదురుకోలోత్సవం జరిగింది. ఈ ఉత్సవం సందర్భంగా భక్తులు, దేవాలయ సిబ్బంది ఒకరికొకరు గులాంలు చల్లుకుని భక్తులందరూ కలిసి స్వామివారితోపాటు దేవాలయంలోని కళ్యాణమండపం వద్దకు విచ్చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణమండపంపై శ్రీభూనీలా రాజ్యలక్ష్మి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారికి యాజ్ఞీకస్వామి నారాయణం కేశవమూర్తి, అర్చకస్వాములు నారాయణం రవి కుమార్, అనీల్‌కుమార్ తదితరులు కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామి వారి తలంబ్రాల మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీనియర్ అసిస్టెంట్ నందూరి జయదేవ్ ఏర్పాట్లు చేశారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జీలు

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్11,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏ హరిహరనాథ శర్మ, మరియు జస్టిస్ వై లక్ష్మణరావు ఆలయానికి విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి జ్ఞాపికతో సత్కరించామని ఆలయ



కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు

వార్త,శనివారం12,ఏప్రిల్ 2025

# పట్టణంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చిలకలూరిపేట,ఏప్రిల్11,ప్రభాతవార్త:** మహత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పట్టణంలోని పలు సంస్థలు, రాజకీయపార్టీల ఆధ్వర్యంలో శుక్రవారంఘనంగా నిర్వహించారు. అనేకచోట్ల మహత్మాజ్యోతిరావు పూలే చిత్రపటాలకు, విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహిళల విద్యకోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు జ్యూతిరావు పూలే చేసిన సేవలను కొనాయాడారు. జ్ఞానేశ్వరి ఆర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో సాహితీవేత్త డాక్టర్ పివి సుబ్బారావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దార్ల బుజ్జిబాబు, గేరా యాకోబు, పునుగుబాటి బుల్లిబాబు, నలమాల దానయ్య,జెర్రిపోతుల బుల్లిబాబు, వడ్లాన చంద్రం, కొత్త కోటేశ్వరరావు, ఇనగంటి శివనాగరాజు, షేక్ భాష, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే చైతన్య సేవాసంఘం, బిసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కస్తూరిబా రోడ్‌లోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలే విగ్రహలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దుల వెంకట కోటయ్య, ఉప్పాల భాస్కర రావు, కస్తూరి వెంకటేశ్వర్లు, గోరంట్ల నారాయణ, తెప్పలి కాసులు, కొండ్రముట్ల నాగేశ్వరరావు, వంకదారి పుల్లయ్య, ఉండవల్లి కోటేశ్వరరావు, తుర్లపాటి నగేష్, అద్దంకి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దడబడ పుల్లయ్య, అన్నపురెడ్డి లక్ష్మణ్, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, కుప్పం కళ్యాణదుర్గారావు, వి నాగేశ్వరరావు, గుమ్మా బాలకృష్ణ, జోలాపురం రాయుడు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతాపార్టీ పల్నాడు ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆది మూలం గురుస్వామి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగిరేసు పోలయ్య, పవన్‌కుమార్ గాంధి, తాటిపర్తి జయరామిరెడ్డి, హనుమాన్‌సింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. వైసిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ దరియావలి, ఆలా శివగోపి, కొప్పురావూరి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు. బిసి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కస్తూరిబాయి రోడ్‌లో గల జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, బిసి సంక్షేమ సంఘం నాయకులు కాకుమాను రమేష్, కూరపాటి శివశంకర్, బొబ్బిళ్ల ప్రసాద్, రూపేష్ గౌడ్, కొలికి సాంబశివరావు, వీరాంజనేయులు, వనితాబాయి తదితరులు పాల్గొన్నారు.








# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం జేఏసి శాంతి ర్యాలీ

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఈద్గా మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రకాశనగర్, ఆర్టీసీ బస్టాండ్, ఓవర్‌బ్రిడ్జి, గాంధీ చౌక్, గడియారస్తంభం సెంటర్, మునిసిపల్ కార్యాలయం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. రాజ్యాంగాన్ని రక్షించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని, హక్కులను కాపాడాలని, అన్ని మతాలను సమానంగా చూడాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలని, వక్ఫ్ బిల్లు వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేసారు. కార్యక్రమానికి ముస్లిం జేఏసీతో పాటు ప్రజాసంఘాల నాయకులు నాయకత్వం వహించారు. ఆయా సంఘాల నాయకులు షేక్ మీరావలి, అబ్దుల్ గఫార్, మస్తాన్‌వలి, కరిముల్లా, షేక్ ఖాదర్‌బాషా, విజయకుమార్, నల్లపాటి రామారావు, సిలార్ మసూద్, షరీఫ్, రజాక్, ఎస్కె జిలాని మాలిక్, రఫీ, మన్నాన్ షరీఫ్, జికె కరీముల్లాలతో పాటు పట్టణంలోని ముస్లిం ఉద్యమకారులు, మౌలానాలు, మత పెద్దలు పాల్గొన్నారు.



# 13న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆదివారం ఆరోగ్యసభలో భాగంగా 338వ సభను కంటి సమస్యలు,చర్మవాధులపై సమగ్ర అవగాహన కొరకు నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఏప్రిల్ 13వ తేది ఉదయం 11 గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణిలక్ష్మీ,చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ సౌమ్య హర్షితలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన కమిషనర్

**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో సాగుఅవుతున్న ఉద్యాన పంటలను డిప్యూటి సిఎమ్ఓ అఫీస్ నుండి ప్లాంటేషన్ జాయింట్ కమీషనర్ శివరామ్ ప్రసాద్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు తోట శ్రీనివాసరావు చెందిన



నిమ్మ అంతర పంట కరివేపాకు, పూల తోటలు, పండ్లతోటలు, రైతుల పోలాలలో ఏర్పాటుచేసిన సేద్యపు కుంటలను పరిశీలించారు. సాగుకు సంబంధించి రైతులను అడిగి వారి అనుభవాలను తెల్సుకొన్నారు. ప్రస్తుతం రైతులు సాగుచేస్తున్న అంతర పంటల వలన కలుగు లాభాలు వాటి యెక్క ఉపయోగాలను వారి అనుభవాలను తెల్సుకొని వారికి తగుసూచనలు, సలహాలను అందజేసారు. అయనతోపాటు ఎపిడి హీరాలాల్, ఫ్లాంటెషన్ సూపర్‌వైజర్ శిరిష, ఎపిఒ సుందరరావు, జెఇ వీరయ్య, ఎన్అర్‌జీఎస్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యడ్లపాడు గ్రామ మాజీ సర్పంచి మృతి



**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ పోపూరి వెంకట్రావు(86) స్వగృహంలో శుక్రవారం కన్నుమూశారు. 1967-71మధ్య గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. అంతకు ముందు రెండు పర్యాయాలు యడ్లపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. గ్రామంలోని లక్ష్మీ టాకీస్ సినిమా ధియేటర్ భాగస్వామిగా కూడా వ్యవహరించారు. అయనకు భార్య వెంకటరత్నం, కుమారులు బ్రహ్మానందం, వెంకటేశ్వర్లు(చిన్న), కోడళ్లు రాజేశ్వరి, సృజన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వహించుతున్నారు. వెంకట్రావు మృతికి పలువురు తమ సంతాపాన్ని సానుభూతిని తెలియజేసారు.

# సర్వీస్ రోడ్డు ప్రక్కన తగలబడిన చెత్త మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామ సమీపంలోని సర్వీస్ రోడ్డు ప్రక్కన వేస్టు చెత్త తగలబడటంతో ఒక్కసాగిరిగా మంటలు వ్యాపించి, పొగ కమ్ముకోవటంతో జాతీయ రహదారిపై వెళ్లు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. వెంటనే స్దానికులు అప్రమత్తమై విషయాన్ని చిలకలూరిపేట అగ్నిమాపక అధికారులకు తెలపటంతో వారి వచ్చి మంటలను అదుపుచేసారు.



# ఎస్ఆర్ఎంలో ఘనంగా 8వ రీసెర్చ్ డే

## 4గురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలు

**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** పరిశోధనా సామార్థ్యాలను పెంచుకుని సృజనాత్మకతతో కూడిన నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు ప్రాణం పోయాలని బెరంపూర్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) డైరెక్టర్ మరియు ప్రఖ్యాత శాస్త్రవేత్త ప్రొఫెసర్ అశోక్ కుమార్



గంగూలి సూచించారు. శుక్రవారం ఉదయం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఖియూనివర్సిటీ 9వ రీసెర్చ్ డే సదస్సు జరిగింది. వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ క్కుమార్ ఆరోరా సదస్సుకు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ప్రొఫెసర్ అశోక్ కుమార్ విద్యార్థులు, ప్రొపెసర్లనుద్దేశించి ప్రసంగించారు. బోధనతో పాటు పరిశోధనల్లోనూ విద్యార్థులకు ఆసక్తి పెరిగేలా ప్రొఫెసర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్స్ తో పాటు పరిశ్రమల సందర్శన ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. సునిశిత పరిశీలన. పట్టుదలతో పరిశోధన రంగంలో రాణించాలని సూచించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా యూనివర్సిటీలో జరుగుతున్న పరిశోధనలు, సాదించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి అశోక్ కుమార్ను నిర్వాహకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేసాడు. రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ దాపా మాట్లాడుతూ రీసెర్చ్ నేసు పురస్కరించుకుని కిందబేజాద్ మాదిరిగా నలుగురు ప్రొఫెసర్లకు ఉత్తమ పరిశోధనా పురస్కారాలను ప్రదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఉత్తమ ప్రయోగాత్మక పరిశోదన పురస్కారాన్ని డాక్టర్ మాసం పార్థ సారధికి, ఉత్తమ థియోలాటికల్ రీసెర్చ్ అవార్డును డాక్టర్ ఎండూరి మురళీ క్రిష్ణకు. ఉత్తమ పారిశ్రామిక రంగ పరిశోధనా పురస్కారాన్ని డాక్టర్ దినేష్ రెడ్డికి, ఉత్తమ యువ పరిశోధక పురస్కారాన్ని డాక్టర్ హరీష్ పుప్పాలకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆయా ప్రొఫెసర్లను వేదిక మీదకు ఆహ్వానించి ఒక్కొక్కరికీ శాలువా కప్పి, జ్ఞాపికతో పాటు రూ.50 వేల నగదు పారితోషికాన్ని అందజేశారు. పరిశోధనా పత్రాల ప్రచురణ, నాణ్యత, రీసెర్చ్ ప్రాజెక్టులు వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని ఆచార్దులకు ఎంపిక చేశామని డాక్టర్ రంజిత్ వివరించారు. అనంతరం 17 మంది యూజీ, పీజీ విద్యార్థులకు గోల్డు మెడల్స్, ఎడుగురికి సిల్వర్ మెడల్స్ అందజేశారు. అదేవిధంగా 10 మంది పీహెచ్ డీ విద్యార్థులకు గోల్డు మెడల్స్, ఐదుగురికి సిల్వర్ మెడల్సు. ప్రశంసా పత్రాలను అందజేశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డీ కన్వీనర్ డాక్టర్ సునీల్ చిన్నదురై, డాక్టర్ ఆయాషా తదితరులు పాల్గొన్నారు.



01 జ్యోతి ప్రజ్వలన చేసి రిసెర్చ్ రేసు ప్రారంభించిన డాక్టర్ అశోక్ గంగూలీ 02 ఉత్తమ పరిశోధనా పురస్కారాలను అందుకున్న డాక్టర్ పార్థ, మురళి, దినేష్, హరీష్

# మహిళల విద్య కోసం పోరాడిన సంఘ సంస్కర్త పూలే : కూటమి నేతలు

**పిడుగురాళ్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహిళల విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అని కూటమి నేతలు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి నేతలు మాట్లాడుతూ సమాజం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు పూలే అన్నారు. సమాజంలో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు, బలహీన వర్గాలకు పూలే కొత్త దారి చూపి నడిపించారన్నారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని చాటిచెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యాన పూలే జయంతిని నిర్వహించారు. పూలే విగ్రహానికి కాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మహిళా విద్యకు మార్గదర్శి జ్యోతిరావు పూలే

**రెంటచింతల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శిగా జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసి గొప్ప సంఘ సంస్కర్త అని వక్తలు కొనియాడారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోహన్, కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి పాల్గొని ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఫూలే కృషి చిరస్మరణీయమన్నారు. సమాజాభ్యుదయం స్త్రీ విద్యతోనే సాధ్యమని భావించి ఎంతో కృషి చేశారన్నారు. పేదలు ఉన్నత స్థానానికి ఎదగాలంటే విద్యతోనే సాధ్యమని చెప్పిన వ్యక్తి ఫూలే అని కొనియాడారు. కన్నెగంటి ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా ఫూలే అందించిన సేవలను వివరించారు. దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళా లోకానికి అక్షర లోకాన్ని చూపించి మహిళా జ్యోతులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి ఫూలే అని కొనియాడారు. సమాజ పురోగతిలో విద్య ప్రాముఖ్యాన్ని గుర్తించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్నజాతులు, మహిళల కోసం దేశంలో మొదటి సారిగా పాఠశాలలను ఏర్పరచిన మహనీయుడు ఫూలే అన్నారు. అందరికీ విద్య కోసం, కుల వ్యవస్థను రూపుమాపేందుకు అహర్నిశలు పోరాడారన్నారు. అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్ స్థాపించి సమాజ పరివర్తన కోసం కృషి చేసి దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడిన ఫూలేను స్మరించుకోవడం విద్యుక్త ధర్మం అన్నారు. అలాగే మాచర్ల విడిజన్ కార్యాలయంలో జరిగిన ఫూలే జయంతి వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సింగయ్య, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ చంద్రశేఖర్, విద్యుత్తు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, ఏఈ సీహెచ్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ఫూలే సామాజిక సేవలను స్మరించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# బైకుల దొంగ అరెస్టు

**చిలకలూరిపేట,ఏప్రిల్11,ప్రభాతవార్త:** అర్బన్ పోలీసులు పట్టణంలో బైకుల చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్‌చేసి అతని వద్దనుంచి 17 బైక్‌లను స్వాధినం చేసుకున్నారు. అర్బన్ సిఐ పి రమేష్ శుక్రవారం అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియచేశారు. పట్టణంలోని ఏయంజి చెక్‌పోస్ట్ సమీపంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా మాచర్ల ఏసు అలియాస్ వేణు అనుమానస్పదంగా బైక్ నడుపుతున్నట్లు గుర్తించి అతనిని విచారించారు. అనంతరం అతనిని అరెస్ట్‌చేసి అతని వద్ద నున్న 17 బైకులను స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఈ వ్యక్తి చెడువ్య సనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సిఐ వివరించారు. ఊరిబయట, గృహలకు ముందు పార్కింగ్ చేసిన వాహనాలకు మారుతాళాలతో దొంగిలించి తక్కువ డబ్బుకు వాహనాలు అమ్ముతున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెదేపా కార్యాలయంలో మహత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నాయకులు

చిలకలూరిపేట,ఏప్రిల్11,ప్రభాతవార్త: పట్టణ టిడిపి కార్యాలయంలో శుక్రవారం మహత్మాజ్యోతి రావుపూలే 198వ జయంతి వేడుకలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పూలే చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు ఎంతగానో శ్రమించారని అన్నారు. మహిళలకు విద్యను భోదించి వారి అభ్యున్నతకు బాటలు వేశారని, రానున్న రోజులలో కూడా పూలే అశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మురుకొండ మల్లిబాబు, తన్నీరు పుల్లారావు, మద్దిబోయిన శివ, భీమవరపు సుబ్బారావు, తుపాకుల అప్పారావు, కందుల రమణ, చింతకాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శారదా హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్11,ప్రభాతవార్త:** పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్న భోజనపథకం అమలు జరుగుతున్న తీరును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా అని విచారించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తుందని మాజీమంత్రి, స్దానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు అన్ని వసతులు కల్పించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్దులకు ఉచితంగా నాణ్యమైన భోజనం అందించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా విద్యార్దుల ఆరోగ్యం, పోషకాహారం మెరుగుపరచడం, పాఠశాలలో హజరుశాతం పెంచడంవంటి లక్ష్యాలను సాధించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్ధేశమని తెలిపారు. స్దానిక పురపాలక సంఘం పరిధిలో బీసి,ఎస్‌సి,ఎస్‌టి వసతిగృహలలో కూడా నాణ్యమైన ఆహరపదార్ధాలు, పరిశుభ్రమైన నీరు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్దులకు అందించాలన్న ప్రత్తిపాటి లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు సిబ్బంది పనితీరు ఉండాలని ఆయా పాఠశాలల హెఛ్‌యంలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాద్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# జొన్నాదుల మల్లేశ్వరికి రూ. 6 లక్షల ఎల్‌వోసీ చెక్కు అందజేత



**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మంగళగిరి పట్టణంలోని బ్యాంకు కాలనీకి చెందిన జొన్నాదుల మల్లేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని అర్కా హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేశ్వరికి వైద్యం చేయించే స్తోమత లేక వారి కుంటుంబ సభ్యులు స్థానిక నాయకుల ద్వారా మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ సీఎం సహాయ నిధి నుంచి మల్లేశ్వరి వైద్యానికి అవసరమైన రూ. 6,00,000 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) మంజూరు చేయించి బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేయించారు. ఈ సందర్భంగా పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదల చికిత్సకు తగిన ఆర్థిక సాయంను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయిస్తూ ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, టీఎన్‌టియూసీ మంగళగిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, పిల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**గురజాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మండలంలోని గురజాల, దైద, పులిపాడు, జంగమహేశ్వరపురం, చర్లగుడిపాడు, మాడుగుల సబ్‌స్టేషన్ల పరిధిలోని 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి విజ్ఞాన్ ప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# డిఎస్‌సి పరీక్షలకు ఆన్లైన్‌లో ఉచిత శిక్షణకు ధరఖాస్తులు స్వీకరణ



**అమృతలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** డిఎస్‌సి 2025 ద్వారా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు జరిగే పోటీ పరీక్షలకు ఆన్లైన్‌లో ఉచిత శిక్షణ కొరకు అర్హులైన బాపట్ల జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, అభ్యరుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారని ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్లైన్‌లో ఉచిత శిక్షణకు టెట్ పరీక్ష క్వాలిఫై అయి ఉండాలని, టిటిసి, డియడ్ మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు 10వ తరగతి, టిటిసి మార్కుల జాబితాలు, కుల, ఆదాయ(తల్లిదండ్రుల వార్షిక ఆదాయం లక్ష రూపాయలు లోపు ఉండాలి) ధృవీకరణ పత్రములు, ఆధార్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, 2 పాస్‌పోర్టుసైజు పోటోలు జతపరచి వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారిత అధికారి బాపట్ల జిల్లా కార్యాలయానికి పంపించాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నం. 9963633578,6309335544లకు సంప్రదించవచ్చని తెలిపారు.

# విఆర్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** స్థానిక పాతగుంటూరులోని వి.ఆర్.విద్యాసంస్థలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు.వేడుకల్లో ప్రైమరీ పూర్తిచేసుకొని 1వ తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు,5వ తరగతి పూర్తి చేసుకొని 6వ తరగతిలోకి అడుగు పెడుతున్న విద్యార్థిని,విద్యార్థులకు వి.ఆర్.విద్యాసంస్థల డైరెక్టర్ వెంకటేశ్వరరావు,కరస్పాండెంట్ రమాదేవి మెడల్స్‌తో పాటు సర్టిఫికేట్లు అందించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పాఠశాల్లో ఉత్తమ శిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కర్తవ్యమన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో నరేంద్ర,హర్ష,ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పీడిత జన బాంధవుడు జ్యోతిరావు పూలే


## -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** పీడిత జన బాంధవుడు జ్యోతిరావు పూలే అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అన్నారు.ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఏసుబాబు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతి వేడుకలు జరిగాయి.కార్యక్రమంలో జ్యోతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ మాదిగ,గుంటూరు పల్నాడు జిల్లాల ఉమ్మడి గౌరవాధ్యక్షులు మాచర్ల కెన్నడీ మాదిద,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షుడు గూడూరు విజయ మాదిగ,ఒన్‌టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,ఒన్‌టౌన్ ఉపాధ్యక్షుడు ఆరుమళ్ళ చెంచు మాదిగ,టూ టౌన్ అధ్యక్షులు ఇసుబర్ల సురేష్ మాదిగ,మహిళా అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికిశుక్రవారం భక్తులు విరాళం అందించారు. వివరాలను ఆలయ కార్యనిర్వాహణ అధికారి నలబోతు మాధవి దేవి కార్యాలయంలో తెలిపారు. భక్తులు సకిల శ్రీనివాసరావు- వెంకట రమణ దంపతులు వారి కుమారుడు వెంకటేష్-వెంకటలక్ష్మి లు రూ.1,00,000లు నగదు రూపంలో అందించారు. భక్తులు అందించే విరాళంకు సంబంధించి ప్రభుత్వం ఆదాయ పన్ను మినహాయింపు అందిస్తుందని తెలిపారు. అమ్మవారి ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు భక్తులు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు. దాతలకు అమ్మవారి తీర్ధ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగానిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్



చదలవాడ అరవిందబాబులు ముఖ్యఅతిధులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పల్నాడు రోడ్డులోని పూలే విగ్రహానికి, కలెక్టర్ కార్యాలయంలోనూ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారు మాట్లాడుతూ సంఘ సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆయన 199వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. పూలే జీవిత చరిత్ర, ఆయన పోరాటాలు, లక్ష్యాలు ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆచారించాలని పేర్కొన్నారు. అనాటి పరిస్దితుల దృష్ట్యా అసమానతలు రూపు మాపేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. మహిళలకు చదువు లేక పోవటం వలన కలిగే నష్టాలను గుర్తించి స్త్రీ విద్యా కోసం పెద్ద పోరాటం జరిపారని కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బాదుగున్నల శ్రీను, షేక్ మాబు, చంద్రశేఖర్, కొల్లిపర బాలజీ, విశ్వేశ్వరరావు, డాక్టర్ రాంప్రసాద్, తిరుమల కొండ నరసింహారావు,కడియం కోటి సుబ్బారావు, మడకా ప్రసాద్, నరసింహరావులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ రుణాలు పంపిణి చేసిన కలెక్టర్, ఎమ్మెల్యేలు ....**

బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 2024-25 ఆర్దిక సంవత్సరానికి 2107మందకి రూ.51కోట్ల ను సబ్సిడితో పంపిణి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిపిబిసిలకు 1136మందికి జిల్లాలో రూ.22కోట్ల99లక్షలను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కాపు కులానికి సంబంధించి 461మందికిరూ.15కోట్ల 48లక్షలు అందిస్తామన్నారు. వారితో పాటు ఈబిసిలకు 63మందికి రూ.1కోటి 66లక్షలు పంపిణి జరుగుతుందన్నారు. దీనిలోరెడ్డి, కమ్మ, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ కులాల లబ్దిదారులు ఉన్నారని కలెక్టర్ పి అరుణ్‌బాబు వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలు రావాలి

**బాపట్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:** ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలు రావాలనే సీఎం కలలు సాకారం అవుతున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బీసీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో మహాత్మా



జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, బుడా చైర్మన్ లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. వేడుకలలో భాగంగా రూ.10.25 కోట్లు విలువ చేసే 412 యూనిట్లను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పాలన సాగిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివక్షత, అంటరానితనంపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ప్రజల సంక్షేమం కొరకు చేపట్టిన ఉద్యమాలతో ప్రజలే పూణే రాజు పాలనలో జ్యోతిరావు పూలేకి మహాత్మా అనే గొప్ప బిరుదుతో సత్కరించారన్నారు. సమాజ హితం కోరుతూ పనిచేశారన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. దీంతో కేంద్రం నుంచి ఏపీకి పుష్కలంగా నిధులు వస్తున్నాయన్నారు. విజయవాడ నుంచి గూడూరు వరకు రూ.రెండు వేల కోట్లతో నాలుగో వరుస రైల్వే లైన్ మంజూరు అయ్యిందన్నారు. రేపల్లెతెనాలి మధ్య రెండవ రైల్వే లైన్ మంజూరు అయ్యిందన్నారు. గుంటూరు నుంచి నిజాంపట్నం వరకు రూ.1200 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మంజూరు అయ్యిందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి రూ.97.52 కోట్లు నిధులు వచ్చాయన్నారు. రూ.29 కోట్లతో బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ దేశంలో సాంఘిక సంస్కరణలు తెచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. సమాజం అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకులు పూలే చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. జిల్లాకు రూ.35 కోట్లు రాగా, 1366 మంది అర్హులైన అభ్యర్థులను గుర్తించామన్నారు. జాతీయ పండుగలో 412 మంది లబ్ధిదారులకు రూ.10.25 కోట్ల విలువచేసే యూనిట్లు అందిస్తున్నామన్నారు.శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. కులవివక్షత, అంటరానితనం నిర్మూలనపై ఆయన చేపట్టిన పోరాటాలు వర్ణించలేనివన్నారు.బీసీలకు 50 రిజర్వేషన్లు, మహిళలకు 33 రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు.బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. బీసీల ఐక్యతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. భరతమాత ముద్దుబిడ్డలుగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు నిలిచారన్నారు. ప్రజల గుండెల్లోనూ , దేశ చరిత్రలోనూ వారు చిరస్థాయిగా చెరగని ముద్రలు వేసుకున్నారన్నారు. వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. పేదలైన బీసీలకు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్ల పంపిణీతో శాశ్వతమైన జీవన భృతిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిని శివలీల, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బిసి నాయకులు శంకరరావు, జయప్రకాష్ నారాయణ, వీరరాఘవయ్య, జి శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్‌పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితం ధారపోసిన మహనీయుడు జ్యోతిరావ్‌పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. స్థానిక మామిళ్ళపల్లి బస్టాండ్ వద్ద మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతిని పురస్కరించుకొని జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని చెప్పారు. ఇలాంటి మహనీయులు సమాజ అభ్యుదయానికి పాటుపడ్డారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, విద్యను ఆయుధంగా మలుచుకోవాలని చెప్పిన మహనీయుడన్నారు.కుల వివక్షను నిర్మూలించి అందరికీ సమానత్వాన్ని నెలకొల్పే విధంగా పోరాటం చేసిన యోధుడు జ్యోతిరావ్‌పూలే అని చెప్పారు. తొలుత జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, మాకాని రమేష్, సుధాకర్, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పెదపూడి సుధాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**వైకాపా ఆధ్వర్యంలో......**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జరిగినవేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి యడ్లపాటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ చదువుద్వారా సమాజంలోని అసమానతలు తొలగిపోతాయని నమ్మి, అనుక్షణం శ్రమించిన న్యాయుడు జ్యోతిరావ్ పూలే అని చెప్పారు. ఎన్నో అసమానతలను ఎదుర్కొని సమాజంలోని పోకడలను అడ్డుగా నిలిచి అనుకున్నది సాధించేవరకు విశ్రమించని కారణజన్ముడు జ్యోతిరావ్‌పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మురళీకృష్ణ, రుద్రపాటి ఆదిశేషు, దేవరకొండ గోపి, సుశీల, వేమూల మూర్తిరాజు, గోపిశెట్టి వాసు, మోపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో......**

ఆధునిక వైతాళికుడు జ్యోతిరావ్‌పూలే: డాక్టర్ టి. రాజారావు భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, దేశ ప్రప్రథమ సామాజిక తత్త్వవేత్త, గాంధీ కంటే ముందే మహాత్మునిగా నీరాజనాలు అందుకున్న విశిష్టమూర్తి జ్యోతిరావుపూలే అని పోరాపక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు అన్నారు. స్థానిక మామిళ్ళపల్లి బస్టాండ్ సెంటర్‌లోని జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 19వ శతాబ్దపు భారతదేశంలో కుల ఆధారిత వివక్షను సవాలు చేయడానికి, అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన దార్శనికుడు జ్యోతిరావ్‌పూలే అని చెప్పారు. విద్య, మహిళా హక్కులు, సమానత్వాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేసిన ప్రయత్నాలు దేశంలో ఆధునిక సామాజిక సంస్కరణ ఉద్యమాలకు పునాది వేశాయన్నారు. పూలే జయంతి నుంచి అంబేద్కర్ జయంతి వరకు దళిత, పీడిత కులాల ఆత్మ గౌరవ పోరాట దినాలుగా పాటిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకుడు తోడేటి శ్రీనివాస్, మానవ హక్కుల వేదిక న్యాయుడు జిఎస్ రాయెల్, మాకాని రమేష్, గురుబాలు, బలగాని వెంకటేశ్వర్లు, బిళ్ళా హేమంత్‌కుమార్ తదితరులున్నారు.

# పూలేకు భారతరత్న ప్రకటించాలి

**బాపట్ల,ఏప్రిల్11,ప్రభాతవార్త:** పూలే దంపతుల సేవా కార్యక్రమాలు వారి అకుంఠిత దీక్షకు ప్రభుత్వాలు మేల్కొని పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారంమహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ కార్యాలయము మేధ కాలేజీ ప్రాంగణము నందు నిర్వహించారు.అంజుమాన్ కమిటీ బాపట్ల అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ ప్రెసిడెంట్ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ లు జ్యోతిబాపూలే పటానికి పూల మాలలు అలంకరించి తదుపరి కేక్ కట్ చేశారు. రహీం జానీ మాట్లాడుతూ జ్యోతి బా పూలే ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా చల్లని నీటిని ఉచితంగా పంపిణీ చేసే చలి వేంద్రం నిర్వహిస్తూ ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ తన సందేశంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందు తున్నదని అభినందించారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వము భారతదేశంలో బీసీ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు చదువు ఆమడ దూరంలో ఉన్న పరిస్థితులలో పూలే దంపతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని బలహీన వర్గాలకు విద్యాబోధనలు చేయడంలో సఫలీకృతులయ్యారు తదుపరి ప్రవచన మేధావి అంబేద్కర్ వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక చట్టాలు అతి ముఖ్యమైన ఓటు హక్కు సాధించిపెట్టారు కాని చరిత్రలో పూలే దంపతుల సేవా కార్యక్రమాలు వారి అకుంఠిత దీక్ష తది తరు వివరాలు గురించి చాలా తక్కువగా లభించుట గమనించవలసిన విషయం ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని పూలే దంపతులకు



భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేయటం జరుగుతుంది అని తెలియజేశారు. వేడుకలు అనంతరము సుమారు 500 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీ వలి కార్యదర్శి అబ్దుల్ కరీం వేము విల్సన్ సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్ లంబు సాంబయ్య యాదవ్ బోయిన సూరిబాబు యాదవ్ బసవయ్య ఎల్‌పిసి ప్రసాద్ రావు గండికోట వెంకట్రావు ఎం మరియు బాబు తదితరులు పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదులో మంచి ఫలితాలు రావడం అభినందనీయం


**అమృతలూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వేమూరు నియోజకవర్గంలో అనుకున్న దానికంటే ఎక్కువగా టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు చేసినందుకు తేదేపా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనందబాబు అభినందనలు తెలిపారు. అమృతలూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ



జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి 60మంది ఓటర్లుకు కుటుంబ సాధికార సారధులను నియమించుకోవాలని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామ మండల జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను నియమించుకోవాలని చెప్పారు. ఈ కమిటీల్లో ఎవరికైనా పదవి కావాలంటే వారు తప్పనిసరిగా సాధికార సారధిగా ఉండాలని అలా ఉంటేనే వారికి పదవి ఇవ్వడం జరుగుతుందని, నాయకులు ప్రతి ఒక్కరూ ఇది గమనించుకొని కెఎస్‌ఎస్‌లను వీలైనంద త్వరగా పూర్తిచేసి అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గొట్టిపాటి పూర్ణకుమారి, నాయకులు గొట్టిపాటి భానుగంగాధర్, అచ్చన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని తాలూకా సెంటర్‌లో గల బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త



మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. పూలే కుల నిర్మూలన పోరాటానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఆయన ఆశయం అన్నారు. ఊలే సత్యశోధక్ సమాజ్ స్థాపించి తన భార్య సావిత్రిబాయి పూలే తో ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# మే 10న జాతీయ లోక్ అదాలత్

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మే నెల 10వ తేదీన(రెండవ శనివారం) స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్), మండల న్యాయ సేవాధికార సంస్థ, పూర్తి అదనపు బాధ్యతలు ఛైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పవన్‌కుమార్ ఏకా శుక్రవారం తెలిపారు. స్థానిక కోర్టులో



జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన విషయాలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, ఇతర న్యాయవాదులతో చర్చించారు. పొన్నూరు కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, మనోవర్తి, కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, ప్రిలిటిగేషన్ కేసులు సామరస్యపూర్వకంగా రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. తద్వారా సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవచ్చన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేవిధంగా న్యాయవాదులు సహకరించాలని కోరారు. సమావేశంలో న్యాయవాదులు పిల్లి విజయకుమార్, కంచర్ల సుబ్బారావు, వి.సదానందరావు, నక్కా కృష్ణ, వసంతబాబు, మల్లెల ఈరేషు, ఎంఎస్‌కెటి సాయి,నత్తల వర్ధన్, బి.ప్రకాష్, న్యాయవాది గుమాస్తాలు అధ్యక్షుడు బిళ్ళా హేమంత్‌కుమార్, పులిపాక రామారావు, వి.సుబ్బారావు, రేపల్లె శ్రీనివాసరావు, వి.మల్లికార్జునరావు, షేక్ మస్తాన్ తదితరులున్నారు.

# ఘనంగా మహాత్మ పూలే 198వ జయంతి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే 198వ జయంతిని పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కవికోకిల శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి సంస్థ ఉపాధ్యక్షులు ఏఎన్ఆర్ జక్కం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బత్తిన శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ నేడు జ్యోతిరావు పూలే వంటి గొప్ప మహనీయులు గతంలోనే సాధించిన హక్కులన్నీ మళ్ళీ సంక్షోభం ఎదుర్కొంటున్నాయని దాని వలన ఈ రోజున మళ్ళీ కుల,మత,



లింగ వివక్ష చూపుతున్నారన్నారు. ఆదిపత్య శక్తులు నేడు గతాన్ని మళ్ళీ పునరావతం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని వీటికి ఎదురుగా వ్యతిరేకంగా ప్రజాస్వామికయుత ఒక దృక్పథంతో అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళినప్పుడే మళ్ళీ మన హక్కుల్నికాపాడు కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుజ్జర్లపూడి సురేష్‌బాబు, సంస్థ సభ్యులు గుజ్జర్లపూడి జాన్‌బాబు, కూచిపూడి కోటేశ్వరరావు, కలపాల ప్రేమ్‌కుమార్, పి.ఆనంద్ భరత్, న్యాయవాదులు షేక్.జానీ ఖాజావలి, గుజ్జర్లపూడి జయకుమార్, బంకా కిషోర్‌బాబు, శివరామకృష్ణ పాల్గొన్నారు.

# జెఎన్‌టియు కళాశాలలో రెడ్‌క్రాస్ రక్తదాన శిబిరం

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డి.పి.రాజు వారికి సహకారం అందించారు. డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.



నరసరావుపేట వంటి ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. యుక్త వయస్సులో రక్తదానం చేయడం వలన శరీరంలో మంచి జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యలు రావన్నారు. వేసవికాలంలో బ్లడ్ బ్యాంక్‌లో నిల్వలు తక్కువగా ఉన్నట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. రక్తదానం చేసినవారికి రెడ్‌క్రాస్ తరపున ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ మురళీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఎం.ఎన్.వి.శ్రీనివాసగుప్తా పాల్గొన్నారు.

# నూరుశాతం పన్నులు వసూలు చేయాలి

## -మునిసిపల్ ప్రత్యేకాధికారి వి.శంకర్

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** నూరుశాతం పన్నులు వసూలు చేసేవిధంగా సిబ్బంది ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి వి.శంకర్ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 2024-25ఆర్థిక సంవత్సరానికి వడ్డీ మాఫీపై 50శాతం రాయితీని ఈ నెలాఖరు వరకు పొడిగించిందన్నారు.



అదేవిధంగా 2025-26ఆర్థిక సంవత్సరం పన్ను చెల్లింపు దారులకు ఐదుశాతం రాయితీ కూడా ఇచ్చిందన్నారు. ఈ విషయాలను చెల్లింపుదారులకు తెలియజేసి నూరుశాతం ఫలితాలు సాధించేవిధంగా కృషి చేయాలన్నారు. మునిసిపల్ పరిధిలో పన్ను వసూలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ డిఇ వెంకయ్య, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలి

## -ఐసిడిఎస్ సీడీపివో ఎస్.వెంకటరమణ

**పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా, వారిలో రోగనిరోధక శక్తి పెరిగి సక్రమంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని ఐసిడిఎస్ సిడిపివో ఎస్.వెంకటరమణ సూచించారు. ఏడవ పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగంగా



పాతపొన్నూరు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులకు వెయ్యి రోజుల పోషకాహారాన్ని అమలు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజస్థాపకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. చిన్నారులను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలన్నారు. ఆరుబయట ఆటలను అలవాటు చేసేవిధంగా చూడాలన్నారు. జంక్‌ఫుడ్‌ను మాన్పించి చిరు ధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పలువురు గర్భిణీస్త్రీలకు శ్రీమంతాలు, పలువురు చిన్నారులకు అన్నప్రాసనలు, గర్భిణీస్త్రీల నమోదు వంటి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయురాలు బాలాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మహాత్మాజ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కార్యక్రమంలో పాల్గొని జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సమాజిక న్యాయం కొరకు, మహిళా సాధికారత ఉద్యమాలకు పూలే ఆదర్శమన్నారు. చదువులతోనే సమ న్యాయం, అభివృద్ధి సాధ్యమని పూలే నమ్మారని తెలిపారు. కుల వ్యవస్థ నిర్మూలన, స్త్రీ, పురుషులకు సమాన హక్కుల కోసం పోరాటం చేశారని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మెత కోటిరెడ్డి, కొట్టా కిరణ్, తిరుమలకొండ నరసింహారావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**బిసి సంఘాలు, సిపిఐ ఆధ్వర్యంలో...**

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు హాజరయ్యారు. కార్య క్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను అధ్యక్షత వహించారు. నాయకులు గురు ఆంజనేయులు, కొల్లిపర బాలాజీ, విశ్వేశ్వరరావు, ప్రసాద్, శేఖర్, మల్లికార్జునరావు, కడియం కోటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే చేసిన సేవలను



తెలియజేశారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నాయకులు కాసా రాంబాబు నాయకత్వం వహించారు. పార్టీ నాయకులు సత్యనారాయణరాజు, ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, జాన్‌సైదా, లక్ష్మీనారాయణ, గౌస్, శ్రీధర్, రమేష్ పాల్గొని మాట్లాడారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. జ్యోతిరావుపూలేకు నివాళులర్పించారు. అదే విధంగా ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి నాయకులు గూండాల ఆనంద్, కోట సుబ్బు, గూండాల నగేష్, విజయ్, నాగార్జున, రేపూడి కుమారి, యల్లారావు, మహేష్, కోటి, సాగర్ తదితరులు నాయకత్వం వహించారు. పూలేకు నివాళులర్పించి వారి ఆశయసాధన కొరకు కృషి చేస్తామన్నారు.

# బిసీలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## -బహుజన సమాజ్ పార్టీ డిమాండ్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జో ్యతిరావు



ఫూలే 199వ జయంతి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఘనంగా నిర్వహించారు.బిసి జనాభా ప్రకారం రాజ్యాధికారం దిశగా ఆయా కులాలకు 52శాతం రిజర్వేషన్ అమలుచేయాలని బిసి సమరభేరి నిర్వహించడం జరిగింది.జనాభా ప్రాతిపదికన సగానికిపైగా ఉన్న బిసి కులాల వారికి విద్య,వైద్య,ఉపాది రంగాల్లో 52శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ను బహుజన్ సమాజ్‌ఒ పార్టీ జోనల్ ఇన్‌చారీ . ఆర్‌జె మల్లికల్ డిమాండ్ చేశారు.రాజ్యాంగం అందించిన రాజ్యాంగ ఫలాలు అనుభవించేలా బిసీలను చైతన్యపరచడం ముఖ్యఉద్దేశ ్యమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు తెలిపారు.బహుజన రాజ్యాధికారమే బిసీల ఉన్నతికి పరిష్కారం అని మాన్యవర్ కాన్షిరామ్ ఏనాడో తెలిపాడని జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు తెలిపారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లాలోని బిసి కుల సంఘ నాయకులు,బిసి సమన ్వయ కమిటీ నేతలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు శుక్రవారం తెలియజేశారు. రెండవ శనివారం కావడంతో విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్రవారం తెలియజేశారు. రెండవ శనివారం కరెంట్ లైన్‌లు అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 33కెవి,11కెవి లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ సరఫరా పట్టణ పరిధిలో మొత్తం నిలిపివేస్తామన్నారు. డి-1 సెక్షన్, డి-2 సెక్షన్ పరిధిలోని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# నేటి నుండి కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు

**యడ్లపాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని పోసాని సుబ్బారావు చౌదరి స్మారక కళావేదికపై కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయ ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహించనున్నట్లు కళాపరిషత్ కమిటీ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈ



సందర్భంగా వారు వివరిస్తూ 12,13,14మూడు రోజుల పాటు నాటిక పోటీలు ఉంటాయని, ఇందులో తొలిరోజు 12వ తేది శనివారం మహాకవి కాళిదాసు కళాప్రాంగణంలో జ్యోతి ప్రదీపనంతో తెలుగు నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, నటరాజ పూజ డైరెక్టర్ పీపుల్స్ ట్రామా, పుడమిమైన్స్ ముత్తవరపు అరుణకుమారి పాల్గొంటారని, తదుపరి సౌజన్య కళా స్రవంతి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిను మూలకథ సలీం, నాటకీకరణ మరియు ధర్శకత్వం కెకెఎల్ స్వామి పఠాన్ జ్యూయలర్స్ వా రిసౌజన్యంతో నిర్వహణ తదుపరి సభా కార్యక్రమం, అనంతరం ఉషోదయా కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక రచన, దర్శకత్వం సీతారావమ్మ గార్ల జ్ఞాపకార్ధం అలోకం అమరలింగస్వామి వారి సౌజన్యంతో ఏర్పాటు. అనంతరం అమరావతి అర్ట్స్ గుంటూరి వారి చిగురుమేఘం నాటిక రచన కావూరి సత్యనారాయణ, దర్శకత్వం ఏపూరి హరిబాబు, డాక్టర్ చిగురుపాటి హరిప్రసాదు గారి జ్ఞానకార్ధం దండా వీరాంజనేయులు సౌజన్యంతో, 13వ తేది అదివారం రాత్రి అనంతలక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లింటెడ్ బోయపాలెం సామినేని కోటేశ్వరరావు జ్యోతి ప్రదీపనం, యంపిటిసి సభ్యులు లింగరావుపాలెం తోకల వీరరాఘవయ్య నటరాజ పూజ, అనంతరం శ్రీసాయి అర్ట్స్ కొలకలూరి వారి జనరల్ బోగీలు నాటిక రచన పోటి మాధవ్, దర్శకత్వం గోపరాజు విజయ్ దీనిని తోకల పెదకోటయ్య గారి రామయ్య రంగమ్మ గార్ల జ్ఞాపకార్ధం డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ సౌజన్యంతో తదుపరి సభాకార్యక్రమం, అనంతరం చైతన్య కళాస్రవంతి ఉక్కునగరం విశాఖ వారి "అ" సత్యం నాటిక రచన పిన్నమనేని మృత్యుంజయరావు, దర్శకత్వం పి బాలాజీనాయక్, బసవేశ్వర స్టోన్ క్రషర్ అలయకోట వారి సౌజన్యంతో నంబూరు కృష్ణారావు, కీశే కరుటూరి వెంకట్రావు. మూడవ నాటిక యంగ్ థియేటర్ అర్గనైజేషన్ విజయవాడ వారి "27" వ మైలురాయి నాటిక, రచన పిటి మాధవ్, దర్శకత్వం అర్ వాసుదేవరావు, మైత్రి దెవలపర్స్ బెంగుళూరు వారి సౌజన్యంతో నిర్వహణ, 14వ తేది సోమవారం నంబూరి వెంకయ్య చౌదరి లింగరావుపాలెం జ్యోతి ప్రదీపనం, గ్రామ సర్పంచ్ లింగారావుపాలెం కరీమూన్ నటరాజ పూజ నిర్వహణ, ప్రారంభం నాటిక అరవింద్ అర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటిక రచన వల్లూరి శివప్రసాద్, దర్శకత్వం గంగోత్రి సాయి. దీనిని లోకం వీరరాఘవయ్య జానకమ్మ గార్ల జ్ఞాపకార్ధం అలోకం పెద్దబ్బయ్య సౌజన్యంతో నిర్వహణ, తదుపరి సభా కార్యక్రమాలు, అనంతరం యవభేరి థియేటర్స్ హైదరాబాద్ వారి నా శత్రువు నాటిక రచన అక్కల తామేశ్వరయ్య, నిర్వహణ సునయన, గరికపాటి సుబ్బారావు సౌజన్యంతో మూడవ నాటిక మానవతా యడ్లపాడు వారి బావా ఎప్పుడొచ్చితీవు నాటిక రచన పివి భవాని ప్రసాద్, దర్వకత్వం జరుగుల రామారావు, దీనిని బాలాజి మినరల్స్ నెమకల్లు బళ్లారి వారి సౌజన్యంతో కపర్తి సురేష్, అలోకం వేణు, లోకరం చలపతిరావు, కందుల వె ంకట్రావు నిర్వహణలో జరుగనున్నాయని తెలిపారు.

# ఘనంగా జ్యోతిభా పూలే జయంతి వేడుకలు

కొల్లిపర,ఏప్రిల్ 11 ప్రభాతవార్త: జ్యోతిభాపూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎంపిపి భీమవరపు పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, డిఎల్‌పివో స్వరాజ్య రాణి, ఎంపి డి ఓ విజయలక్ష్మీ ,వివిధ శాఖాధి కారులు జ్యోతిభాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి



ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ జ్యోతిభాపూలే ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ విజయలక్ష్మీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కులనిర్మూలనకు పాడుబడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి భార్గవ్, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

# అచ్చతెలుగు కవి విశిష్ట సాహితీ సంపన్నుడు ధనేకుల

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** అచ్చ తెలుగుదనాన్ని మూర్తి భవించిన గొప్పసాహితీమూర్తి, కవి ధనేకుల వెంకటేశ్వరరావుని, భావితరాలకు తగినంత తెలుగు సాహిత్యాన్ని అందించి చిరస్మరణీయులయ్యారని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో సాహితీవేత్తలు, కవులు, గాయకులు ధనేకుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మేధావుల ఫోరం కన్వీనర్, సాహితీవేత్త పి. ఎస్. మూర్తి మాట్లాడుతూ దనేకుల రచనల్లో గొప్ప పాండవత్యం కదురమ్యంగా కనిపిస్తుందని వీరి రచనలు ఎన్నిసార్లు చదివినా విసుగు పుట్టదని తనవితీరని రీతిలో ఉంటుందన్నారు

# రైతు రుణాల రద్దు కోసం పోరాటం చేయాలి

**- ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి**

**కొల్లిపర, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కేంద్రంలో మోడీ ప్రభుత్వం రైతాంగం ఉద్యమం ఫలితంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేసినట్లు చేసి దొడ్డి దారిన అమలు



జరుపుతుందని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండల పరిధిలోని దావులూరులో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా రైతు సంఘ నాయకులతో కలసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ 1936 సంవత్సరంలో ఏర్పడిన అఖిల భారత కిసార్ సభ నాడు స్వాతంత్ర్యం కోసం జమిందారీ విధానం రద్దు కోసం పోరాడిందన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు కోటా చంద్రశేఖర్, ముక్కంటి వేణుబాబు, రవికుమార్, నాగరాజు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీకి జనసేన సత్కారం

**నరసరావుపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని, సభ్యులు డాక్టర్ కె. భారతీదేవి, మిరియాల వెంకటసుబ్బమ్మ, నాగసరపు హనుమత్‌ప్రసాద్, మల్లికార్జునరావులతో పాటు



డాక్టర్ బి.వి. రంగారావులను జనసేన నాయకులు సత్కరించారు. నూతన అభివృద్ధి కమిటీ పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జనసేన నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, కృష్ణంశెట్టి గోవిందు, ఆర్కే యాదవ్, వేములయ్య, సిద్ధయ్య, మల్లి, నిర్మల, శ్రావణి, మాధవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** మండలంలోని గండ్లూరు గ్రామం నందు గింజుపల్లి వారి వివాహ వేడుకకు శుక్రవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి

**సత్తెనపల్లి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** పట్టణంలోని తాలూకా సెంటర్‌లో బిసి సంఘం నాయకులు యర్రగొర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో



మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో కంటూ వెంకట్రామయ్య, బి.కమలాకర్, ప్రతిపాటి హరేకృష్ణ, ఏలూరు శివాచారి, చింకా అంకమ్మరావు, పిల్లుట్ల ఆంజనేయులు, పిక్కిల శివ, పులహరి భానోజీ, గుంజి విజయ్‌కుమార్, దుగ్గి బద్రయ్య, గుంటూరు తులసి రామ్, పి. రత్తయ్య, మంగళపురి నాగేశ్వరరావు, షేక్. సైదా తదితరులు పాల్గొన్నారు.

# చీకటి జీవోను తక్షణమే నిలుపుదల చేయాలి

**-మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొందుగల చైతన్య**

**పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** వక్ఫ్ ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవోను తక్షణమే నిలుపుదల చేయాలని మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది పొందుగల చైతన్య డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోకు నిరసనగా శుక్రవారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ కేంద్రంలోని



బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా వ్యతిరేక పాలనను చేస్తున్నారన్నారు. మైనార్టీ ఆస్తుల విషయంలో నాన్ ముస్లింల ప్రమేయాన్ని ఖండిస్తూ దళిత మైనార్టీల నుండి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఒంటెద్దు పోకడను మానుకోకపోతే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంజుమన్ కమిటి అధ్యక్షుడు, న్యాయవాది మగ్బుల్ బేగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన జీవోను వెంటనే ఉపసంహరించాలని, లేకపోతే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. జీవోను ఉపసంహరించుకునే వరకు సమ్మెలు, రాస్తారోకోలు, వివిధ రకాల మార్గాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. భారీ ర్యాలీ ఐలాండ్ సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై ఎస్పీపీరోడ్డు తదితర ప్రాంతాల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు గేరా సుబ్బయ్య, మొల్లా కరీమ్, షేక్ బాబ్జి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మాపూలే, సావిత్రిబాయిపూలేల జీవితాన్ని పాఠ్యంశంగా చేర్చాలి : డాక్టర్ కత్తి పద్మారావు

**పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మహాత్మాపూలే, సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రలను పాఠ్యాంశాలుగా చేర్చాలని మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు డిమాండ్ చేశారు. స్థానిక లుంబినీవనంలో శుక్రవారం మహాత్మాపూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడారు. తొలుత మహాత్మాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్త పద్మారావు మాట్లాడుతూ మహాత్మాపూలే, సావిత్రిబాయిపూలేలు 19వ శతాబ్దంలో ఆవిర్భవించిన విద్యా విప్లవ జ్యోతులన్నారు. మొదటి దళిత విద్యా ఉపాధ్యాయములని, స్త్రీ విద్యకు మొదటి పాఠశాలను నిర్మించిన జాతి వైతాళికులని కొనియాడారు. ప్రతి మండలంలో మహాత్మాఫూలే, సావిత్రబాయిఫూలేల విగ్రహాలను, గ్రంథాలయాలను నిర్మించాలన్నారు. అనంతరం కత్తి స్వర్ణకుమారిని శాలువాతో, బొకేలతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ కోశాధికారి వేము మాధవ్, గేరా ప్రసన్నకుమారి, దాసరి శ్యామల, జొన్నలగడ్డ రాణి తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్షికోత్సవంలో ఫిలిప్ మోరిస్

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మా 2024 ఇంటిగ్రేటెడ్ ఐక్యూఓఎస్, వీవ్, జడ్వైఎస్ వాణిజ్యీకరణ 10వ వార్షికోత్సవాన్ని ఆధునిక చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక వ్యాపార పరివర్తనల్లో ఒకదాన్ని సాధించేదిశగా మా ప్రయాణం గుర్తించే మైలురాయి ఏడాదిని జరుపుకుంటున్నట్లు ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాసెక్ ఓల్జాక్ తెలిపారు. వాటాదారులకు, భాగస్వాములకు పురోగతిని అందిస్తామన్నారు. సిగరెట్ల వాడకం లేకుండా చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

# విద్యార్థులకు ఐక్యూజెడ్10 ఆవిష్కరణ

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** హై ఫెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూజెడ్ 10 సిరీస్ 7300 ఎంఏహెచ్ బ్యాటరీతో శక్తివంతమైన కనెక్టివిటి, ఇమ్మర్సిన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విద్యార్థులకు మరింత సౌకర్యంగా డైనమిక్ జీవనశైలికి ఆత్మవిశ్వాసంతో కనెక్ట్ అవ్వడానికి శక్తినిస్తుంది.

# నెలాఖరులోపు రీ సర్వే పూర్తి చేయాలి

**పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ పవన్‌కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే పనులు ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. రికార్డులు పక్కాగా తయారు చేయాలన్నారు. రీ సర్వేలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామంలో మొత్తం 4,240ఎకరాలు, 3,971ఖాతాలు ఉన్నట్లు చెప్పారు. గ్రామం మొత్తాన్ని 18బ్లాకులుగా విభజించారు. ప్రస్తుతం సర్వేలో ఆరుటీములు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఒక్కో టీముకు ఇద్దరు సర్వేయర్లు, ఒక గ్రామ రెవెన్యూ అధికారి, ఒక గ్రామ సహాయకుడు ఉంటారని తెలిపారు. వల్లభరావుపాలెం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్నట్లు చెప్పారు. రైతులతో మాట్లాడి



సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కొంత మంది రైతులు తమకు సంబంధించిన పూర్తి విస్తీర్ణాలు నమోదు కాలేదని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. 12వ బ్లాక్‌ను సందర్శించిన పవన్‌కుమార్ అక్కడి రైతులతో మాట్లాడారు. ఇప్పటి వరకు గ్రౌండ్ ట్రూతింగ్ వర్క్ ఏ మేరకు పూర్తయిందన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు. ఇప్పటి వరకు 2,800ఎకరాల్లో జీటి వర్క్ పూర్తి అయిందన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను ఎఫ్‌పిఓఎల్ఆర్‌లో విఆర్వోలు నమోదు చేసి పరిష్కరించాలన్నారు. మ్యుటేషన్ వర్క్‌ను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సర్వే ఇన్‌స్పెక్టర్ పార్థసారథి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ పాల్గొన్నారు. సిబ్బందితో వేగవంతంగా రీ సర్వే పనులు చేయించాలని సత్యనారాయణకు సూచించారు.

# భక్తిశ్రద్ధలతో ద్వాదశ ప్రదక్షిణలు

**పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** పట్టణంలోని తెలగపాలెం శ్రీ కోదండ రామాలయంలో ఇటీవల జరిగిన శ్రీరామ నవమి వేడుకలు, మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో స్వామివారికి వివిధ రకాల హోమాలు, విశేషార్చనలు నిర్వహించారు. శాంతి కళ్యాణోత్సవాలు నిర్వహించారు. అనంతరం స్వామి



వారికి పవళింపు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయం అర్చకస్వామి చిలకపాటి లక్ష్మణ్‌రామాచార్యులు నేతృత్వంలో పలువురు అర్చకస్వాములు అందుకు సంబంధించిన పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు అల్లం సాంబశివరావు, ఉపాధ్యక్షుడు అప్పికట్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి శింగంశెట్టి శివ శంకర్, దేగల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమద్వాహన సేవ

**పొన్నూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం శ్రీ స్వామివారి హనుమద్వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపైకి వేంచేపుచేసి గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. తొలుత దేవాలయం స్వామివారికి వివిధ అభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. దేవాలయం అర్చకస్వామి గంజాం విజితేంద్ర నేతృత్వంలో పలువురు అర్చక స్వాములు పూజాధికార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కడవలతో తెచ్చిన నీటిని వారగా



పోసి నారికేళములు, కథలీఫలములు సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఉభయదాతలుగా పేర్లు నమోదు చేసుకొన్న భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగిశెట్టి నరసింహా దంపతులు, తదితరులు పూజాధికార్యక్రమాల్లో పాల్గొన్నారు

# ఎస్ఐను సన్మానించిన జనసేన నాయకులు

**పిట్టలవానిపాలెం, ఏప్రిల్11, ప్రభాతవార్త:** పిట్టలవాని పాలెం మండలం చందోలు పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా ఎం.వెంకట శివ కుమార్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆదేశానుసారం పిట్లవానిపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా) మరియు జనసేన




నాయకులు సయ్యద్ అన్సారి, షేక్ రఫీ, సయ్యద్ సద్దాం, షేక్ అలీ, చల్లపల్లి ఏసోబు, దుశ్యాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# కోన ప్రీమియర్ లీగ్ విజేత చిన్న పులుగువారిపాలెం

**కర్లపాలెం, ఏప్రిల్11, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న కోన ప్రీమియర్ లీగ్



క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. చిన్న పులుగువారిపాలెం జట్టు నర్రవారిపాలెం జట్టుపై 4 పరుగులు తేడాతో విజయం సాధించింది. దీంతో మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన చినపులుగువారి పాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 103 సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నర్రవారిపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 101 పరుగు సాధించారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ ఆఖరికి విజయం చిన పులుగువారిపాలెం జట్టును వరించింది. మూడవ బహుమతిని పేరలి జట్టు సాధించింది. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఆట్ల ఉర్లరెడ్డి, బెస్ట్ బ్యాట్స్మెన్ గా పేరలికి చెందిన జోసెఫ్, బెస్ట్ బౌలర్ గా శశి, బెస్ట్ ఆల్ రౌండర్ గా యల్లావుల వంశీకృష్ణ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపీపీ యారం వనజ, మండల కన్వీనర్ ఏడుకొండలు, పిట్టలవానిపాలెం కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, బండ్లమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్పు బెనర్జీ, మార్పు రత్నం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతిని ప్రముఖ వ్యాపారవేత్త, భవిష్యత్తు నాయకుడు కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతి యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే వ్యక్తిగత బహుమతులను నర్రా సుబ్బారావు, మరక రాజు, నర్ర గోపి, మరక మాధవ గోపి, నర్రా నాగరాజు అందజేశారు. డబ్బుకూటి పృథ్వీరాజ్ అక్కల వెంకయ్య స్వామి యల్లవుల మణికంఠ, యల్లావుల అంకమ్మ, నర్ర మణికంఠ వ్యవహరించారు.

# ఏసి విభాగంలో వృద్ది సాధించిన శాంసంగ్

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఈ ఏడాది జనవరి, మార్చి నెలల మధ్య ఎయిర్ తమ కండీషనర్ల అమ్మకాలు రెండు రెట్లు పెరిగి 20-25శాతం కంటే పరిశ్రమ వృద్ధిని సాధించామని, పదిశాతం మార్కెట్ వాటా సాధించామని శాంసంగ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ ముప్రాస్ ఆలం తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘన నివాళులు

**విజయవాడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావుపూలే 119వ జయంతి సందర్భంగా శుక్రవారం బెజవాడ బార్ అసోసియేషన్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి ఆశయాల స్ఫూర్తిగా దేశ న్యాయవ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి ఎస్సీ ఎస్టీ బిసి వంటి బిసి తదితర బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి ఎనలేని కృషి చేసి కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి పి శివశంకర్ ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులను ఆయన ఆత్మకథ "అదొక్కటే ముగింపు" పుస్తక పరిచయం బెజవాడ బార్ అసోసియేషన్ బార్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎకె భాష, కెవి రంగారావు



అధ్యక్షతన పి శివశంకర్ తనయుడు డాక్టర్ పి విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వి గురునాధం, బార్ కౌన్సిల్ మెంబర్ ఎస్ మల్లేశ్వరరావు, ఈసి మెంబర్ పడవల ఏడుకొండలు, సంపర శ్రీనివాసరావు, వేముల శ్రీనివాస్, నామాల కోటేశ్వరరావు తదితర న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటి వద్దనే చెత్తను సేకరించాలి

**-ఇన్‌ఛార్జి కమీషనర్ చంద్రశేఖర్**

**విజయవాడ కార్పొరేషన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, రోడ్లపైన ఎవరు వ్యర్థాలు వేయకుండా ఎప్పటికప్పుడు ఇంటి వద్దనే సేకరణ చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కమీషనర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సర్కిల్-1 పరిధిలోని గాంధీ హిల్, పరిసర ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జెండా



చెట్టు వద్ద ఉన్న లోడర్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలన్నారు. లోడర్ పాయింట్లలో కూడ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రమైన వాతావరణనానిన నెలకొల్పాలన్నారు. గాంధీ హిల్ వద్ద వద్ద ఔట్ ఫాల్ డ్రెయిన్‌లో జరుగుతున్న డీ సిల్టింగ్ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎక్స్‌కేటర్ ద్వారా తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి ఎప్పటికప్పుడు వ్యర్థాలన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గాంధీజీ మహిళా కళాశాల వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను పరిశీలించారు. టోకెన్లు సమయానికి ఇస్తున్నారా లేదా, అన్న క్యాంటీన్ సమయపాలన పాటిస్తున్నారా లేదా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారా లేదా వంటి అంశాలను ఆయన ప్రజలనడిగి తెలుసుకొన్నారు. ఈ పర్యటనలో ఇంఛార్జ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి గొడ్డలిపెట్టు

**ఎ కొండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా తెచ్చి ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లును ప్రజాస్వామ్య సెక్యులర్ లౌకిక వాదానికి గొడ్డలిపెట్టని ఆ బిల్లును వెంటనే రద్దు చేసి ముస్లిం మైనార్టీల మనోభావాలను రాజ్యాంగ విలువలను కాపాడి ఆదుకోవాలని



ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టౌన్‌లో ముస్లింల ఐక్యవేదిక శుక్రవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన శాంతి ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం ముస్లిం ఐక్య వేదిక నేతలు అందచేశారు.

**విస్సన్నపేట :** ఈ వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం రాజ్యాంగ స్ఫూర్తిగా విఘాతమని ఈ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించి ముస్లీముల మనోభావాలను సెక్యులర్ స్ఫూర్తిని కాపాడాలని తహశీల్దార్ కె కళ్యాణికి వినతిపత్రం అందచేశారు.

# రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు నష్టం జరగదు

**-డిసిఎంఎస్ సూపర్‌వైజర్ రామకృష్ణ వెల్లడి**

**ఎ కొండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూర నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కె) సూపర్‌వైజర్ దద్దనాల రామకృష్ణ పరిశీలించారు. రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై తగు సలహాలు సూచనలు సిబ్బందికి తెలియచేశారు. ఈ మండలంలో రైతుల నుండి ప్రతి



ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతుకు నష్టం కలుగకుండా రైతుకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పనిచేయాలని రామకృష్ణ తెలిపారు. డిసిఎం ఎస్ సపోర్టింగ్ ఏజెన్సీలన రామకృష్ణ సందర్శించి సిబ్బంది పనితీరును పరిశీలించారు.

# గ్యాస్‌ధర పెంపు సామాన్యుడికి మోయలేని భారం

**ఎ కొండూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ఎన్‌డిఎ ప్రభుత్వాలు పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎ కొండూరు మండలం చీమలపాడు కొత్తూరు సెంటర్‌లో శుక్రవారం నిరస ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదరి శ్రీ పానెం ఆనందరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి అనేకసార్లు గ్యాస్ ధరలు పెంచిందని తిరిగి మళ్లీ సిలెండర్‌కు రూ.50లు, పెట్రోల్‌కు రూ.2లు పెంచి సామాన్య ప్రజానీకానిపై పెనుబారాలు మోపడంతో నిత్యవసర ధరలు చుక్కలనంటాయని ఈ విషయంలో జనసేన అధినేత డిసిఎం పవన్‌కళ్యాణ్ కనీసం నోరు మెదపకపోవడం రాష్ట్రంలో ఇది మంచి ప్రభుత్వ అని ఎన్నికల ముందు ఓటర్లను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం తీరా అధికారంలోకి వచ్చాక గ్యాస్, పెట్రోల్, నిత్యవసర ధరలు పెంచడంతో ఇది మంచి ప్రభుత్వమా ! ఇలానే ఉంటుందా మంచి ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వ వాగ్దానాలుమోసపూరితమేనా అని ఆనందరావు ఎద్దేవా చేశారు. ప్రజలు సృష్టించిన సంపదను ప్రధాని మోడీ అంబానీ అదానికి దోచి పెడుతున్నారని దీన్ని ప్రజలందరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైన ఉందని పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించకపోతే ప్రజా పోరాటాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెపుతామని ఆనందరావు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పి గోపి, కోలా నరసింహారావు, మరియమ్మ, ఎలిజబెత్ రాణి, ఎస్ మోహన్‌రావు, మేకల సుమలత, జల్లి మార్తమ్మ, సోమా కల్పనాదేవి, మేకల స్వరాజ్యం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

12-4Pg5.qxd:12-4Pg5.qxd 01/01/01 8:31 AM Page 1



# అమెరికాపై చైనా 125%సుంకాలు



**బీజింగ్, ఏప్రిల్ 11:** యూఎస్ చైనా మధ్య వాణిజ్యయుద్ధం మరింత ముదురుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఎగుమతులపై 145 శాతం విధించినందుకు ప్రతీకారంగా, చైనా శుక్రవారం అమెరికా దిగుమతులపై సుంకాలను ఏకంగా 125శాతానికి పెంచింది. ఇంతకు ముందు అమెరికన్ దిగుమతులపై చైనా 84 శాతం వరకు సుంకాలు విధించింది. దీనితో యూఎస్ దిగుమతులపై చైనా కొన్ని ఆంక్షలు విధించింది. తరువాత ఈ సమస్య పరిష్కారానికి డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరపడానికి కూడా సిద్ధమైంది. అయితే ట్రంప్ మొండి వైఖరితో చైనా తీరులో మార్పు వచ్చింది. తాము ఎక్కడా తగ్గబోమని స్పష్టం చేసింది. తాజాగా అమెరికా దిగుమతులపై సుంకాలను 125 శాతానికి పెంచినట్లు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. అమెరికా సుంకాలు పెంచడంపై తాము కూడా డబ్ల్యూటీఓలో దావా వేసినట్లు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. తాజా అమెరికా టారిఫ్ నోటిఫికేషన్ ప్రకారం, చైనాపై మొత్తం వాణిజ్య సుంకాలు 145 శాతంగా ఉన్నాయి. వాస్తవానికి ట్రంప్ చైనా, భారత్‌తో సహా చాలా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. కానీ ఏ దేశం కూడా యూఎస్‌పై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధపడలేదు. కానీ ఒక్క చైనా మాత్రం అమెరికాను ఢీకొంటూ పోటాపోటీగా ప్రతీకార సుంకాలు విధిస్తోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినట్లయింది. మరోవైపు అమెరికాసుంకాల యుద్ధమే చేయాలనుకుంటే తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టంచేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరిస్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌర వం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.



## ప్రపంచదేశాలపై టెక్నాలజీ, టారిఫ్‌ల ప్రభావం:జైశంకర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రెండు టీలు కీలకంగా పనిచేస్తున్నాయని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు. టెక్నాలజీ, ట్యారిఫ్‌లపై ఆయన వ్యంగ్యోక్తులు విసిరారు. మారుతున్న పరిస్థితుల క్రమంలో టిపదం చర్చించేందుకు సమావేశం అయ్యామన్నారు. ప్రపంచంతో అనుసంధానమయ్యే విధానాన్ని యుఎస్ ప్రాథమికంగా మార్చేసింది. దాంతోప్రపంచంపై దానివరిణామాలుకూడా ఉంటాయి. ముఖ్యంగా టెక్నాలజీరంగంలో అవి మరింత తీవ్రంగా ఉంటాయి. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం ఒకటే అందుకు కారణంకాదు. దాంతోపాటు ఆదేశ సాంకేతిక పురోగతి అత్యంతకీలకం. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో టెక్నాలజీ కీలకంగా పనిచేస్తోందన్నారు. అందుకే మేక్ అమెరికా గ్రేట్ అగైన్(మాగా)కు టెక్కు మధ్య సంబంధంఉంది. 2016 నుంచి 2020 వరకూ ఇది అంత స్పష్టంగా లేదని అన్నారు. చైనా స్థిరమైన ఎదుగుదలను ప్రస్తావిస్తూ ఐరోపాలో నెలకొన్న ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు కూడా ప్రస్తావించారు. టారిఫ్=పరంగా ట్రంప్ కఠినవైఖరి ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపిస్తోందని అన్నిచోట్ల టారిఫ్ పదమే ఘోషిస్తోందన్నారు. అలాగే ఇపుడు సాంకేతికరంగంలో కృత్రిమమేధ ఎక్కువ వినిపిస్తోందని అమెరికా, చైనా పోటాపోటీగా ముందుకు వెళుతున్నాయని, దేశ ఎదుగుదలలో టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమనే ఉద్దేశంలో తాజాగా మంత్రి మాట్లాడారు.



## ఆనాటి ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నాం: అసోం సిఎం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుడు తహవ్వుర్‌హుస్సేన్ రాణాను ఎన్ఐఎ ఢిల్లీ తీసుకువచ్చిన క్రమంలో అస్సాం సీఎం ఆనాటి భయంకర సంఘటనలు గుర్తు చేసుకున్నారు. ఉగ్రదాడులు జరిగిన రోజున తాను ముంబయి తాజ్ హోటల్‌లో బస చేయాల్సి ఉండగా షెడ్యూలు మారడంతో మరో హోటల్‌లో దిగానని తెలిపారు. దాంతో ఆ దాడు లనుంచి తృటిలో తప్పించుకోగలిగానని అన్నారు. ఎన్ఎస్జీ ఆపరేషన్ ఇంకా తన కళ్ల ముందే మెదులుతోందని కర్మ సిద్ధాంతం ప్రకారం ఉగ్రదాడుల వెనక ఉన్న సూత్రధారులకు ఏదోఒకరోజు శిక్షపడుతుందని తాను భావించినట్లు తెలిపారు. పదహారేళ్ల తర్వాత తహవ్వుర్ రాణాను దేశంలో చూస్తుంటే న్యాయవ్యవస్థపై మరింత విశ్వాసం పెరుగుతోందన్నారు. కేంద్రంలో ఉన్న బలమైన నాయకత్వం ఇటువంటి చర్యలు తీసుకోవడంద్వారా భారత్‌పై దాడులుచేయాలంటే ముష్కరులు రెండోసారి ఆలోచిస్తారని హిమంత బిశ్వశర్మ తన సోషల్ మీడియాలో పోస్టుచేసారు. ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్‌రాణా పాకిస్థాన్ మూలాలున్న కెనడా జాతీయుడు. ముంబయి దాడుల కుట్రదారుగా భారత్ ఆధారాలు ఇవ్వడంతో రాణాను 2009 అక్టోబరులో ఎఫ్‌బిఐ అరెస్టుచేసింది. చికాగాలో ఆతడిని పట్టుకుంది. అయితే తనకు ఇందులోభాగస్వామ్యంలేదని కేసునుంచి తప్పించుకున్నాడు. 2011లో మరో కేసులో ఆతడు అరెస్టు కావడంతో 14 ఏళ్ల జైలు శిక్షపడింది. అప్పటినుంచి భారత్ ఆతడికోసం ప్రయత్నిస్తోంది. రాణాను భారత్‌కు అప్పగించడానికి ట్రంప్ అంగీకరించిన క్రమంలో అక్కడి అధికారులు ఆతడిని ఎన్ఐఎకు అప్పగించారు.

# అత్యాచారఘటనపై ప్రధాని సీరియస్

## కఠిన చర్యలు తీసుకోవాలని వారణాసి కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు



**వారణాసి, ఏప్రిల్ 11:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచారఘటన దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోడీ అన్నారు. ఆరు రోజులపాటు 23 మంది వ్యక్తులు 19ఏళ్ల యువతిపై అత్యాచారం చేయడం అమానవీయ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసారు. వారణాసికి వచ్చిన వెంటనే ఈఘటనపై మోడీ ఆరా తీసారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఆదేశించారు. గతనెల 29వ తేదీ బాధిత యువతి కొంత మంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాలప్రకారం కొందరు యువకులు తనను పలు హోటళ్లు, హుక్కాబార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తులో పోలీసులు తొమ్మిదిమందిని అరెస్టు చేసారు. కోర్టు వారిని జ్యుడిషియల్ కస్టడీకి పంపించింది. ఇదిలా ఉండగా వారణాసి పర్యటనలో భాగంగా బహిరంగసభలోమోడీ పాల్గొన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గరులబ్దిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందచేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశీనాది. నేను కాశీకి చెందినవాడిని అని కార్యకర్తలనుద్దేశించి అన్నారు. వారణాసి మోడీ సొంత నియోజకవర్గం. 2014 నుంచి ఇప్పటివరకూ మూడుసార్లు అక్కడి నుంచి విజయం సాధించారు.

# హిందువులపై తమిళమంత్రి అవమానకర వ్యాఖ్యలు

**చెన్నై,ఏప్రిల్ 11:** హిందువులు నుదుట పెట్టుకునే తిలకం ఆచారంపై మంత్రి అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. వేశ్యతో ముడిపెట్టి ఒక జోక్ వేశారు. దీంతో ఆ మంత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పార్టీ పదవి నుంచి ఆయనను తొలగించారు. తమిళనాడు అటవీ శాఖ మంత్రి, సీనియర్ డీఎంకే నేత కే పొన్ముడి ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడారు. హిందూ మతపరమైన బొట్టును శృంగారంతో ముడిపెట్టారు. 'మహిళలు, దయచేసి అపార్థం చేసుకోకండి. ఒక వ్యక్తి ఒక వేశ్య వద్దకు వెళ్తాడు. అతడు శైవుడా లేదా వైష్ణవుడా అని ఆమె అడిగింది. అతడికి అర్థం కాకపోవడంతో ఆమె స్పష్టత ఇచ్చింది. అడ్డ బొట్టు లేదా నామం వైష్ణవానికి సంబంధించిన నిలువు తిలకం అతడు ధరిస్తాడా అని అడిగింది. ఆ వ్యక్తి శైవుడైతే 'పడుకునే' పొజిషన్, వైష్ణవుడు అయితే 'లేచి నిలబడే' పొజిషన్ ఉంటుందని ఆమె వివరించింది' అని జోక్ వేశారు. కాగా, డీఎంకే మంత్రి పొన్ముడి వివాదస్పద వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. డీఎంకే ఎంపీ కనిమొళి కూడా ఆయన వ్యాఖ్యలను ఖండించారు. 'మంత్రి పొన్ముడి సంగం ఆమోదయోగ్యం కాదు. ప్రసంగానికి కారణం ఏమైనప్పటికీ, అలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు ఖండించదగినవి' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. బీజేపీ నాయకురాలు ఖుష్బు సుందర్, సింగర్ చిన్మయి శ్రీపాద తదితరులు ఘాటుగా విమర్శించారు. మరోవైపు డీఎంకే కూడా వేగంగా స్పందించింది. పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి నుంచి పొన్ముడిని తొలగించింది. ఆయన స్థానంలో ఎన్ శివను నియమించింది. కాగా, 2011 నాటి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పొన్ముడికి విధించిన శిక్షను సుప్రీం కోర్టు గత ఏడాది నిలిపివేసింది. దీంతో సీఎం స్టాలిన్ ఆయనను తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అయితే పొన్ముడి వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ పదవి నుంచి ఆయనను తప్పించినప్పటికీ మంత్రి పదవి నుంచి తొలగించలేదు.

# హంతకుడిని పట్టించిన ముక్కుపుడక!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** దేశరాజధాని నగరంలో నెల రోజులక్రితం జరిగిన ఒక హత్యకేసును పోలీసులు ఛేదించారు. మృతురాలు శరీరంపై ఉన్న ముక్కుపుడకనే ఈకేసు ఛేదనకు కీలకంగా ఉపయోగపడింది. ముక్కుపుడక ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఢిల్లీలోని అనిల్‌కుమార్ అనే వ్యాపారి భార్య సీమాసింగ్‌ను నెలరోజులక్రితం గొంతునులిమి హత్యచేసాడు. ఆ తర్వాత మృతదేహాన్ని బెడ్ షీట్‌లో చుట్టి దానికి రాళ్లు, ఇటుక కట్టి కారులో తీసుకెళ్లి దక్షిణ ఢిల్లీలోని మురుగుకాల్వలో పడేశాడు. గతనెల 15న కాల్వలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దాంతో ఘటనాస్థలానికి చేరుకన్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు. పోస్టుమార్టంలో ఆమెను గొంతునులిమి చంపినట్లు తేలింది. కానీ మృతురాలు ఎవరనేది గుర్తించడం కష్టం అయింది ఈ క్రమంలోపోలీసులు ఆమె ఒంటిపై లభించిన ముక్కుపుడకపై పడింది. దక్షిణ ఢిల్లీలోని ఒక జ్యుయెలరీ దుకాణంలో ఆముక్కుపుడకను చూపిస్తే అది తామే అమ్మినట్లు జ్యుయలరీ యజమాని గుర్తించారు. బిల్లును తీస్తే అది అనిల్‌కుమార్‌పేరిట ఉంది. అనిల్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు ఇంటరాగేషన్‌చేస్తే నేరం అంగీకరించాడు. సీమాసింగ్‌పుట్టింటివివరాలు తెలుసుకున్న పోలీసులు ఈనెల 1న వారిని పిలిపించి మృతదేహాన్ని గుర్తించాలనికోరారు. దాంతో సీమాసింగ్ సోదరి, కుమారుడు ఆమె మృతదేహాన్ని గుర్తించారు. ఆ తర్వాత వారికి సీమాసింగ్ భౌతికకాయం అప్పగించారు. సోదరి బబితాసింగ్ మాట్లాడుతూ పోలీసులు చెప్పే వరకూ తమ సోదరి హత్య జరిగిందన్న విషయం దాచి పెట్టారన్నరు. గతనెల 11న చివరిసారి సీమాకు ఫోన్ చేసానని కానీ అనిల్ మాట్లాడాడని బబిత చెప్పింది. ప్రస్తుతం సీమా మనసు బాగోలేదని మాట్లాడే మూడ్‌లో లేదని ఆమె మంచి మూడ్‌లోకి వచ్చినపుడు తానే మాట్లాడిస్తానని అనిల్‌కుమార్ చెప్పినట్లు ఆమె వెల్లడించింది. కానీ పోలీసులు హత్యవార్త చెప్పే వరకూ అనిల్‌కుమార్ ఫోన్ చేయించలేదని తెలిపింది.

# అన్నాడిఎంకెతో బిజెపి పొత్తు: అసెంబ్లీ ఎన్నికల్లో కలిసే పోటీ

## తమిళనాడు బిజెపి చీఫ్‌గా నయినార్ నాగేంద్రన్

**చెన్నై, ఏప్రిల్ 11:** తమిళనాడు ప్రతిపక్షపార్టీ అన్నాడిఎంకె, భారతీయ జనతాపార్టీల మధ్య పొత్తులు కుదిరాయి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రెండుపార్టీలు కలిసి పోటీచేస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. మాజీ సీఎం ఎడప్పాడి పళనిసామి నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్నికల్లోపోటీచేస్తామని ఆయన స్పష్టంచేసారు. చర్చల అనంతరం జరిగిన మీడియాతోమాట్లాడిన అమిత్‌షా పొత్తులపై స్పష్టత ఇచ్చారు. మాజీసీఎం పళనిసామి మాట్లాడుతూ రెండుపార్టీలు గతంలో పొత్తులు



పెట్టుకున్నాయన్నారు. రెండుపార్టీలు కలిసే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి వెళతాయన్నారు. అవసరమైన రెండుపార్టీలు కనీస ఉమ్మడి ప్రణాళికను రూపొందించుకుంటాయని అమిత్‌షా చెప్పారు. అన్నాడిఎంకెకి ఎలాంటి షరతులు, డిమాండ్లు లేవని, ఆపార్టీ అంతర్గత విషయాల్లో తాము జోక్యంచేసుకోమని ఈకూటమి ఎన్డీయేకి అన్నా డిఎంకెకి రెండింటికి ప్రయోజనకరంగా ఉంటుందని అమిత్‌షా చెప్పారు. 1988లో దివంగతమాజీ సీఎం జయలలిత నేతృత్వంలో బిజెపి అన్నాడిఎంకె పార్టీలు పొత్తులు పెట్టుకున్నపుడు లోక్‌సభలో భారీ విజయం నమోదుచేసాయని అమిత్‌షా అన్నారు. ఒక దశలో ఈక ఊటమి తమిళనాడులోని 39 లోక్‌సభ స్థానాలకు 30 స్థానాలు గెలుచుకుందన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ఎన్డీయే సులువుగా గెలుస్తుందని షా ధీమా వ్యక్తంచేసారు. ఇక సీట్లపంపిణీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రిత్వశాఖల పంపిణీ రెండూ కూడా తర్వాత నిర్ణఇస్తామని అమిత్‌షా అన్నారు. తమిళనాడులో నిజమైన సమస్యల నుంచి దృష్టిమళ్లించడానికి డిఎంకె సనాతన ధర్మ, త్రిభాషా విదానం వంటి వాటిని లేవనెత్తుతోందని ఆయన విమర్శించారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకె అవినీతి, శాంతిభద్రతల సమస్యలు, దళితులు మహిళలపై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలుఓటేస్తారని చెప్పారు. రూ.39వేలు కోట్లమద్యం కుంభకోణం, ఇసుక తవ్వకాల కుంభకోణం, ఎస్సీటీఓ స్కామ్, రవాణా కుంభకోణాలను డిఎంకె పార్టీచేసిందని అమిత్‌షా దుయ్యబట్టారు. తమిళనాడుప్రజలకు డిఎంకెపార్టీ, సీఎం స్టాలిన్ ఆతడి కొడుకు ఉదయనిధి స్టాలిన్ సమాధానాలు చెప్పాలని డిమాండ్‌చేసారు.

**తమిళనాడు బిజెపి చీఫ్‌గా నాగేంద్రన్:** కాగా తమిళనాడు బిజెపి అధ్యక్ష ఎన్నికల బరిలో తాను లేనని ఇటీవల ప్రస్తుత చీఫ్ అన్నామలై ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈపదవికి తిరునల్వేలి బిజెపి ఎమ్మెల్యే నయినార్ నాగేంద్రన్ నామినేషన్‌పత్రాలు సమర్పించారు. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. టినగర్‌లోని రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి వచ్చిన ఆయన ఒక్కరే నామినేసన్ దాఖలుచేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమేనని వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర అధ్యక్షపదవికి నాగేంద్రన్ పేరును అన్నామలై, కేంద్ర మంత్రి ఎల్‌మురుగన్, కేంద్రమాజీ మంత్రిపోన్ రాధాకృష్ణన్‌తోపాటు మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్‌లు ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా బిజెపి అధ్యక్షుడు అన్నామలై సేవలను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రశంసించారు. ఆయన పనితీరుప్రశం సనీయమని, ప్రధానిమోడీ విధానాలనుప్రజలకు చేరవేయడం లోనైనా, పార్టీ కార్యక్రమాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లడం లోనైనా ఆయన పనితీరు కృషి అపూర్వమని కొనియాడారు. అన్నామలై సంస్థాగత నైపుణ్యాలను పార్టీ జాతీయ స్థాయిలో వినియోగించుకుంటుందని ఆయన అన్నారు.



# ఇడికి ప్రాథమిక హక్కుంటే.. జనం గురించి ఆలోచించాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)కు ప్రాథమిక హక్కులుంటే.. ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఎఎన్) స్కామ్ దర్యాప్తును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదలీ చేయాలని ఇడి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 అనేది వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిన సమయంలో కోర్టులను ఆశ్రయించి వాటిని పునరుద్ధరించుకోవడానికి అవకాశం కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగం ద్వారా పరిష్కారాలు పొందే హక్కును కల్పిస్తుందని గుర్తు చేసింది. బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసిన తర్వాత సోలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి కోరారు. అదే సమయంలో మాట్లాడుతూ 'ఇడికి కూడా ప్రాథమిక హక్కులు ఉంటాయి' అని వ్యాఖ్యానించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ 'ఇడికి ప్రాథమిక హక్కులు ఉంటే.. అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలి.' అని చురకలు అంటించి.. పిటిషన్ ఉపసంహరణకు అనుమతించింది. ఈ కేసులో నిందితుడైన మాజీ ఐఎఎస్ అధికారికి గతేడాది మంజూరైన ముందస్తు బెయిల్ దుర్వినియోగమైందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. దీనికి తోడు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని ఏజెన్సీలు ఓ హైకోర్టు జడ్జితో టచ్‌లో ఉంటున్నాయని పేర్కొంది. దీంతో మనీలాండరింగ్ కేసులోని కొందరు నిందితులకు న్యాయపరంగా ఉపశమనం కల్పిస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఈ కేసులో అత్యున్నత స్థాయి వ్యక్తులకు కేటాయించిన ముందస్తు బెయిళ్లను కూడా రద్దు చేయాలని ఇడి కోరుతోంది. దీంతోపాటు కేసును ఢిల్లీకి బదలీ చేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యక్రమాలను పర్యవేక్షించే నాగరిక్ అపుర్తి నిగమ్ కార్యాలయాలపై 2015లో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ దాడులు చేసి, రూ. 3.6కోట్ల నగదు స్వాధీనం చేసుకొంది. బియ్యం నమూనాలు చాలా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించింది. అవి అసలు మనుషులు తినేలా లేవని తేల్చింది. నాడు ఈ సంస్థకు అనిల్ తుతేజా ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు.

# ఇజ్రాయెల్ దాడులు.. హమాస్ స్నైపర్ ఫోర్స్ కమాండర్ హతం



**టెల్‌అవీవ్, ఏప్రిల్ 11:** గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ అట్టుడుకుతోంది. హమాస్ కీలక ఆయుధ స్థావరాలు, నేతలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడుతున్నాయి. గురువారం ఐడీఎఫ్‌కు చెందిన విమానాలు, డ్రోన్లు, హెలికాప్టర్లు హమాస్‌కు చెందిన 40 స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో హమాస్ స్నైపర్ ఫోర్స్ టెల్ సుల్తాన్ బెటాలియన్ కమాండర్ అహ్మద్ ఐయాద్ మహమ్మద్ ఫర్హాత్ హతమయినట్లు వెల్లడించారు. మహ్మద్ ఫర్హాత్ హమాస్ ఇజ్రాయెల్‌పై అనేక దాడులకు పథక రచన చేసినట్లు, సైన్యాన్ని ముందుండి నడిపినట్లు తెలుస్తోంది. అతడిని హతమార్చడంలో ఇజ్రాయెల్ మరో విజయం సాధించిందని ఐడిఎఫ్ పేర్కొంది.

రఫా, ఖాన్ యూనిస్, మొరాగ్ కారిడార్ ప్రాంతాల్లో తమ దళాలు దాడులు చేయగా పలువురు హమాస్ కార్యకర్తలు మృతి చెందినట్లు వెల్లడించింది. పెద్ద మొత్తంలో భూగర్భ మౌలిక సదుపాయాలు ధ్వం సమయ్యాయని తెలిపింది. బుధవారం వైమానిక దాడిలో కూడా దాదాపు 40 హమాస్ లక్ష్యాలను నాశనం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇప్పటికే గాజాలో 50 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి తెచ్చు కున్నట్లు పేర్కొంది.

గత 18 నెలలుగా సాగుతున్న గాజా యుద్ధంలో 50వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలు. హమాస్ వద్ద ఉన్న ఇజ్రాయెలీ బందీలను విడుదల చేసేంత వరకూ దాడుల తీవ్రత పెంచుతూనే ఉంటామని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. కాగా పాలస్తీనియన్లకు నిలువ నీడ లేకుండా చేయడమే ధ్యేయంగా మౌలిక సదు పాయాలు మళ్లీ వాడుకోలేని విధంగా తాము ధ్వంసం చేస్తున్నామని అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి)కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐదుగురు ఇజ్రా యెల్ సైనికులు పేర్కొన్న విషయం తెలిసిందే.



# హెలికాప్టర్ ప్రమాదానికి మూలం పెంగ్విన్

## జనవరిలో జరిగిన ప్రమాదంపై దక్షిణాఫ్రికా సిఎఎ నివేదిక

**ఈస్టర్న్‌కేఫ్(సౌతాఫ్రికా), ఏప్రిల్ 11:** హెలికాప్టర్ సుడులు తిరిగుతూ కూలిపోయిన సంఘటనకు ప్రధాన కారణం ఒక పెంగ్విన్ అని దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది జనవరి 19న ఈస్టర్న్ కేప్ ప్రాంతంలోని బర్డ్స్ ద్వీపంనుంచి రాబిన్సన్ ఆర్44 రావెన్2 అనే హెలికాప్టర్ పైకి ఎగిరింది. 50 అడుగుల ఎత్తుకు లేవగానే ఒక్కసారిగా అదుపుతప్పి నేలను ఢీకొంది. ఈ ప్రమాదం నుంచి అందులోని ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. దక్షిణాఫ్రియా సివిల్ ఏవియేషన్ అథారిటీ దీనిపై దర్యాప్తుచేపట్టింది. ఈ నాలుగు సీట్ల హెలికాప్టర్‌లో పెట్టెలో ఉంచిన పెంగ్విన్ ప్రమాదానికి కారణమని దర్యాప్తు బృందం తేల్చింది. సురక్షితపద్ధతుల్లో ఉంచకపోవడంతోనే ఇదంతా జరిగిందని తేల్చింది. విమానంలో పైలట్ ముగ్గురు ప్రయాణీకులున్నారు. వీరిలో ఒక నిపుణుడు పంగ్విన్‌ను పోర్టు ఎలిజబెత్‌కు తరలించాలని కోరడంతో పైలట్ కూడా రిస్క్‌ను అంచనా వేయకుండా అంగీకరించి తీసుకున్నాడు. ఆ పెంగ్విన్‌ను ఒక కార్డు బోర్డు బాక్స్ లో ఉంచి హెలికాప్టర్‌లో పైలట్ పక్కనే ఉన్న వ్యక్తి ఒడిలో ఉంచారు. ఆ లోహ విహంగం 50 అడుగుల ఎత్తు ఎగరగానే ఆ బాక్స్ ఒక్కసారిగా పైలట్ సైక్లిక్‌పిచ్ కంట్రోల్ లివర్‌పై పడింది. దీనితో హెలికాప్టర్ అదుపు తప్పి దాని రెక్కలు నేలను తాకడంతో అది కూలిపోయింది. తగిన ఏర్పాట్లు లేకుండా పెంగ్విన్‌ను హెలికాప్టర్లలో తరలించడం సరైన చర్యకాదని దక్షిణాఫ్రికా సిఎఎ తన నివేదికలో వెల్లడించింది. పైలట్ కూడా దానిని కార్డుబోర్డు బాక్స్‌లో తరలించి ముప్పును అంచనా వేయడాన్ని విస్మరించాడని విశ్లేషించింది.



# విషు పర్వదినం నుంచి అయ్యప్ప బంగారు లాకెట్లు

**తిరువనంతపురం, ఏప్రిల్ 11:** అయ్యప్ప భక్తులకు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ) కొత్తపథకం అమలుకు తెచ్చింది. అయ్యప్ప విగ్రహంతో కూడిన ప్రత్యేక బంగారు లాకెట్‌ను మలయాళ కొత్త సంవత్సరం విషు పర్వదినం (ఏప్రిల్ 14) సందర్భంగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించిందివిషు సందర్భంగా ఈ లాకెట్ అందుబాటులోకి వస్తుందని పేర్కొంది. 1, 2, 4, 8 గ్రాముల్లో లాకెట్లు అందుబాటులో ఉండనున్నాయి. అయ్యప్ప భక్తులు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వం పరిపాలనా కార్యాలయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవచ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భగుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలా చేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. జీఆర్‌టీ, కల్యాణ్‌కు బంగారు లాకెట్ల టెండర్లు అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. 1 గ్రాము, 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాముల సైజుల్లో ఈ లాకెట్లు లభిస్తాయి. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది. ఇదిలా ఉండగా, మలయాళ నెల మీనం మొదటి రోజు (శుక్రవారం) పవిత్రమైన ఆరాట్టు ఊరేగింపు ప్రారంభమైంది. ఉదయం 8:30 గంటలకు సన్నిధానం నుంచి పంప వరకు ఉత్సవ ప్రయాణంతో ఊరేగింపు ప్రారంభమయింది. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వెలినల్లూర్ మణికందన్ పాల్గొన్నారు. పంపాలో ఆరాట్టు ఆచారం ఉదయం 11:00 గంటలకు జరిగింది. ఆరాట్టు ఊరేగింపు తర్వాత, అయ్యప్పను పంప గణపతి ఆలయంలోని మండపానికి తీసుకెళ్లారు. అక్కడ భక్తులు ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంటుంది. పూజా కార్యక్రమాలు, ప్రార్థనల తర్వాత ఆరాట్టు ఊరేగింపు సన్నిధానంకు తిరిగి వెళుతుంది.

12- 4pg6exHMNWJQE.qxd:12- 4pg6exHMNWJQE.qxd 01/01/01 10:47 AM Page 1



# రైల్వే అకౌంట్స్ సిబ్బందికి రూ.3.52లక్షల నగదు అవార్డులు

గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 11,ప్రభాతవార్త తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగంలో అంకితభావంతో పనిచేస్తూ ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన 190మంది సిబ్బందికి రూ.3.52లక్షల నగదు అవార్డులను జోనల్ ఉన్నతాధికారులు మంజూరు చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లోని సీనియర్ డిఎఫ్ఎం కార్యాలయంలోపనిచేస్తున్నకిరణ్ కుమార్,భాస్కర కుమార్,శ్రీనివాస నాయుడు,బాలరాజు,షేక్ రిజ్వాన బేగం,కౌషల్ కుమార్, నరేంద్ర, సుజితలతో కూడిన సమూహానికి రూ.14,500ల నగదు అవార్డును మంజూరు చేశారు. అలాగే సెంట్రల్ బడ్జెట్‌లో పనిచేస్తున్న 16మంది సిబ్బందికి రూ.40వేలు, విజయవాడ డివిజన్‌లో ఎనిమిది మంది సిబ్బంది గల గ్రూప్‌కు రూ.14,500లు, నిర్మాణాల విభాగంలో పనిచేస్తున్న అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందికి గల రూ.9వేలు, జనరల్ అకౌంట్స్ విభాగంలో బుక్స్,ఫైనాన్స్,అడ్మిన్ పాలసీ,అడ్మిన్ బిల్స్,ఐటిసెల్ హెడ్ క్వార్టర్స్,ఎఫిషియన్సీ,ఆడిట్,ఇన్స్‌పక్షన్,ఆర్అండ్ డి,పిఎఫ్,ఎక్స్‌పెండెచర్,ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లలో పనిచేస్తున్న మొత్తం 44మందికి రూ.79వేలు, గుంటూరు డివిజన్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురికి రూ.11వేలు,హైదరాబాద్ డివిజన్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు సిబ్బందికి రూ.9,500లు, సిబ్బందికి రూ.10,500లు,నాందేడ్ డివిజన్‌లో అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఆరుగురు సిబ్బందికి రూ.12వేలు,ఆఫీసర్స్,స్టాఫ్ పెన్షన్ సెక్షన్‌లో పనిచేస్తున్న 16మందికి రూ.40వేలు, జనరల్ ఇన్స్‌పెక్షన్ సెక్షన్‌లో పనిచేస్తున్న పదిమంది సిబ్బందికి రూ.26వేలు, రాయనపాడు వర్క్‌షాప్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురికి రూ.9వేలు,సికింద్రాబాద్ డివిజన్ అకౌంట్ విభాగంలో పనిచేస్తున్న 9మందికి రూ.17,500లు,స్టోర్స్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న 13మంది సిబ్బందికి రూ.25,500లు, తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాప్‌లో అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న ముగ్గురికి కలిపి రూ.5వేలు,ట్రాఫిక్ అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న 36మంది సిబ్బందికి రూ.65,500లు చొప్పున రైల్వే జోన్ వ్యాపితంగా అకౌంట్స్ విభాగంలో పనిచేస్తున్న మొత్తం 190మంది సిబ్బందికి రూ.3,52,500లు నగదు అవార్డులను జోనల్ ఉన్నతాధికారులు మంజూరు చేశారు.

# ఇ.ఎస్.ఐ సేవలను మరింత మెరుగుపరుస్తాం

## - కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు

**విజయవాడ, ఏప్రిల్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు స్పష్టం చేసారు. శుక్రవారం ఉదయం విజయవాడ ఇ.ఎస్.ఐ హాస్పిటల్‌ను సందర్శించిన చంద్రుడు, ఓపీ రిజిస్ట్రేషన్, లాబరేటరీ, ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ విభాగాలను పరిశీలించారు. రోగుల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, వైద్య సేవలు మరింత ప్రభావవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ధన్వంతరి ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ఆధార్ అనుసంధానం వంటి అంశాలను సమీక్షించిన చంద్రుడు, రిజిస్ట్రేషన్ వ్యవస్థను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. చందాదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు.

హాస్పిటల్ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన చంద్రుడు, ఇ.ఎస్.ఐ డైరెక్టర్ వి. ఆంజనేయులుకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వి. జ్యోతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



విజయవాడ ఇఎస్ఐ ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న కార్మిక శాఖ రాష్ట్ర అదనపు అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు

# ఐస్క్రీంలో సైనేడ్ కలిపి కుమారునికి తినిపించి, తాను కూడా తిన్న తండ్రి - ఇద్దరూ మృతి

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులు,అవసరాలు,ఆకలి మనిషిని నిరంతరం వెన్నంటి ఉండే సమస్యలు,వాటిని స్థిరంగా పరిష్కరించుకోవాలి.ఆత్మహత్యలు వాటికి పరిష్కారం చూపవు.జీవన అవగాహనలేని ఓ తండ్రి పిరికితనంతో సైనేడ్ తన కొడుకును చంపి.తాను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు,విచారిస్తున్నామని పోలీసులు శుక్రవారం తెలిపారు.విజయవాడ నగర సమీపంలోని యనమలకుదురులో ఈ దురదృష్టకర ఘటన లో జరిగింది. ఈ ఘటనకు చోటు చేసుకున్న పరిస్థితులను గమనిస్తే పాత బస్తీలో బంగారం పనులు చేసే సాయిప్రకాశ్‌రెడ్డి భార్య, పిల్లలతో యనమలకుదురు వినోద్ పబ్లిక్ స్కూల్ రోడ్డులో ఉంటున్నాడు. భార్య లక్ష్మీభవాని గాంధీనగర్‌లోని ఓ మెడికల్ షాపులో పనిచేస్తోంది. వారికి 11 ఏళ్ల పాప, ఏడేళ్ల బాబు తక్షిల్ ఉన్నారు. కరోనా సమయంలో సరిగ్గా వ్యాపారం, పనులు లేక రూ.10 లక్షల వరకు అప్పయ్యాడు. వాటిని ఎలా తీర్చాలో తెలియక కొద్దిరోజులుగా మనస్థాపానికి గురవుతున్నాడు. భార్యాభర్తలు ఎవరి పనులకు వారు వెళ్లి మధ్యాహ్న సమయంలో ఇంటికి వచ్చారు. ఒంటిపూట బడులు కావడంతో పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. తల్లి లక్ష్మీభవానీ మెడికల్ షాపునకు వెళ్లిపోయింది. సాయంత్రం 4.30 గంటల సమయంలో సాయిప్రకాశ్‌రెడ్డి.. కుమారుడు తక్షిల్‌కు సైనైడ్ కలిపిన ఐస్‌క్రీమ్ తినిపించి తానూ తిన్నాడు. కాసేపటికే ఇద్దరూ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. స్థానికులు గమనించి వారిద్దరినీ పటమటలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తంవిజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరీక్షించి ఇద్దరూ మృతిచెందినట్లు తెలిపారు.

సైనైడ్ సేవించే ముందు సాయిప్రకాశ్‌రెడ్డి తన స్నేహితుడు విజయ్‌కు ఒక మెసేజ్ చేశాడు. ఇద్దరం సైనైడ్ తిన్నామని, క్షమించమని మెసేజ్ పెట్టాడు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయం గత రాత్రి వెలుగులోకి వచ్చింది.

# యూనియన్ల పేరుతో ఆర్టీసీపై అసత్య ఆరోపణలు

## దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన యాజమాన్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కొందరు వ్యక్తులు యూనియన్ల పేరుతో సంస్థపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని .. వారు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిజిఎస్ఆర్టిసి ప్రకటించింది. కొంతకాలంగా తమ మనుగడ కోసం కొందరు వ్యక్తులు తమ ఇష్టారీతిన మాట్లాడుతూ, ప్రకటనలు జారీ చేస్తూ ఆర్టిసి ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తున్నారని సంస్థ శుక్రవారం జారీ చేసిన ప్రకటనలో మండిపడింది. తాజాగా ఎస్ఆర్ బీఎస్‌ను ఆర్టిసి సంస్థ రద్దు చేస్తోందంటూ ఉద్యోగులను తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని.. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. యూనియన్ లీడర్లమంటూ కొందరు చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని, పుకార్లని నమ్మి ఆందోళనకు గురికావొద్దని ఉద్యోగులకు యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ఆర్టిసికి ఉద్యోగులే వెన్నుముకని.. వారంతా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే సంస్థ మన గలుగుతోందని ప్రకటనలో పేర్కొంది. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడంతోనే మంచి ఫలితాలు కూడా వస్తున్నాయని.. ఆర్టిసిని అన్ని తామై ముందుకు నడిపిస్తున్న ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదని సంస్థ ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 సిఆర్‌సిని 21 శాతం ఫిట్ మెంట్‌తో 2024 మే నెలలో అందించిందని గుర్తు చేసింది. పెండింగ్‌లో ఉన్న 11 డీఏలను 2019 నుంచి దశలవారీగా ఉద్యోగులకు విడుదల చేసిందని తెలిపింది. ఆర్‌పిఎస్ 2013 బాండ్లకు సంబంధించిన రూ.280 కోట్లను ఆర్టీసీ ఉద్యోగుల ఖాతాల్లో సంస్థ జమచేసిందని.. ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను సంస్థ అందిస్తోందని తెలిపింది. గత మూడున్నరేళ్లలో పీఎఫ్‌కు రూ.2,348.35 కోట్లను, సీసీఎస్ కు రూ. 1300.73 కోట్లను యాజమాన్యం చెల్లించిందని.. 2021-22 నాటికి పీఎఫ్ బకాయిలు రూ. 1,352.82 కోట్లు ఉండగా.. వాటితో పాటు రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ ప్రస్తుతం రూ.580.37 కోట్లకు తగ్గించిందని ప్రకటించింది. అలాగే సీసీఎస్ బకాయిలు 2021- 22 నాటికి రూ. 887.48 కోట్లు ఉండగా.. రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ రూ.451.09 కోట్లకు సంస్థ తగ్గించిందని తెలిపింది. సంస్థలో పీఎఫ్, సీసీఎస్ బకాయిలు 2012 నుంచే ఉన్నాయని.. ఇప్పుడే ఆ నిధులను వినియోగించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ లేనిపోని అపోహలను ఉద్యోగుల్లో సృష్టిస్తున్నారని మండిపడింది. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి ఉండదని యాజమాన్యం స్పష్టం చేసింది మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన 2511 మంది ఉద్యోగుల పిల్లలు, జీవిత భాగస్వాములకు కారుణ్య నియమాకాలు.



ఇంద్రకీలాద్రిపై శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# నంది వాహనంపై ఆదిదంపతులు

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటలకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు, కవులు సాయంత్రం 7 గంటలకు జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సంబంధించిన రాయభారం నిర్వహించారు. వధూవరులయిన శ్రీ స్వామి అమ్మవార్ల వైభవాన్ని, వారి గొప్పదనాన్ని వివరించారు. ఈ ఎదుర్కోలు ఉత్సవంలో ఆలయ స్థానాచార్యులు శివప్రసాద్, ఆలయ ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, మల్లేశ్వర శాస్త్రి పాల్గొన్నారు. అనంతరం 10.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణం కమనీయంగా జరిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దివ్య లీలా కళ్యాణోత్సవంలో ఉభయ దాతలు రు.1116 (దంపతులకు) చెల్లించి పాల్గొన్నారు.

**- నంది వాహనంపై ఆదిదంపతులు:**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు శుక్రవారం నందివాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లను నందివాహనంపై వేంచేపు చేసి శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపం నుండి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కొత్తపేట, సామారంగంచౌక్, మెయిన్‌బజార్ లలో విహరించి భక్తుల జేజేలందుకున్నారు. తిరిగి కనకదుర్గానగర్ అక్కడినుండి శ్రీ మల్లేశ్వర స్వామివార్ల మండపానికి చేరుకున్నాక పండితులు శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

**-నేడు గిరి ప్రదక్షణ:**

ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శనివారం చైత్రమాసం పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభిస్తామన్నారు.

**- నేడు సింహ వాహన సేవ :**

ఏప్రిల్ 12వ తేదీ శనివారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లు సింహ వాహనంపై నగర విహారం చేసి భక్తులను అనుగ్రహిస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. అలాగే 13వ తేదీ నదీ విహారము జరుగుతాయన్నారు.

**- దుర్గమ్మవారికి బంగారు హారం కానుక :**

దుర్గమ్మవారికి హైదరబాద్‌కు చెందిన భక్తుడు దేవినేని సురేంద్ర 110 గ్రాముల బరువైన బంగారు హారాన్ని శుక్రవారం నాడు ఆలయ ఇఒ కె రామచంద్ర మోహన్‌కు అందించారు. దాతకు వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



నగరవిహారంకు ముందుగా ప్రదర్శనలతో అలరిస్తున్న భక్తుల బృందాలు

**- అలరించిన నృత్యనీరాజనం:**

దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు విజయవాడకు చెందిన శ్రీ సాయిరాం నృత్య అకాడమి నాట్యాచార్యులు భాగవతుల శ్రీనివాస్ నేతృత్వంలో శిష్యబృందం అద్భుతంగా కూచిపూడి నృత్యనీరాజనాలర్పించారు. మూషికవాహన, మహిషాసుర మర్ధని, రామాయణశబ్దం, కృష్ణం కలయసఖి, ముద్దుగారే యశోద, శృంగార లహరి, తదితర కీర్తనలకు 25 మంది కళాకారులబృందం నృత్యనీరాజనాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు.

# సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే : మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్11,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అనిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కొనియాడారు.దేశంలో బడుగు,బలహీన వర్గాలు విద్యావంతంగా చైతన్యం కావడానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదన్నారు.శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు మంత్రి సవిత అర్పించారు. ఈ సందర్భంగా కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు కృషిచేసిన మహ నీయుడు తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్తగా శ్లాఘించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని మంత్రి సవిత అన్నారు.బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ డూండ(పారేపల్లి) రాకేష్, పలువురు డైరెక్టర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



జ్యోతిరావు పూలేకు నివాళిని అర్పిస్తున్న మంత్రి సవిత

# జయప్రద సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్యశిబిరాలు

## -13న జగ్గయ్యపేటలో మెగా నేత్ర వైద్యశిబిరం


**జగ్గయ్యపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఎన్‌టిఆర్ అందించిన స్ఫూర్తితో ఆవిర్భవించిన జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ద్వారా గత ఏడు సంవత్సరాల కాలంగా అసంఖ్యాకంగా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు మాజీఎంఎల్‌సి, సేవా సంస్థ చైర్మన్ తొండెపు దశరధజనార్ధన్ వెల్లడించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023లో జయప్రద ఫౌండేషన్ సేవా సంస్థ ఏర్పాటుచేసిన నాటి నుండి నేటి వరకు కొన్ని వేల మందికి సేవలు అందించామన్నారు.

వత్సవాయి మండలంలోని లింగాల, గంగవల్లి, పోచారం గ్రామాలను దత్తత తీసుకుని అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించటంతోపాటు వారికి ఉచితంగా మందిలందించి ఖర్చులకు అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందించామన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉపకార వేతనాలు, ఉన్నత విద్యాభ్యాసానికి పేదలకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం జగ్గయ్యపేట పట్టణ శివారులోని పివికె ఫంక్షన్‌హాలులో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేస్తుననట్లు తెలిపారు. ఈకార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభిస్తారన్నారు.

విజయవాడ ఎంపి కేశినేని శివనాధ్, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శంకర్ నేత్ర చికిత్సాలయ ఎండి డాక్టర్ స్వాతి, రోటరీక్లబ్ ఆఫ్ అమరావతిచెన్నుపాటి వినయ్ హాజరవుతారనివివరించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల వారు ఈఅవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.

కాగా సమావేశంలో టిడిపి నేతలు కట్టా వెంకటనరసింహారావు,

మేకా వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతరామయ్య, గింజుపల్లి రమేష్, వేగినేటి గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





సమవేశంలో ప్రసంగిస్తున్న మాజీఎంఎల్‌సి, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండెపు దశరధజనార్ధన్.

# కుల గణనతో బిఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టింది..

## అందుకే నిందలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది

## పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** కులగణతో వణుకు పుట్టిన బిఆర్ఎస్ నిందలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా? దమ్ము ధైర్యం ఉంటే చర్చకు రండి.. అని కేటీఆర్ కి పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సవాల్ చేశారు. కరెప్షన్ కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబం అని ఆయన నిర్వ చించారు. లిక్కర్ స్కాం చేసింది కేసీఆర్ కుటుంబం, అడ్డమైన వాళ్ల వచ్చి మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రజలరా నమ్మకండి అని ఆయన పిలుపునిచ్చారు. కేటీఆర్ ఇంత దిగజారుతాడా? కేసీఆర్ కుటుంబంపై సీబీఐ విచారణ జరపాలని అన్నారు. అత్యంత తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడీ చేసింది కేసీఆర్ కుటుంబం అని మహేష్‌కుమార్ ఆరోపించారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని అన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చు కున్నాడో సగంసగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారని ఆయన అన్నారు. బిసి కుల గణన వల్ల బిఆర్ఎస్ పార్టీకి వణుకు పుట్టింది.. బిఆర్ఎస్ పదేళ్లలో ఎన్ని వేల ఎకరాలను కొల్లగొట్టారో తెలి యదా?రైతులు బాగుపడుతుంటే కెటిఆర్‌కి కడుపు నొప్పి వస్తోంది. ప్రభుత్వం టెండర్లను పిలిచింది ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ మొత్తం వైట్‌మనీ ఇచ్చింది. టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా?బిఆర్ఎస్ దోపిడీని భరించలేకనే కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. డ్రామరావు పేరును కేటీఆర్ సార్థకం చేసుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. హెచ్ సి యు భూములపై పూటకో డ్రామా ఆడుతూ కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి పరిధిలో పదివేల ఎకరాలకు పైగా భూములు అమ్మిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. హైదరాబాద్ చుట్టూ పక్కల అత్యంత విలువైన ప్రభుత్వ భూములను మీ అస్మదీయులకు కట్టబెట్టింది వాస్తవమా కాదా కేటీఆర్ ? అని ప్రశ్నించారు.పదేళ్లలో యదేచ్ఛగా భూములు దోపిడీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే అన్నారు.హెచ్ సియు భూములకి సంబంధించి కేటీఆర్ ఐఎంజీ సంస్థ బిల్లి రావుతో 30 శాతం ముడుపులు మాట్లాడుకొని కుదుర్చుకున్న ఒప్పందం చెప్పారు.ముడుపుల ఒప్పందం బెడిసి కొట్టడంతో కేటీఆర్ నానాయాగి చేస్తున్నారుహెచ్ సి యు భూములు ప్రైవేట్ పరంగా కాకుండా కాపాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఆ భూములు ప్రభుత్వానివే. గైడ్ లైన్స్ పరంగా టిజిఐఐసి తో కంపెనీ తో 10 వేల కోట్లు ఒప్పందం అన్నారు.భూముల ఒప్పందం ద్వారా వచ్చిన 10 వేల కోట్ల రూపాయలను రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఉపయోగించిది అన్నారు. అఫిషియల్ గా ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీకి రూ.170 కోట్లు రూపాయలు బదిలీ జరిగిందని తెలిపారు. హెచ్‌సియు భూములను అప్పటి ఎన్డీయే ప్రధాని అటల్ బిహారీ వాజపేయిసీఎం చంద్రబాబు కలిసి ఐఎంజీ భారత్ కంపెనీకి అప్పగిస్తే కోర్టులో కొట్లాడి వైఎస్ఆర్ రద్దు చేయించారని గుర్తుచేశారు. హెచ్ సియుభూములపై కుట్ర పూరితంగానే ఏఐ టెక్నాలజీ తో నెమళ్ళు, జింకలు రోదిస్తున్నాయని అంటూ అవాస్తవాలు ప్రచారం చేశారని అన్నారు. అసత్యాలు అవాస్తవాలు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ప్రతిపక్షాలు అడ్డు పడుతున్నాయి కేటీఆర్ అరెస్టును అడ్డుకుంటుంది ఎవరో అందరికీ తెలుసు అని అన్నారు. కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం అని చెప్పారు. ఫార్ములా ఈ కార్ రేస్ లో అరెస్టు అవుతానని కేటీఆర్ కి తెలుసు మంత్రి వర్గంలో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ చర్చించుకొని ముందుకు వెళ్లే వెసులుబాటు కాంగ్రెస్ పార్టీలో ఉందని ఆయన వివరంచారు కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛకి కొదవ లేదు, పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ యూనివర్సిటీల భూముల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.హెచ్‌సీయూకి చెందిన 134 ఎకరాలను కేసీఆర్ టీఎన్జీఓలకు ఇచ్చినప్పుడు కేటీఆర్‌కు యూనివర్సిటీల భూమి అని తెలిసిరాలేదా..? అని ప్రశ్నించారు. అప్పుడు యూనివర్సిటీ భూమి పరిరక్షణపై ఎందుకు నోరు మెదపలేదు..? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా వర్సిటీ భూముల్లో రోడ్డు వేసింది మీ బిఆర్ఎస్ సర్కార్ కాదా కేటీఆర్ బిఆర్ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ కంపెనీల యాడ్స్ కంటే సర్కారీ భూముల అమ్మకాల ప్రకటనలే పేపర్లలో పెద్దఎత్తున కనిపించిన సంగతి మర్చిపోయావా అని నిలదీశారు. కేటీఆర్ యూనివర్సీటీలకు అన్ని ఎకరాల భూమి ఎందుకంటూ కేసీఆర్ పాలనలోనే యూనివర్సిటీలపై వివక్ష చూపిస్తూ భూముల కబ్జాపై కేటీఆర్ కన్నేశారు హెచ్‌సీయూలో వివాదాస్పద భూమిని మినహాయించి మిగతా భూమి పరిరక్షణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోలేదు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

## నివాళులర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే విగ్రహం వద్ద నుంచి ప్రజలకు, పెద్దఎత్తున వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సిఎం అభివాదం చేశారు. పూలేకు నివాళులర్పించిన వారిలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపి వి.హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్,

అద్దంకి దయాకర్, ఎంబిసి కార్పొ రేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రోహిన్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, పిసిసి కార్యదర్శులు లక్‌పతి యాదగిరిగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, మాజీ కార్పొ రేటర్లు దిడ్డి రాంబాబు, పి.నారాయణస్వామి, పులి జగన్, సీనియర్ నాయ కులు గరిగంటి రమేష్, సత్తిబాబు తదితరులు ఉన్నారు.

కాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమం పూర్తయ్యాక వివిధ పార్టీలకు చెందిన నేతలు జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద నివాళులర్పించారు. బిజెపి రాజ్యసభ సభ్యు డు డాక్టర్ కె.లక్ష్మణ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,

మాజీమంత్రి కృష్ణాయాదవ్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తదితరులు పూలేకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# మానవతామూర్తి మహాత్మా జ్యోతిభా పూలే : కేసన శంకరరావు

**మంగళగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** భారతీయ సమాజంలో అంటరానితనానికి వ్యతిరేకంగాకుల వ్యవస్థ నిర్మూలనకు,లింగ వివక్షకు వ్యతిరేకంగామహిళాభ్యుదయానికి, అణగారిన వర్గాల విద్యావ్యాప్తికి ఎనలేని



కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతా మూర్తి మహాత్మా జ్యోతిబా పూలే అంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కొనియాడారు. ఏప్రియల్ 11,ఫూలే 198వ జయంతి సందర్భంగా,స్థానిక మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో,పలువురు బీసీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి,మిఠాయిలు పంచుకుంటూ,ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూసామాజిక తత్వవేత్తఉద్యమకారుడుసంఘ సేవకుడైన మహాత్మా ఫూలే, మహారాష్ట్రలోని సతారా జిల్లాలో వెనుకబడిన "మాలి"కులంలో జన్మించాడన్నారు. తన బ్రాహ్మణ స్నేహితుని వివాహంలో జరిగిన అవమానం కారణంగా,కుల వివక్షకు బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడాలనే దృఢ సంకల్పం ఆనాడే కలిగిందన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే, సమాజం అభివృద్ధి చెందదని భావించిన ఫూలే,స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ అనేక పాఠశాలలను స్థాపించారన్నారు. జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ, ఫూలే దంపతులు వితంతు శరణాలయాలను స్థాపించడమే గాక,ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన బిడ్డ" యశ్వంత్ "ను దత్తత తీసుకొని, డాక్టరుగా తీర్చి దిద్దిన ఘనత,ఆపై యశ్వంత్ కూడా తండ్రి ఫూలే బాటలోనే తన వైద్య వృత్తిని సామాజిక సేవకు వినియోగింప చేసిన ఘనత ఫులే దంపతులదన్నారు. ఇంకా ఫూలే జయంతి వేడుకలలో నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు, మోపిదేవి శివకృష్ణ, మొవ్వ మల్లికార్జున్, కిరణ్, నాగబాబు, దానా గౌడ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఇంచార్జి మేయర్

గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్11,ప్రభాతవార్త : గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుకోవడానికి జిఎంసి చేస్తున్న కృషిలో నగర ప్రముఖులు, వివిధ వ్యాపార సంస్థలు భాగస్వాములు కావాలని నగరపాలక



సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా పిలుపునిచ్చారు. శుక్రవారం తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు నగరపాలక సంస్థకు అందించిన 50 పుష్ కాట్స్ ని కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు జిఎం అశోక్ కుమార్ తో కలిసి ప్రజారోగ్య కార్మికులకు అందించారు.ఈ సందర్బంగా ఇంచార్జి మేయర్ సజిలా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పూర్తితో గుంటూరు నగరాన్ని నగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరంలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వారిని ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య మెరుగుకు అవసరమైన పుష్ కాట్స్ కావాలన్న వెంటనే అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నగర ప్రముఖుల చేయూత ద్వారా నగరాన్ని మరింత వేగంగా అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు విరివిగా చేపడతామన్నారు.తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో మౌలిక వసతుల కల్పనకు తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పి4 ద్వారా గుంటూరులో కూడా అన్ని వర్గాల అభివృద్ధి దోహదపడుతుందని తెలిపారు.పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పిలుపుతో స్వచ్ఛంధ్ర వైపు అడుగులు వేస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2047 స్వచ్ఛంధ్ర వైపు అడుగులు వేస్తున్నదని, ఇందుకోసం పీ 4 విధానంలో భాగంగా వివిధ సంస్థలు ముందుకు రావటం అభినందనీయమన్నారు. నగర ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.నగరాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలన్నారు.ప్రతి ఒక్కరు సామజిక బాధ్యతగా ముందుకు వస్తే సమాజంలో పేదరికం ఉండదని తెలిపారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో ఆర్ధికంగా ఉన్నత స్థితికి చేరిన వారు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్న ముఖ్యమంత్రి స్పూర్తితో రాష్ట్రంలో ఇప్పటికే అనేక మంది, సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ అందించిన పుష్ కాట్స్ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు.తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగానికి పుష్ కాట్స్ అందించడం ఆనందంగా ఉందని, రానున్న కాలంలో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

**పిట్టలవానిపాలెం,ఏప్రిల్11,ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలం అలకాపురం గ్రామ పంచాయతీ లోని ఎస్టీ కాలనీ నందు తుంగభద్ర కాల్వ మీద పిఎమ్‌జిఎస్‌వై పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు అయినా నిధులు సుమారుగా 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే వంతెన శంకుస్థాపన కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన



నరేంద్ర వర్మ తో కలిసి బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి,అలకాపురం గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు, వెంకటపతి రాజు, సాంబమూర్తి రాజు మండల కన్వీనర్ అఫ్జల్,అధికారులు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో మీ కోసం మేము

**గుంటూరు తూర్పు, ఏప్రియల్ 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో 8వ వారం మీ కోసం మేము కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రోగులకు హాస్పటల్ నియమావళి గురించి తెలియజేశారు. ల్యాబ్ టెస్టులు, ఇతర వైద్య సేవలకు ఎటువంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తమకు తెలియజేయాలన్నారు. డబ్బులు అడిగితే రశీదు ఇవ్వమని కోరాలన్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.వి.రమణతో పాటు నర్సింగ్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తడిచెత్త..పొడిచెత్తను తప్పనిసరిగా వేరు చేయాలి : డిఎల్‌పిఓ స్వరూపరాణి

**కొల్లిపర,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** తడిచెత్త..పొడిచెత్తను తప్పనిసరిగా వేరు చేయాలని డిఎల్‌పిఓ స్వరూపరాణి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అన్నవరం లంక పంచాయతీ కార్యాలయాలన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను..పారిశుద్ధ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ పంచాయతీ అధికారులు స్వచ్ఛ సంపద



ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి భార్గవ్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

పొన్నూరు, ఏప్రిల్ 11,ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడు తుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యం కారణంగా నిరుపేదలైన వారు చికిత్స చేయించుకునేందకు స్థోమత లేదని బాధపడవద్దని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమ సహాయనిధి ద్వారా ఆదుకొంటున్నారన్నారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని నండూరు, ఉప్పరపాలెం, కట్టెంపూడి గ్రామాలకు చెందిన పారి వెంకటేశ్వర్లుకు రూ.75వేలు, సూరిశెట్టి శ్రీనివాసరావుకు రూ.18,441, వేంపాటి రూప శరణ్యకు రూ.10వేలు చెక్కులను అందజేశారు. పట్టణానికి చెందిన పిల్లుట్ల మహేష్‌బాబుకు రూ.1,16,608, తవ్వా రాజ్యలక్ష్మికి రూ.60వేలు, తుపాకుల రెడ్డి అప్పారెడ్డికి రూ.28వేలు, వైరాగ్యం మామిళ్ళమ్మకు



రూ.25వేలు, కాటూరి రాకేష్‌కు రూ.18,819 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సీఎం చంద్రబాబునాయుడికి, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, సుధీర్, గోవాడ వెంకటకృష్ణారావు, కోట రవిశంకర్, పఠాన్ అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

# గాలి భీభత్సానికి మత్స్యకారుల బోట్లు ధ్వంసం

**విజయపురిసౌత్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ జలాశయంలో గురువారం రాత్రి వీచిన బలమైన గాలుల ధాటికి మత్స్యకారుల మరబోట్లు, పుట్టీలు, వలలు ధ్వంసమయ్యాయి. విజయపురిసౌత్‌లోని డౌన్ మార్కెట్‌కు చెందిన అర్జిల్లి సింహాద్రి, బొందు రాజులు కృష్ణా జలాశయంలో చేపల వేట అనంతరం బోట్లు, పుట్టీలను జలాశయం ఒడ్డున తాడుతో కట్టి వెళ్లారు. గురువారం రాత్రి అకస్మాత్తుగా వీచిన బలమైన గాలులకు చేపల బోట్లు, పుట్టీలు ధ్వంసమయ్యాయి. అప్పటికీ సాగర్ జలాశయం వద్దకు చేరుకుని బోట్లను,



పుట్టీలను కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటటికే అవి ధ్వంసమయ్యాయి. మత్స్యకారుడు సింహాద్రికి చెందిన మరబోటు, రెండు పుట్టీలు, నాలుగు వలల మూటలు దెబ్బతినడంతో సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లింది. అలాగే మత్స్యకారుడు బొందు రాజుకు చెందిన మరబోటు, పుట్టి ధ్వంసమైంది. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితులు ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు

**- ఇచ్చిన హామీలను నెరవేర్చలేని అసమర్థులు తెదేపా నాయకులు**

**- పల్నాడు వైకాపా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి**

**మాచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ప్రజలకు అలవికాని హామీలను ఇచ్చి వాటిని అమలు చేయలేక, వారి గురించి ప్రశ్నిస్తున్న జగన్మోహనరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని పల్నాడు జిల్లా వైకాపా



అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన్ సంస్థలకు చెందిన లావు శ్రీకృష్ణ దేవరాయలుకు ఏమాత్రం రాజకీయంగా అనుభవం లేకున్నా, యువకులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో వైఎస్ జగన్ మొదటిసారి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించారు. అధికారంలో ఉన్నంతకాలం వైఎస్ జగన్ గొప్పవాడని, వైకాపా ప్రభుత్వ చొరవతో పల్నాడుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టే గొప్ప భాగ్యం తనకు దక్కిందని ఆయన మాట్లాడిన వీడియోలు ఇంకా యూట్యూబ్‌లో ఉన్నాయన్నారు. అధికారం కోసం అడ్డమైన గడ్డి తినే శ్రీకృష్ణ దేవరాయలు దుర్బుద్ధి ఇప్పుడు బయటపడింది. నాడు కాంగ్రెస్ జగన్‌పై ఎన్నో కేసులు పెట్టింది. అవన్నీ తప్పుడు కేసులు కాబట్టే ప్రజలు జగన్‌ను నమ్మి ముఖ్యమంత్రిగా 151 స్థానాలతో అఖండ విజయాన్ని అందించి గెలిపించారు. శ్రీకృష్ణదేవరాయలు కూడా ఎంపీగా గెలిచారంటే అది జగన్, వైకాపా గొప్పతనమే. మరలా ఇప్పుడు జగన్‌పై ఉన్న కేసులు గురించి కేంద్రమంత్రి అమిత్‌షా వద్ద శ్రీకృష్ణ దేవరాయలు ప్రస్తావించడం అంటే ఆయన అజ్ఞానం అని చెప్పాలి. చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్లో శ్రీకృష్ణదేవరాయలు ఆడుతున్న డ్రామా ఇది. అలవికాని వాగ్ధానాలు చేసి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఓడిపోయింది. ఒక పక్కన పత్తి, మిర్చి, కంది రైతులు అల్లాడిపోతున్నారు. సంవత్సరంలో వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోలేకపోయారు. బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా ప్రాజెక్టుకు కేటాయించలేకపోయారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం చేతగాక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్‌పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. అయిదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ గురించి మాట్లాడని శ్రీకృష్ణదేవరాయలు సంస్కారం లేని వ్యక్తిగా ఈ రోజు తెదేపా తరపున మాట్లాడుతూ జగన్ గురించి ఫిర్యాదు చేసే అంత స్థాయి తనకు ఉందా? అనే విషయం ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో వైసీపీలో ఎంపీగా ఉన్నప్పుడు తెదేపా ప్రజలకు ఏమీ చేయలేదని బహిరంగ సవాల్ విసిరిన శ్రీకృష్ణదేవరాయలు ఇప్పుడు ఇలా మాట్లాడటం చూసి ప్రజలు చీదరించుకుంటున్నారు. కేవలం రాజకీయ గుర్తింపు కోసం ఎన్నికల సమయంలో నుంచి ఇప్పటి వరకు అన్ని రకాల అడ్డమైన పనులకు ఫ్యాక్షన్ గొడవలకు పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారన్నారు శ్రీకృష్ణదేవరాయలు, రోజులు ఎప్పుడూ ఒకేరకంగా ఉండవు. వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేసి ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని పార్టీపై పార్టీ కార్యకర్తలపై విష రాతలు రాసే ప్రతిఒక్కరికీ, పోలీసులను అడ్డం పెట్టుకొని కార్యకర్తలను వేధిస్తున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో బుద్ధి చెబుతామన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గుంటూరు కార్పొరేషన్,ఏప్రిల్11,ప్రభాతవార్త :** అణగారిన వర్గాల అభివృద్ధికై తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలె 199వ జయంతి సందర్బంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో అయన చిత్ర పటానికి ఇంచార్జి





మేయర్ షేక్ సజిలా, కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, అధికారులు, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమ్న కులాలు , సమాజానికి దూరంగా ఉన్న వర్గాలను అక్కున చేర్చుకొని, వారికి విద్య ప్రాధాన్యతను తెలియచేశారన్నారు. పూలే దంపతుల కృషి వలనే నేడు బాలికా విద్య పెరిగిందని, తద్వారా సమాజంలో మహిళలు ఉన్నత స్థానాల్లో నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.గుంటూరు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో...సమాజంలో రుగ్మతలను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలు మహిళల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సమావేశానికి మహిళా ఉద్యోగి ని టి. ఉషాదేవి అధ్యక్షత వహించారు. చైర్ పర్సన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళల హక్కుల కోసం ఆయన ఎంతో పోరాటం చేశారని తెలిపారు. సీఈఓ జ్యోతి బస్సు మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న రుగ్మతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి అతిథులు ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు

# మాచర్లలో ఘనంగా మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మాచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిరావు ఫూలే 198వ జయంతి వేడుకలను మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఫూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. సమాజాభ్యుదయం స్త్రీ విద్యతోనే సాధ్యమని భావించి ఎంతగానో కృషి చేశారన్నారు. పేదలు ఉన్నత స్థానానికి ఎదగాలంటే విద్యతోనే సాధ్యమని పేర్కొన్నారు. దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళా లోకానికి అక్షర లోకాన్ని చూపించి మహిళా జ్యోతులుగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి ఫూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.




# కారంపూడి అంగన్‌వాడీ కేంద్రాల్లో మురిగిపోయిన గుడ్లు

**- బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు పంపిణీ- పౌష్టికాహారం అంటే ఇదేనా సారూ! - అధికారుల పర్యవేక్షణ కరవు**

**కారంపూడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** కారంపూడిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు మురిగిపోయిన కోడిగుడ్లు వచ్చాయి. ప్రభుత్వం పౌష్టికాహారం పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు కోడిగుడ్లతో మరికొన్ని పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తుంది. కారంపూడిలో శుక్రవారం ముస్లిం బజారు 1వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులకు కోడిగుడ్లను ఇచ్చారు. కోడిగుడ్లను ఇంటికి తీసుకెళ్లి పగులగొట్టి చూడగా అవి మురిగిపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఇలాంటి పదార్థాలా గర్భిణులకు, చిన్నారులకు అందించేది అని పలువురు విమర్శిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు



నాణ్యమైన సరకులు అందుతున్నాయా లేదా అనే విషయంలో ఐసీడీసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. అంగన్‌వాడీ కార్యకర్తలు మాత్రం కాంట్రాక్టర్లు ఏ పదార్థాలు పంపినా మౌనంగా వాటిని దించుకోవడం తప్ప చేసేదేమీ లేదని వాపోతున్నారు. ప్రభుత్వం పౌష్టికాహారం పథకం కింద బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు పంపిణీ చేసే ఇలాంటి పదార్థాలు నాసిరకంగా ఉండటంతో ఇవి తింటే పుష్టి కాదు కదా ఆసుపత్రుల పాలయ్యే పరిస్థితి ఎదురవుతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఇలాంటి నాసిరకం గుడ్లను పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకొని, నాణ్యమైన పౌష్టికాహారం అందేలా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

**అంగన్‌వాడీ సూపర్‌వైజర్: ఉమాదేవి**

మురిగిపోయిన కోడిగుడ్ల విషయంపై అంగన్‌వాడీ కేంద్రాలలో పరిశీలిస్తామని అన్నారు. మండలంలో కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేపడతామని అన్నారు. మురిగిపోయిన కోడిగుడ్ల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నాణ్యమైన గుడ్లు అదేవిధంగా చూస్తామని తెలిపారు.


# సైబర్ నేరగాళ్ల వల- వ్యాపారి విలవిల

**- అకౌంటు నుంచి నగదు మాయం**

**కారంపూడి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని నగదు కోల్పోయిన వ్యాపారి ఉదంతం ఇటీవల కారంపూడిలో జరిగింది. మండల కేంద్రమైన కారంపూడి గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన ఒక వ్యాపారికి మూడు రోజులక్రితం ఒక అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ఆ వ్యక్తి వ్యాపారితో 'మీ ఏటీఎం కార్డును రద్దు చేయమంటార్నా అని అడిగారు. ఆ వ్యాపారి ఏటీఎం కార్డు వద్దు అనుకున్నాడు. ఆ అపరిచిత వ్యక్తి తాను ఫలానా బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాను. మీకు ఓటీపీ వస్తుంది. మాకు ఓటీపీ నంబరు చెప్పండి అని నమ్మబలికాడు. వ్యాపారి వాట్సప్‌కు మూడు సార్లు ఓటీపీ రావడం, వ్యాపారి తిరుగు జవాబు చెప్పడం జరిగింది. తరువాత ఆ వ్యాపారి తన బ్యాంకు అకౌంటును చూసుకోగా మూడుసార్లుగా మొత్తం రూ.50,000పైగా నగదు మాయం అయినట్లు గమనించి లబోదిబోమన్నాడు. సైబర్ నేరగాళ్ల ఫేక్ కాల్స్‌కు స్పందించకుండా, లింకులను క్లిక్ చేయకుండా ఉండే ఇలాంటి మోసాలు జరగవు.

# ఆధునిక సామాజిక విప్లవమూర్తి జ్యోతిరావు పూలే

గుంటూరు విద్య,ఏప్రిల్ 11,ప్రభాతవార్త : ఆనాటి సమాజంలో కుల వివక్షత,అంటరానితనం పై పోరాటొం చేసి వెనకబడిన వర్గాలు,బడుగు బలహీన వర్గాల వారి హక్కుల సాధన కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త,ఆధునిక సామాజిక విప్లవమూర్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా శాఖా గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రంధాలయ నిర్వాహకురాలు పి.సుభాషిణి అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు,సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్పూర్తిదాయకంగా నిలిచిన గొప్ప సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు.బాలిక విద్య కోసం అనేక పాఠశాలలు స్థాపించారని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేసి,సమ సమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచా ్చరు.కార్యక్రమంలో జింకా వెంకటేశ్వరరావు, మహేష్,రవి,శ్రీనివాస్, ఆనందరావు,మంజుల,కమల తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన ఏఎన్‌యు మహోత్సవం


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త : విద్యార్థుల కేరింతల మధ్య ఏఎన్యూ ఇంజనీరింగ్ కళాశాల మహోత్సవం 2025అట్టహాసంగా ముగిసింది.మహోత్సవం రెండోరోజు ఉదయం లఘు చిత్రాల పోటీలు జరిగాయి.పోటీలో 10లఘుచిత్రాలు పాలొ ్గనగా,ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన వాటికి బహుమతిని ధృవపత్రాలు ప్రధానం చేశారు.క్రికెట్,వాలీబాల్,ఫుట్‌బాల్,త్రోబాల్,టెన్నికాయిట్,200మీటరు ్ల,400మీటరు ్ల పరుగు పందాలు నిర్వహించారు.క్రీడా విజేతలకు ప్రథమ,ద్వితీయ బహుమతులు ధృవపత్రాలు ప్రధానంచేశారు.సాయంత్రం 5నుండి 9గంటల వరకు విద్యార్థిని విద్యార్థులు తమసాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు.కార్యక్రమం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహించారు.రవి మెలోడిస్ మ్యూజికల్ టీం విజయవాడ తమ కార్యక్రమాలతో అలరించారు.కార్యక్రమంలో విద్యార్థిని విద్యారు ్థలు తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించారు.కొందరు విద్యార్థులు పాటలతో,కొందరు లఘునాటికలతో,కొందరు బృందగానాలతో,మరికొందరు బృందం నిత్యాలతో ప్రేక్షకులను అలరించారు.కార్యక్రమ కన్వీనర్ డాక ్టర్ సిహెచ్ రవికుమార్ వందన సమర్పణ చేశారు.ముగింపు కార ్యక్రమంలో విసి ప్రొఫెసర్ గంగాధర్,రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య,అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ మరియు డాక్టర్ డి.చంద్రమౌళి వివిధ విభాగాధిపతులు డాక్టర్ యు సతీష్,డాక్టర్ కొండా చైతన్య,డాక్టర్ బి.అఖిలజాన్,డాక్టర్ పూర్ణచంద్రశేఖర్,డాక్టర్ ఉమామహేశ్వరీ,డాక్టర్ తిరుమలరావు,డాక్టర్ పుణ్యశేఖర్,డాక్టర్ సునీత,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి తౌసిఫ్ అహ్మద్,డివిఎస్కె చైతన్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు రామప్ప దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** స్థానిక శ్రీగంగా పర్వత వర్ధిని సమేత చింతల రామలింగేశ్వరస్వామి ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో శనివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొననున్నట్లు సేవా కమిటీ అధ్యక్షులు కంభంపాటి యలమంద తెలిపారు. పౌర్ణమి సందర్భంగా రామప్ప దేవాలయంలో పంచామృత అభిషేకాలు జరుగుతున్నట్లు తెలిపారు. స్వామికి రుద్రాభిషేకం అనంతరం గణపతి హోమం, గాయత్రీ హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**గుంటూరు తూర్పు, ఏప్రియల్ 11 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో గంజాయి తాగే వ్యక్తులను పొన్నూరు రోడ్డు కరెంట్ ఆఫీస్ వెనుక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేశారు. నాయి బ్రాహ్మణ కాలనీ, గుంటూరు భరత్‌సింగ్ కాలనీ, హౌస్సేన్‌నగర్ ప్రాంతానికి చెందిన షేక్.సుభాని, షేక్.ఖాజా అనే యువకులను



అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 80 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మత్తు పదార్థాలు తాగినా, కలిగి ఉన్నా అరెస్ట్ చేస్తామని ఎక్సైజ్‌శాఖ అధికారులు హెచ్చరించారు. దాడులలో ఎస్.ఐ.లు షరీఫ్, తిరుమలేశ్వరరావు, సిబ్బంది రామయ్య, ప్రేమ్‌కుమార్, బసవేశ్వరరావు, వీరాంజనేయులు, గోపి, విఆర్‌ఓలు రోశయ్య, కాసు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

12-4pg10.qxd:12-4pg10.qxd 01/01/01 8:49 AM Page 1



# ఐపిఎల్‌లో 200 ప్లస్ ఛేజింగ్




## మ్యాచ్‌లలో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్‌లో ఒక కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. ఈ ట్రెండే జట్ల విజయాలకు కారణమవుతోంది. లీగ్‌లో ఆడుతున్న 10 జట్లు కొత్త ఫార్ములానే అనుసరిస్తున్నాయి. ఈ ట్రెండ్ 200 కంటే ఎక్కువ పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకోవడం లేదా ఛేజ్ చేయడంతో ముడిపడి ఉంది. ఈ ఐపిఎల్-2025లో ఇప్పటి వరకూ జరిగిన 23 మ్యాచ్‌లను చూస్తే వీటిలో 10 మ్యాచ్‌ల ఫలితాలు ఇదే ఫార్ములాపై ఆధారపడి ఉన్నాయి. ఇప్పటివరకు 10మ్యాచ్‌లలో జట్లు మొదట బ్యాటింగ్ చేస్తూ 200 కంటే ఎక్కువ పరుగులు చేశాయి. వాటిలో 9 సార్లు ఆ టోటల్‌ను డిఫెండ్ చేసుకున్నాయి. అంటే, 200 ప్లస్ పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకొని గెలవాలనే ట్రెండ్‌ను జట్లు ఫాలో అవుతున్నాయి. అయితే 10 మ్యాచ్‌లలో ఒకసారి మాత్రం ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేసిన జట్టు విజయం సాధించింది. అంటే 200 ప్లస్ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఈ సీజనులో తొలి మ్యాచ్ మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగింది. హైదరాబాద్ మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. ఆ తర్వాత దాన్ని డిఫెండ్ చేసుకొని విజయం సాధించింది. రాజస్థాన్ జట్టు 287 పరుగుల టార్గెట్‌ను ఛేజ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.

అలాగే 24న లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 200 ప్లస్ టార్గెట్ ఛేజ్ అయింది. లక్నో మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. బదులుగా ఢిల్లీ 19.3 ఓవర్లలోనే 9 వికెట్ల నష్టానికి 211 పరు గులు చేసింది. 25న 200 ప్లస్ టోటల్ ఉన్న మూడో మ్యాచ్‌కూడా జరిగింది.

గుజరాత్ టైటాన్స్‌తో ఢీకొన్న పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. బదులుగా గుజరాత్ 232 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక ఈ నెల 3న 200 ప్లస్ రన్స్ ఉన్న నాలుగో మ్యాచ్ జరిగింది. హైదరాబాద్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో కోల్‌కతా 80 పరుగుల తేడాతో విజయం సాధించింది. నైట్ రైడర్స్ మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. బదులుగా దాన్ని డిఫెండ్ చేస్తూ సన్ రైజర్స్ 120 పరుగులకే కట్టడి చేసింది. 4వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ కూడా 200 ప్లస్ టోటల్ డిఫెండ్ అవ్వడానికి సాక్ష్యంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. బదులుగా ముంబై 191 పరుగులు మాత్రమే చేయగలిగింది. 5న రాజస్థాన్ రాయల్స్ పంజాబ్ కింగ్స్‌పై 205 పరుగులు చేసి దాన్ని డిఫెండ్ చేసుకొని గెలిచింది.

7న రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కూడా ముంబై ఇండియన్స్‌పై 222 పరుగుల టార్గెట్‌ను డిఫెండ్ చేసింది. 8న లక్నో సూపర్ జెయింట్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 238 పరుగులు డిఫెండ్ చేసింది. అదే రోజు పంజాబ్ కింగ్స్ చెన్నై సూపర్ కింగ్స్‌పై 219 పరుగులు డిఫెండ్ చేసింది. ఏప్రిల్ 9న గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్‌పై 218 పరుగుల టార్గెట్‌ను డిఫెండ్ చేస్తూ విజయం సాధించింది.




## బిల్లీ జీన్ కింగ్ కప్‌లో.. మూడో మ్యాచ్‌లోనూ

# నెగ్గిన రష్మిక

### హాంకాంగ్‌పై 2-1తో గెలుపు

### అంతిక-ప్రార్థన ద్వయం ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ మహిళల టీమ్ టెన్నిస్ టోర్నీలో హైదరాబాదీ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక వరుస విజయాలతో అదరగొడుతోంది. ఆసియా ఓసియానియా గ్రూప్-1లో భాగంగా పుణేలో హాంకాంగ్‌తో జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 2-1తో గెలుపొందింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది రెండో విజయంగా నమోదైంది. హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ సింగిల్స్‌లో ఒక మార్పు చేసింది. న్యూజిలాండ్, థాయ్‌లాండ్ జట్లతో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగిన హైదరాబాద్ ప్లేయర్ యామలపల్లి సహజ స్థానంలో గుజరాత్‌కు చెందిన వైదేహి చౌదరికి అవకాశం ఇచ్చారు. తొలి మ్యాచ్‌లో పోటీపడ్డ వైదేహి 2 గంటల 3 నిముషాల్లో 7-6 (10/8), 6-1తో హో చింగ్ వు పై గెలిచి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది.

ఇక రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగిన రష్మిక 7-6 (8/6), 2-6, 6-3తో హాంగ్ యి కోడీవోంగ్‌ను ఓడించి భారత్‌కు 2-0తో విజయాన్ని ఖరారు చేసింది. 2 గంటల 27 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక ఎనిమిది ఏస్‌లు సంధించి, ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. తొలి సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయిన రష్మిక, ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో, థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా రష్మిక సింగిల్స్ విభాగంలో వరుస విజయాలను అందుకుంది. ఇక ఫలితం తేలకపోవడంతో నామమాత్రమైన మూడో మ్యాచ్‌లో భారత్‌కు చెందిన అంకిత రైనా-ప్రార్థన తొబారే జోడీ పోరాడినా చివరకు విజయానికి దూరమైంది. 2 గంటల 2 నిముషాల పాటు జరిగిన డబుల్స్ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 7-6 (7/2), 3-6, 11-13తో సూపర్ టైబ్రేక్‌లో యుడైస్ చోంగ్-హాంగ్‌యికొడీ వోంగ్ జంట చేతిలో ఓటమిపాలైంది.

## ఓపెన్ మాస్టర్స్ సిరీస్ టోర్నీలో.. క్వార్టర్ ఫైనల్లోకి

# ఇండో అమెరికన్ ద్వయం



**న్యూఢిల్లీ:** మోంటెకార్లో ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ఇండోఅమెరికన్ ద్వయం దూసుకెళ్లింది. భారత్ టెన్నిస్ డబుల్స్ ప్లేయర్ రోహన్ బోపన్న, అమెరికా రైజింగ్ స్టార్ బెన్ షెల్టన్ జోడీ ప్రిక్వార్టర్స్ ఫైనల్లో ఇటలీకి చెందిన మూడో సీడ్ సిమోన్ బొలెలీ-ఆండ్రియా వావాసోరి జోడీకి షాక్ ఇచ్చింది. 96 నిముషాల పాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో బోపన్న-షెల్టన్ జంట 2-6, 7-6 (7/4), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో బొలెలీ- వావాసోరి జోడీని బోల్తా కొట్టించింది. మూడు ఏస్‌లు సంధించిన బోపన్న-షెల్టన్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయిన ఈ ఇండో అమెరికన్ జంట ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసింది. క్వార్టర్ ఫైనల్లో ఫ్రాన్స్‌కు చెందిన మాన్యుయెల్ గినార్డ్-మొనాకోకు చెందిన రొమైన్ అర్నియోడో ద్వయంతో బోపన్న-షెల్టన్ జంట తలపడుతుంది. ఈ ఏడాది ఏడో టోర్నీలో ఆడుతున్న బోపన్న డబుల్స్ విభాగంలో ప్రస్తుతం మోంటెకార్లో ఓపెన్‌లో, దోహా ఓపెన్‌లో మాత్రమే క్వార్టర్ ఫైనల్ చేరుకున్నాడు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో..

# పోరాడి ఓడిన సింధు



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్-2025లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్‌లో నెగ్గిన సింధుకు హోరా హోరీగా సాగిన రెండో రౌండ్‌లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్‌కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ విషయానికి వస్తే జపాన్‌కు చెందిన యమగుచితో సింధు రెండో రౌండ్‌లో ఢీ కొట్టింది. ఈమ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్‌లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్‌లో సింధు కమ్ బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్‌ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది.

ఈ డూ ఆర్ డై సెట్‌లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హోరాహోరీగా సాగిన ఈ సెట్‌లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ విధంగానే గత నాలుగు టోర్నమెంట్‌ల్లో సింధు రెండోరౌండ్ దాటకపోవడం గమనార్హం. కాగా సింధు ఓటమితో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ బ్యాడ్మింటన్ సింగిల్స్ పోరాటం ముగిసింది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్ కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టారు. జపాన్ సీడ్ కొడయ్ నరకొను ఎదుర్కొన్న ప్రియాన్షు 14-21, 17-21 వరుస సెట్లలో ఓడిపోయాడు. అదేవిధంగా కుల్వంత్‌తో ఢీ కొట్టిన కిరణ్ 21-19,13-21,16-21 తేడాతోపరాజయం పాలయ్యాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ ధ్రువ్ కపిల-తానిషా క్రాస్టో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించారు. రెండో రౌండ్లో ఈ జోడీ చైనీస్ తైపీకి చెందిన యేహాంగ్-వీ నికోల్ గొంజాలెస్ చాన్‌ను ఢీ కొట్టింది. ఈ రౌండ్‌లో భారత్ జోడీ 12-21 21-16 21-18తో నెగ్గి క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

# చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ

### ఐపిఎల్ టోర్నీకి రుతురాజ్ గుడ్ బై




**న్యూఢిల్లీ:**న ఐపిఎల్-2025, 18వ సీజనులో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇప్పటి నుండి మిగిలిన మ్యాచ్‌ల్లో ఎంఎస్ ధోని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని చెన్నై యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఐపిఎల్‌కు దూరం కావడంతో సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. రుతురాజ్ మోచేతికి గాయం కావడంతో ఐపిఎల్ నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. కాగా, ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉన్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై గెలిచిన చెన్నై ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. మరి ఇప్పుడు ధోని కెప్టెన్సీ తీసుకున్న తర్వాత అయినా చెన్నై సూపర్ కింగ్స్ జాతకం మారుతుందో లేదో చూడాలి. అయితే ఉన్నపళంగా రుతురాజ్ గాయపడటం కూడా అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఇలాగే రవీంద్ర జడేజాకు కెప్టెన్సీ ఇచ్చి చెన్నై వరుసగా ఓడిపోతున్న క్రమంలో అతన్ని తప్పించి మళ్లీ ధోనికే కెప్టెన్సీని ఫ్రాంచైజీ యాజమాన్యం కట్టబెట్టింది. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి ఉండటంతో సేమ్ సీన్ రిపీట్ అయిందా? నిజంగానే రుతురాజ్ గాయపడ్డాడా? లేదా అతన్ని బలవంతంగా తప్పించారా? అనే డౌట్స్ క్రికెట్ అభిమానుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

# ఈక్విటీల్లోకి ఎంఎఫ్ పెట్టుబడులు డౌన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రపంచ ఈక్విటీ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి. ఈ ప్రభావం మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపైనా పడింది. వరుసగా మూడో నెలలో కూడా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు తగ్గుముఖం పట్టాయి. మార్చి నెలలో ఈ మొత్తం 14 శాతం క్షీణించి రూ.25,082 కోట్లుగా నమోద య్యాయి. మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్.. యాంఫీ సంబంధిత గణాంకాలను విడుదల చేసింది. ఈ ఏడాది జనవరిలో నెలలో ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌లోకి రూ.39,688 కోట్లు పెట్టుబడులు రాగా.. ఫిబ్రవరిలో ఆ మొత్తం రూ.29,303 కోట్లుగా నమోదైంది. మార్చి నెలలో మరింత క్షీణించి రూ.25,082 కోట్లకు చేరింది.

డిసెంబర్‌లో ఈ మొత్తం రూ.41,156 కోట్లుగా ఉండడం విశేషం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీలోనే ఫ్లెక్సీక్యాప్ ఫండ్స్‌లోకి మార్చి నెలలో అత్యధికంగా రూ.5,165 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సెక్టోరల్/థీమాటిక్ ఫండ్స్‌లోకి ఫిబ్రవరిలో రూ.5,711 కోట్లు పెట్టుబడులు రాగా, మార్చిలో కేవలం రూ.735కోట్లు మాత్రమే వచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లోకి మాత్రం పెట్టుబడులు స్థిరంగా కొనసాగుతున్నాయి. మిడ్‌క్యాప్స్‌లోకి రూ.3,439 కోట్లు, స్మాల్‌క్యాప్స్‌లోకి రూ.4,092 కోట్లు చొప్పున పెట్టు బడులు వచ్చాయి. అంతకుముందు నెలలో మిడ్‌క్యాప్స్‌లోకి రూ.3,406 కోట్లు, స్మాల్‌క్యాప్స్ లోకి రూ.3,722 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం పెరగడం విశేషం. లార్జ్ క్యాప్ ఫండ్స్‌లోకి పెట్టుబడులు ఫిబ్రవరిలో రూ.2,866 కోట్లతో పోలిస్తే రూ.2,479 కోట్లకు తగ్గాయి. గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో ఫిబ్రవరి నెలలో రూ.1,980 కోట్లు రాగా, మార్చి నెలలో రూ.77 కోట్లు తరలిపోయాయి. డెట్ మ్యూచువల్ ఫండ్స్ కేటగిరీ విషయానికొస్తే, మార్చి నెలలో ఏకంగా రూ.2.02 లక్షల కోట్ల పెట్టుబడులు వెనక్కి మళ్లాయి. ఫిబ్రవరిలో రూ.6,525 కోట్లు ఇన్‌ఫ్లోలు నమోదయ్యాయి. మొత్తంగా చూసినప్పుడు ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ ఫిబ్రవరిలో రూ.40వేల కోట్ల ఇన్‌ఫ్లోను చూడగా, మార్చి నెలలో నికరంగా రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడులు తరలిపోయాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడులు తరలిపోయినప్పటికీ, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఎయుఎం) అంతకుముందు నెలతో పోలిస్తే మార్చి నెలలో




# సూచీలు రయ్..రయ్..

**ముంబై, ఏప్రిల్ 11:** ప్రపంచ దేశాలపై విధించిన టారిఫ్‌లకు 90రోజుల పాటు బ్రేక్ వేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మన మార్కెట్లు శుక్రవారం దూసుకెళ్లాయి. అమెరికా, చైనా మధ్య ఓవైపు సుంకాల పోరు కొనసాగుతున్నా మన మార్కెట్లు మాత్రం భారీ లాభాల్లో ముగియడం గమనార్హం. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో ప్రధాన సూచీలు బలంగా పుంజుకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,800 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.7.72 లక్షల కోట్లు పెరిగి రూ.401.54 లక్షల కోట్లకు చేరింది. ఆసియా, జపాన్ మార్కెట్లు నష్టాలు చవిచూడగా.. షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియడం గమనార్హం. ట్రంప్ విరామ ప్రకటనతో మరుసటి రోజే మన సూచీలు దూసుకెళ్లాల్సి ఉన్నా, మహావీర్ జయంతి కారణంగా మార్కెట్లు పనిచేయలేదు. దీంతో శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు లాభాల్లో ప్రారంభం అయ్యాయి. ఇంట్రాడేలో 75,467.33 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1310.11 పాయింట్ల లాభంతో 75,157.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 429.40 పాయింట్ల లాభంతో 22,828.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ షేర్లు రాణించాయి. ఫార్మా, మెటల్ స్టాక్స్ ప్రధానంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్‌బ్యారెల్ 63.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం దూసుకెళుతోంది. ఔన్సు 3248 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ సహా 75 దేశాలపై విధించిన టారిఫ్‌లను ట్రంప్ 90 రోజుల పాటు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించడం మన మార్కెట్లకు ఊరటనిచ్చింది. వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో ఈ ప్రకటన మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది.



# పసిడి ధరలు పైపైకి

**ముంబై, ఏప్రిల్ 11:** దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. గురువారం గరిష్ఠంగా రూ.2940 పెరిగిన గోల్డ్ ధర, శుక్రవారం రూ.2020 పెరిగి ఒక్కసారిగా షాకిచ్చింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా పసిడి ధరలలో మార్పులు జరిగాయి. హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.87,450 వద్ద, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,400 వద్ద నిలిచాయి. చెన్నైలో కూడా బంగారం ధరలు వరుసగా రూ.1850, రూ.2020 పెరిగింది. దీంతో ఇక్కడ 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రేటు రూ.87,450 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.95,400 వద్ద ఉంది. దేశ రాజధాని నగరంలో పసిడి ధరలు 10 గ్రాముల 22 క్యారెట్లకు రూ.87,600, 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.95,550 వద్ద ఉన్నాయి. అదేవిధంగా వెండి ధరలు కూడా కొంత పెరుగుదలవైపు అడుగులు వేశాయి. శుక్రవారం కేజీ సిల్వర్ రేటు రూ.1,08,000కు చేరింది. హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి ధరలు ఒకే విధంగా ఉన్నప్పటికీ, ఢిల్లీలో మాత్రం కేజీ వెండి ధర రూ.97,100 వద్ద ఉంది.



# నేను సైతం రెండు సార్లు ఫైన్ కట్టా': నితిన్ గడ్కరీ

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:** భారతదేశంలో ట్రాఫిక్ రూల్స్ కఠినంగా మారుతున్నాయి. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన ఎవరికైనా జరిమానా తప్పదు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నేను కూడా ముంబైలో రెండు సార్లు ఫైన్ కట్టానని రైజింగ్ భారత్ సమ్మిట్ 2025 కార్యక్రమంలో వెల్లడించాయి. ఇప్పుడు హైవేల మీద అత్యాధునిక కెమెరాలు, సెన్సార్లు ఉన్నాయి. ఎవరూ తప్పించుకోలేరు. మిమ్మల్ని ఎవరూ రక్షించలేరు. కెమరా ఫోటో తీస్తుంది. జరిమానా తప్పకుండా కట్టాల్సిందే. కఠినమైన ట్రాఫిక్ చలాన్లపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా జరిమానాలు ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రవేశపెట్టలేదు. చట్టానికి కట్టుబడి ఉండటానికి తీసుకొచ్చాము. జరిమానాలు పెరిగాయని ప్రజలు అంటున్నారు. అలాంటప్పుడు నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండే సరిపోతుందని గడ్కరీ అన్నారు. ప్రభుత్వం 2019లో మోటారు వాహన చట్టాన్ని సవరించింది. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం, రవాణా నియమాల ఉల్లంఘనలు పెరగడం వల్ల రోడ్ల ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కాబట్టి ట్రాఫిక్ ఉల్లంఘనలు తగ్గించడానికి ప్రధాన మార్గం అధిక జరిమానాలు విధించడమే. 2019లో రోడ్డు ప్రమాదం వల్ల మరణించినవారి సంఖ్య సుమారు 1.59 లక్షలు, ఈ సంఖ్య 2022 నాటికి 1.68 లక్షలకు చేరింది. కాబట్టి నియమాలను మరింత కఠినతరం చేయకపోతే, మరణాల సంఖ్య నానాటికి గణనీయంగా పెరిగిపోతుందని గడ్కరీ తెలిపారు. గత సంవత్సరం ట్రాఫిక్ ఉల్లంఘనలను పర్యవేక్షించడానికి, జరిమానాలు విధించడానికి కృత్రిమ మేధస్సుతో పాటు, ఇతర సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించాలని గడ్కరీ పేర్కొన్నారు. ఇవన్నీ ఎప్పటికప్పుడు రూల్స్ అతిక్రమించిన వారిని గుర్తించ డంలో సహాయపడతాయి. తద్వారా దేశంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



# గూగుల్‌లో మళ్లీ లేఆఫ్‌లు..

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** టెక్ దిగ్గజం గూగుల్ మరోమారు లేఆఫ్‌ల ప్రక్రియ చేపట్టింది. తమ ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడినట్లు తెలుస్తోంది. అయితే కచ్చితంగా ఎంతమందిని తొలగించాలన్న విషయంపై మాత్రం స్పష్టత లేదు. కాగా కంపెనీ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా గత రెండేళ్లలో గూగుల్ అనేక మందిని విధుల నుంచి తప్పించింది. గతేడాది డిసెంబరులో మేనేజర్, డైరెక్టర్లు, వైస్ ప్రెసిడెంట్ హోదాల్లో పనిచేస్తున్న వారిలో 10 శాతం మందికి లేఆఫ్‌లు ప్రకటించింది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో హెచ్‌ఆర్ విభాగం, క్లౌడ్ ఆర్గనైజేషన్‌లో కొంతమందిని తొలగించింది. ఖర్చు తగ్గింపులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్‌లో 20శాతం మంది మరింత సమర్థంగా పనిచేయాలని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ 2022లో వెల్లడించారు. ఆ మరుసటి యేడాదే 12వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఓపెన్ ఎఐ వంటి సంస్థలు సెర్చింజిన్‌ను తీసుకొసునతండడంతో గూగుల్‌కు గట్టిపోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్న వేళ ఈ తొలగింపులు చేపట్టడం విశేషం. ఇక అమెరికాలో విదేశీ నిపుణులపై ట్రంప్ కఠిన నిబంధనలు అమలు చేస్తున్న సమయంలో ఈ లేఆఫ్ వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.




# టెస్లా నుంచి కొత్త 'సైబర్‌ట్రక్'

**వాషింగ్టన్, ఏప్రిల్ 11:** ప్రముఖ అమెరికా ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా యుఎస్‌లో కొత్త సైబర్‌ట్రక్ వెర్షన్‌ను విడుదల చేసింది. దీని ప్రారంభ ధరను 69,990 అమెరికన్ డాలర్లుగా నిర్ణయించింది. ఇది ప్రస్తుతం అందుబాటులో ఉన్న మూడు సైబర్‌ట్రక్ మోడళ్లలో చౌకైనదిగా కంపెనీ పేర్కొంది. కొత్త సైబర్ ట్రక్ వేరియంట్‌కు సంబంధించిన రేంజ్, టోవింగ్ సామర్థ్యం, యాక్సిలరేషన్ వంటి స్పెసిఫికేషన్లపై వివరాలు వెల్లడించలేదు. అమెరికాలో 69,990 డాలర్ల ధరతో ఎంట్రీ లెవల్ సైబర్‌ట్రక్ యుఎస్ మార్కెట్లో ఆదరణ పొందుతున్న ఫోర్డ్ ఎఫ్-150 లైటనింగ్, రివియన్ ఆర్1 టి వంటి ఇతర ఎలక్ట్రిక్ మోడళ్లతో పోటీ పడుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. స్టెయిన్‌లెస్ స్టీల్ ఎక్సోస్కెలెటన్, ఆర్మర్డ్ గ్లాస్, అధునాతన డ్రైవర్ అసిస్టెన్స్ సామర్థ్యాలు సైబర్ ట్రక్‌లో ఉన్నాయని కంపెనీ తెలిపింది. 'ఇవి' విభాగంలో టెస్లా ఆధిపత్యాన్ని కొనసాగించడానికి కంపెనీ కొంత కాలంగా ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దీనికి తోడు ఆర్థిక అనిశినచతి, ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ హెచ్చుతగ్గులుండడం వాహన తయారీదారులు ధరలకు సంబంధించి పునరాలోచనలో పడేలా చేశాయి. ఈ నేపథ్యంలో టెస్లా తీసుకున్న నిర్ణయం వినియోగదారులు మరింత సరసమైన ధరలకు కార్లను కొనుగోలు చేసేలా ప్రోత్సహిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14